ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

శుక్రవారం, మార్చి 19, 2010

పదకొండవ సమావేశము, సంపుటము III, నంబరు.3

వికృతి నామ సంవత్సర చైత్ర శు. 4

**FRIDAY, THE 19TH MARCH, 2010**

**ELEVENTH SESSION, VOLUME III, NO.3**

**28 PHALGUN, 1932 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| చైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ చైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ గిడుగు రుద్రరాజు<br>శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి<br>శ్రీ ఐలాపురం వెంకయ్య<br>శ్రీ చుక్కా రామయ్య |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ డి. శివరావు<br>శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోస్<br>శ్రీమతి వి. గిరిజాసుందరి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయి లక్ష్మి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ పి. రవీంద్రరెడ్డి<br>శ్రీమతి బి. నరసమ్మ<br>శ్రీమతి ఎ. బెనడిక్ట స్వామి<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎం.వి.యస్. బాపిరాజు |
| మార్షల్ | : | శ్రీ ఆర్. సీతారామారావు |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ సురారపు దుర్గాప్రసాద్ |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
## అధికార నివేదిక
### శుక్రవారం, మార్చి 19, 2010

విషయ సూచిక


1. సభా కార్యక్రమం ః
    విషయం : వాయిదా తీర్మానాల అనుమతి గురించి.

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు ః

3. స్వల్పవ్యవధి ప్రశ్నలు ః

4. సభా సమక్షంలో ఉంచిన పత్రాలు ః

5. ముఖ్యమంత్రి ప్రకటన ః
    విషయం ః తెలుగుభాషకు ప్రాచీన భాష హోదా కల్పించినందుకు కేంద్రానికి కృతజ్ఞతలు.

6. ప్రత్యేక ప్రస్తావన ః

7. అర్జీల సమర్పణ ః

8. అత్యవసర ప్రజా ప్రాముఖ్యంగల విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెచ్చుట ః
    విషయం ః చేనేత కార్మికుల ఋణాల మాఫీ గురించి.

9. లఘుచర్చ ః
    విషయం ః ధరల పెరుగుదలపై లఘు చర్చకు మంత్రి ప్రత్యుత్తరం.


* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసనపరిషత్తు
## 2010, మార్చి 19 వ తేది, శుక్రవారం
## పదకొండవ సమావేశపు పదిహేనవ రోజు

**(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ చైర్మెన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

* * *

<u>సభా కార్యక్రమం</u>

<u>వాయిదా తీర్మానాల అనుమతి గురించి</u>

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు (అసెంబ్లీ) : సార్, అధ్యక్షా,

శ్రీ దాడి వీరభద్ర రావు (విశాఖపట్నం) : అధ్యక్షా, ఎడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చాము .

MR. CHAIRMAN: Today, I have received three adjournment motion notices.

The first adjournment motion notice given by Sri Dadi Veerabhadra Rao Garu and others regarding the need to adopt a resolution in the context of the enumerization-2011 and to identify Backward Classes along with Scheduled Castes and Scheduled Tribes has been disallowed.

The second adjournment motion notice given by Sri Puvvada Nageswara Rao Garu and others regarding setting up of proposed Foreign Universities in the State and implementation of Reservations in those Universities has been disallowed.

The third and the last adjournment motion notice given by Sri Cherupally Seetha Ramulu Garu regarding Atrocities on Dalits and need to appoint Chairman and Members of S.C and S.T. Commission has also been disallowed.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, దయచేసి దానిని డిసెలౌ చేయకుండా అనుమతించాలని కోరుతున్నాను. ఎందుకంటే జాతీయస్థాయిలో బిసిలకు రిజర్వేషన్ కల్పించడం జరిగింది. అయినా దానికి సైంటిఫిక్‌గా బిసిల జనాభా ఎంత శాతం ఉందనేది లెక్కలు తేల్చలేదు. రాష్ట్రప్రభుత్వం బిసిలకు రిజర్వేషన్ పొలిటికల్‌గా ఇస్తున్నప్పటికీ అది సైంటిఫిక్‌గా లేదు. ఎంత పర్సంటేజ్ అనేది నిర్ధారణ కాలేదు. ఇది గత 10, 15 సంవత్సరాల నుండి వస్తున్న విషయం. 2010-11 జనాభాలెక్కల సేకరణ జరుగుతున్నది కాబట్టి ఎస్‌సి, ఎస్‌టిలకు ఇచ్చినట్లుగా బిసిలకు కూడా ఒక ఫోరం కేటాయించాలి. ఇది సరైన సమయం కాబట్టి సైంటిఫిక్‌గా బిసి జనాభా లెక్కలు తేల్చండి, దీనివలన రాష్ట్రప్రభుత్వానికి, కేంద్రప్రభుత్వానికి కూడా ఉపయోగకరంగా ఉంటుంది. దీనిపైన ఒక తీర్మానం అమోదింపజేయాలని కోరుతున్నాను. దయచేసి క్వశ్చనవర్ ఎడ్జర్న్ చేసి దీనిని చేపడదాము, దీనికి చర్చకూడా అవసరం లేదు. 33.1/3 శాతం ఇవ్వాలని గతంలో శాసనసభలో పెట్టారు. ఈ సభలో కూడా తీర్మానం పెడతామని తమరు ఖచ్చితమైన హామి ఇచ్చారు. కానీ ప్రభుత్వం ఇంతవరకు ముందుకు రాలేదు. దయచేసి ఆ తీర్మానం ప్రవేశపెట్టాలని కోరుతున్నాను.

శ్రీ కాసాని జ్ఞానేశ్వర్ (అసెంబ్లీ) : అధ్యక్షా, స్వాతంత్ర్యం వచ్చి 63 సంవత్సరాలవుతున్నా దురదృష్టం ఏమిటంటే, ఇప్పటివరకు బిసి జనాభా లెక్కలు తేల్చలేదు. పోయిన సంవత్సరం నుండి చెబుతున్నాము ఎప్పటికప్పుడు దాటవేయడానికి బిసి లెక్కలు అంటున్నారు. లోకల్ బాడీస్‌కు ఉన్న రిజర్వేషన్ అసెంబ్లీ పార్లమెంటుకు ఎందుకు వర్తింపజేయడంలేదని అడిగితే బిసి లెక్కలు లేవని అంటున్నారు. దాడి వీరభద్ర రావుగారు చెప్పినట్లుగా దీనిని చేయాలని కోరుతున్నాను.

MR.CHAIRMAN: We will discuss this matter in the B.A.C. meeting and it is a policy matter of the Government.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, ఈ హౌస్‌లో, దేశంలోనే చర్చనీయాంశంగా ఉన్న ఫారిన్ యూనివర్సిటీల బిల్ గురించి మాకున్న అభిప్రాయాలు మీద్వారా ఈ సభలో వెలిబుచ్చితే ప్రభుత్వం పాలసీ నిర్ధారించడానికి అవకాశం వస్తుందనే అభిప్రాయంతో ఈ అంశాన్ని వాయిదా తీర్మానంగా ప్రవేశపెట్టాను. ఫారిన్ యూనివర్సిటీలు ఇక్కడకు దిగుమతయితే వాళ్ల రిజర్వేషన్ పాటిస్తారా? ఫీజు స్ట్రక్చర్‌ను, మెరిట్‌ను ఎవరు నిర్ధారణ చేస్తారు ?

MR. CHAIRMAN: Nageswara Rao Garu you come in a different from, then I will allow.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : ఉ. 11.30కి తీసుకుందాము.

శ్రీ చేరుపల్లి సీతారాములు (అసెంబ్లీ) : సార్, ఎస్‌సి, ఎస్‌టి కమీషన్‌కు ఛైర్మన్ లేరు.

మిస్టర్ ఛైర్మన్ : ఉన్నారు కదా!

శ్రీ చేరుపల్లి సీతారాములు : ఛైర్మన్ లేరు. ఒక్క సభ్యుడు కూడా లేడు. ఇంత అన్యాయంగా ఉంది. ఎస్‌సి, ఎస్‌టి కమీషన్ వేసి, ఛైర్మన్, సభ్యులు లేకుండా చేయడం దారుణం. బోర్డు ఉంది, ఛైర్‌పర్సన్ లేరు. మెంబర్స్ లేరు. దానివలన ఉపయోగం ఏమిటి? ఇంకొక విషయం ఏమిటంటే, దళితులపైన దౌర్జన్యాలు, దాడులు జరుగుతున్నాయి. కేసులు పెడితే ఎవరూ పట్టించుకునేవాళ్లు లేరు. చాలా అన్యాయంగా ఉంది. చాలా సమస్యలు పెండింగ్‌లో వున్నాయి. దీనిపైన ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం ఉంది. దళితులు స్మశానానికి భూమి కావాలని డిమాండ్ చేయాల్సిన పరిస్థితి ఉంది కాబట్టి వాయిదా తీర్మానాన్ని ఆమోదించాలని తమరిని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : వాయిదా తీర్మానం అవసరం లేదు. మీరు 311 క్రింద లేకపోతే 70 క్రింద లేకపోతే ఎస్ఎన్‌క్యూ ఇవ్వండి. You have not given any adjournment motion notice in that regard.

శ్రీ బి. మోహన్ రెడ్డి (ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్) : అధ్యక్షా, ఫ్రీజోన్ పైన ఆ హౌస్‌లో తీర్మానం చేశారు. ఇక్కడ కూడా చేస్తే బాగుంటుంది.

శ్రీ పి. సుధాకర రెడ్డి (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్) : అధ్యక్షా, ఆ హౌస్‌లో చేశారు. తమరు పర్మిషన్ ఇస్తే మాట్లాడుతాము.

మిస్టర్ ఛైర్మన్ : పర్మిషన్ ఇక్కడకు వచ్చి అడుగుతారు. అక్కడకు వచ్చి రాసి ఇవ్వవచ్చు కదా.

శ్రీ పి. సుధాకర రెడ్డి : తమరు పర్మిషన్ ఇస్తే మాట్లాడుతాము. లేకుంటే లేదు. రూల్ పొజీషన్ నాకు తెలుసు.

మిస్టర్ ఛైర్మన్ : పర్మిషన్ గురించి నాకు తెలుసు. మీరు కూడా కొంత శ్రమ తీసుకోవాలి.

శ్రీ పి. సుధాకర రెడ్డి : ఆ హౌస్‌లో తీర్మానం అయింది కాబట్టి ఎగువసభలో తీర్మానం చేసి పంపితే బాగుంటుంది.

మిస్టర్ ఛైర్మన్ : టీ బ్రేక్‌లో బిఏసి జరుగుతుంది . Question No. 3922 (131) is postponed at the request of the Member.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, శాసనసభ గ్రూప్‌లీడర్స్‌తో ప్రతిదీ మాట్లాడుతున్నారు. వారినే ఢిల్లీ పార్లమెంటు తీసుకుని పోతామని అంటున్నారు. శాసనమండలి గ్రూప్‌లీడర్స్‌ను పట్టించుకోవడంలేదు అనే విషయం తమరిద్వారా ముఖ్యమంత్రిగారికి తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు సభలో లేరు. ఇక శాసనమండలి గ్రూప్ లీడర్స్ ఎందుకు, అఖిలపక్షం ఎందుకు?

మిస్టర్ ఛైర్మన్ : ఏ విషయం గురించి మాట్లాడుతున్నారు ?

శ్రీ బి. మోహన్ రెడ్డి : ఏ విషయమైనా సరే.

మిస్టర్ ఛైర్మన్ : గంపగుత్తగా మాట్లాడుతున్నారా ?

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, ఆంధ్ర, తెలంగాణా విషయం గురించి 7వ తేదీన ముఖ్యమంత్రిగారు అసెంబ్లీలో ఒక సమావేశం పెట్టారు. దానికి శాసనమండలి గ్రూప్‌లీడర్స్‌ను, అఖిలపక్షాన్ని పిలిచారా? మేము ఎందుకు? మేము ప్రజలను నుండి ఎన్నిక కాలేదా? మాకు గ్రూపులు లేవా?

మిస్టర్ ఛైర్మన్ : లోపల జరిగే సమావేశంలో అడగండి .

శ్రీ బి. మోహన్ రెడ్డి : బరాబర్ అడుగుతాము. అడగకపోతే విడిచిపెడతామా?

ఉ.10.10

<u>నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానాలు</u>

<u>ఓవర్‌హెడ్ సర్వీసు రిజర్వాయర్లు</u>

ప్రశ్న నెం. 132 (3831)

శ్రీ బి. చంగల్ రాయుడు (అసెంబ్లీ) :

గౌరవనీయులైన గ్రామీణ నీటి సరఫరా శాఖా మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ. నిధుల కొరత కారణంగా అనేక ఓవర్‌హెడ్ సర్వీసు రిజర్వాయర్లు అసంపూర్తి దశలో వున్న విషయం వాస్తవమేనా ;

ఆ. అయితే ఆ వివరాలు ఏమిటి ;

ఇ. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో వుంచుకుని నిధుల విడుదల కోసం, అసంపూర్తిగా వున్న ఓవర్‌హెడ్ సర్వీసు రిజర్వాయర్లను పూర్తి చేయడానికి తీసుకుంటున్న చర్యలు ఏమిటి ?

గ్రామీణ నీటి సరఫరా శాఖా మంత్రి (శ్రీ పి. విశ్వరూప్) :

అ. అవునండీ

ఆ. సవివరమైన వివరణను సభా సమక్షంలో వుంచడమయింది.

ఇ. లభ్యంగా వున్న నిధులను బట్టి ఓవర్‌హెడ్ సర్వీసు రిజర్వాయర్లను దశల వారీగా పూర్తి చేయడమవుతుంది.

| Statement showing the details of incomplete OHSRs in the state due to lack of funds to Point No. (b ) of L.C.Q.No.3831(S) | | | | | |
|---|---|---|---|---|---|
| Sl.No | District | Total No of OHSRs | No. of OHSRs sanctioned under TFC | Balance No. of OHSRs | Amont Required (Rs. In Lakhs) |
| 1 | 2 | 3 | 4 | 5 | 6 |
| 1 | Srikakulam | 17 | 17 | 0 | 0.00 |
| 2 | Vizianagaram | 0 | 0 | 0 | 0.00 |
| 3 | Visakhapatnam | 24 | 9 | 15 | 35.00 |
| 4 | East Godavari | 13 | 13 | 0 | 0.00 |
| 5 | West Godavari | 11 | 11 | 0 | 0.00 |
| 6 | Krishna | 13 | 13 | 0 | 0.00 |
| 7 | Guntur | 13 | 11 | 2 | 27.00 |
| 8 | Praksam | 18 | 18 | 0 | 0.00 |
| 9 | Nellore | 6 | 6 | 0 | 0.00 |
| 10 | Chittor | 0 | 0 | 0 | 0.00 |
| 11 | Kadapa | 122 | 122 | 0 | 0.00 |
| 12 | Ananthapur | 0 | 0 | 0 | 0.00 |
| 13 | Kurnool | 6 | 6 | 0 | 0.00 |
| 14 | Mahabbobnagar | 116 | 67 | 49 | 114.94 |
| 15 | Ranagareddy | 0 | 0 | 0 | 0.00 |
| 16 | Medak | 42 | 25 | 17 | 242.50 |
| 17 | Nizamabad | 82 | 29 | 53 | 190.00 |
| 18 | Adilabad | 13 | 5 | 8 | 26.00 |
| 19 | Karimnagar | 80 | 28 | 52 | 189.50 |
| 20 | Waranagal | 102 | 102 | 0 | 0.00 |
| 21 | Khammam | 0 | 0 | 0 | 0.00 |
| 22 | Nalgonda | 71 | 71 | 0 | 0.00 |
| | Total | 749 | 553 | 196 | 824.94 |

**P.VISWARUP**
Minister for Rural Water Supply.

శ్రీ బి. చంగల్ రాయుడు ః సర్, మంచినీటి సమస్యపై మొట్టమొదటిసారిగా పంచాయతీరాజ్ శాఖా మంత్రి గారు, ఆర్‌డబ్ల్యుఎస్ శాఖా మంత్రి గారు, ఆర్థిక శాఖా మంత్రి గారు కలిసి కూర్చుని మంచి ఎక్సర్‌సైజు చేసి, జిల్లాకు రూ.4 కోట్ల చొప్పున ఇచ్చేందుకు నిర్ణయం తీసుకున్నారు, చాలా సంతోషం. అందుకు తమ ద్వారా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

ఇక రెండో విషయం ఏమిటంటే, గత 10 సంవత్సరాలుగా ట్యాంకులు కట్టి, పని పూర్తి చేయడానికి ఇంకా లక్ష రూపాయల లోపు మొత్తాలు అవసరమై పని పూర్తి కాకుండా వున్న పరిస్థితి వుంది. ఇప్పుడు ఇచ్చిన లెక్కల ప్రకారం, రాష్ట్రంలో 750 ట్యాంకులు వుంటే, 553 ట్యాంకులు టిఎఫ్‌సి నిధులతో పూర్తి చేస్తామని చెబుతున్నారు. మిగిలిన 196 ట్యాంకులకు కేవలం రూ.83 కోట్లు అవసరం వస్తాయి. ఆల్‌రెడీ వారి దగ్గర

కొంత డబ్బులు వున్నాయని నేను తెలుసుకున్నాను. వాటిని మళ్లించి, టోటల్ శానిటేషన్ ఫండ్స్ నుంచి డైవర్ట్ కాకుండా మంచి చర్య తీసుకున్నారు. ఫినాయిలు, బ్లీచింగ్ పౌడర్ వంటివి కొనుగోలు చేసేందుకు మొత్తం నిధులు ఖర్చు చేయకుండా ఆ నిధులను పూలప్ చేసి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతున్నాను. ఆర్‌డబ్ల్యుఎస్ పనులు నత్తనడకన నడుస్తున్నాయి. కారణమేమిటంటే, ఇది డివైడ్ అయిన తరువాత ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీర్లు కాంట్రాక్టర్లను పనులు చేయమని భంగపడిపోయి చూస్తున్నారు. పంచాయతీరాజ్‌లో అయితే కాంట్రాక్టర్లు ఇంజనీర్ల దగ్గరకు పోతారు. ఎందుకంటే, దేంట్లో లాభం దాంట్లో వుంది. కాబట్టి ఈ రెండింటినీ మెర్జ్ చేసే ప్రయత్నం చేస్తే త్వరితగతిన పనులు పూర్తి అవుతాయని తమరి ద్వారా మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ టి. భానుప్రసాద రావు (కరీంనగర్) : సర్, మంత్రి గారు ఇచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం చూస్తే, అత్యధికంగా కరీంనగర్ జిల్లాలో పెండింగ్‌లో వున్నాయి. కాబట్టి దానిపై ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని దానిని పూర్తి చేయాలని కోరుతున్నాను. నా సొంత నియోజకవర్గంలో ఒహెచ్‌ఆర్ఎస్.లు పెండింగులో వుండిపోయాయి. వాటర్ స్కేర్సిటీ ఎక్కువగా వుంది కాబట్టి ఆ విషయంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ బి. మోహన్‌రెడ్డి : అధ్యక్షా, ఇది వేసవి కాలం . వేడి ఎక్కువవుతోంది. నీరు కూడా ఎక్కువ కావాలి. లంబాడి తాండాలలో వాటర్ లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. కిలోమీటర్ల మేరకు నడిచి వెళ్లి బిందెలతో నీరు మోసి తెచ్చుకుంటున్నారు. లంబాడీ తాండాలలో, రిజర్వాయర్లు కట్టే ఆలోచన ప్రభుత్వానికి వుందా, అందుకు నిధులను కేటాయిస్తారా అనేది చెప్పాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ అరికెల నరసారెడ్డి (నిజామాబాద్) : సర్, ఇంతకు ముందు గౌరవ సభ్యులు చెప్పినట్లుగా, ఆర్‌డబ్ల్యుఎస్ శాఖను రాజకీయ నిరుద్యోగుల కోసం బైఫర్‌కేట్ చేసారు. అందుకని దానిని, పంచాయతీరాజ్‌ను తిరిగి కలిపితే బాగుంటుందని నా అభిప్రాయం. ఎందుకంటే, కనీసం ఆ డిపార్టుమెంటును స్ట్రెంగ్దెన్ చేయాలి. ఉదాహరణకు నిజామాబాదు జిల్లాలో 50 ఎ.ఇ. పోస్టులు వుంటే, అందులో 7 ఎ.ఇ. పోస్టులలో మాత్రమే పనిచేస్తున్నారు. కాని వారు కూడా ఈ మధ్య కాలంలో పంచాయతీరాజ్ డిపార్టుమెంటుకు వెళ్లిపోయారు. ఇప్పుడు టోటల్ జిల్లాలో ఆర్‌డబ్ల్యుఎస్ శాఖలో ఎఇలు, డిఇలు నిల్. డిపార్టుమెంటు పూర్తిగా నిర్వీర్యమైపోయింది. రాష్ట్రంలో ఎక్కడ ఏ గ్రామానికి వెళ్లినా, డ్రింకింగ్ వాటర్ సమస్య తప్ప మరొకటి లేదు. ఈ సమస్య పరిష్కారం కావాలంటే ఆ డిపార్టుమెంటును స్ట్రెంగ్దెన్ చేయాలి. పంచాయతీరాజ్‌ను ఇందులో కలుపుతారా లేక ఈ డిపార్టుమెంటును స్ట్రెంగ్దెన్ చేస్తారా ?

శ్రీ బి. వెంకటేశ్వర్లు (అసెంబ్లీ) : సర్, నీటి సమస్య మీద నిన్న అసెంబ్లీలోను, బయటా కూడా పెద్దఎత్తున ధర్నా కార్యక్రమం జరిగింది. ముఖ్యమంత్రి గారు తన సమాధానంలో నీటి కొరత వున్నదని, సప్లయ్ చేయలేకపోతున్నామని ఒప్పుకున్నారు. సెక్రటేరియట్‌లో నీరు దొరకడం లేదని చెబుతున్నారు. ఇందాక చంగల్‌రాయుడు గారు మాట్లాడుతూ, అంతా చాలా బ్రహ్మాండంగా చేస్తున్నారని చెప్పారు. మా వరంగల్లు జిల్లాలో 50 మండలాలు వుంటే, అన్నీ డ్రౌట్ ప్రోన్ ఏరియాలుగా డిక్లేర్ అయ్యాయి. పొన్నాల లక్ష్మయ్య గారి నియోజకవర్గంలో ప్రతి చోటా తాండాలు వున్నాయి, దళిత వాడలున్నాయి. ఎక్కడ చూసినా మంచి నీటి కోసం అల్లాడుతున్నారు. బోర్లు వేయాలంటే డబ్బులు లేవు.

తీవ్రమైన కరవు వచ్చింది కాబట్టి, ఎండలు మండుతున్నాయి కాబట్టి, ఇంకా ఎండలు ఎక్కువయ్యే అవకాశాలు వున్నాయి కాబట్టి, ఎక్కడ ఇబ్బంది వుంటే అక్కడ బోర్లు కాని, వెల్స్ కాని ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ జి. తిప్పేస్వామి (అసెంబ్లీ) : సర్, ఇది అందరికీ సంబంధించిన సబ్జెక్టు కాబట్టి దయచేసి షార్ట్ డిస్కషన్ పెట్టండి.

(ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ పి. విశ్వరూప్ : సర్, చాలామంది సభ్యులు మాట్లాడారు కాబట్టి వారు అడిగిన దానికి నేను సమాధానం చెబుతాను. నా సమాధానం సంతృప్తి కలిగించకపోతే, అప్పుడు అరగంట చర్చకు వెళ్లవచ్చు. ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి చెబుతాను.

గత 5 సంవత్సరాలలో రాష్ట్రంలో 28,678 మంచినీటి ట్యాంకులు (ఒహెచ్ఎస్ఆర్‌లు) చేపట్టబడినవి. 2004-05 లో 4,204, 2005-06 లో 2,337, 2006-07లో 12,239, 2007-08లో 4,882, 2008-09లో 5,016 , మొత్తం 28,678 ట్యాంకులు టేకప్ చేస్తే, అందులో 27,929 పూర్తి చేయడం జరిగింది.

గత రెండు సంవత్సరాలలో నిర్మించిన మంచినీటి ట్యాంకులలో 749 పూర్తి కాకుండా మిగిలిపోయినవి. దీనికి ప్రధాన కారణం స్టీలు, సిమెంటు ధరలు పెరుగుట, నిధుల కొరత సమస్య కాదు.

ఈ విధముగా పూర్తి కాని మంచినీటి పథకాలను పూర్తి చేయుటకు, క్రిటికల్ గ్యాపు క్రింద ప్రతి జిల్లాకు 4 కోట్ల రూపాయల చొప్పున అన్ని జిల్లాలకు కలిపి రూ.77.45 కోట్లు నిధులు టిఎఫ్‌సి ఫండ్ క్రింద కేటాయించడమైనది.

ఈ మొత్తంలో పైన మిగిలిన 749 ఒహెచ్ఎస్ఆర్‌ల నుంచి 553 ట్యాంకులకు మంజూరు ఇవ్వడమైనది. వీటిని రాబోవు 4 నెలల కాలంలో పూర్తి చేయడం జరుగుతుంది.

మిగిలిన 196 ట్యాంకులను పూర్తి చేయుటకు, రూ.8.24 కోట్లు అవసరమగును. ఈ నిధులను ఎన్ఆర్‌డిడబ్ల్యుపి క్రింద 2010-11 సంవత్సరంలో మంజూరు ఇచ్చి, రాబోవు 6 నెలలలో పూర్తి చేయబడును.

ఉ. 10.20

రాష్ట్రంలో వేసవిలో నెలకొన్న నీటి ఎద్దడి నివారణకు చేపట్టిన చర్యలు ఈ విధంగా ఉన్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల వలన నీటి ఎద్దడి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. సుమారుగా 16 జిల్లాలలో 20 నుంచి 40 శాతం వరకు తక్కువ వర్షపాతం నమోదు అయినది. నీటి సమస్యలు కూడా ఉన్నాయని అంగీకరిస్తున్నాము. గ్రామీణ నీటి సరఫరా శాఖ రోజువారీగా జిల్లాలోని పరిస్థితులను అంచనా వేసి తదనుగుణంగా ఈ క్రింది చర్యలను చేపట్టడం జరుగుతోంది. అన్ని గ్రామాలలో ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి ముందు జాగ్రత్త చర్యలో భాగంగా క్రాష్ ప్రోగ్రాం చేపట్టడం జరిగింది. మంచి నీటిని ట్యాంకర్ల ద్వారా

సరఫరా చేయుట. ప్రైవేటు బోరుబావులను అద్దెకు తీసుకొని నీటిని సరఫరా చేయుట. బోర్లను ఫ్లషింగ్ చేయుట మరియు లోతు చేయుట. హ్యాండ్ పంపులకు కావలసిన రిపేరు సామగ్రిని అందుబాటులో ఉంచుట. అవసరమైన చోట అదనంగా జి.ఐ., పైపులను అమర్చుట. ఈ ఐదు పై చర్యలను చేట్టడానికి రూ.39 కోట్లతో Drought Contingency Planను తయారు చేసి Commissioner Disaster Managementవారికి ఇవ్వడమైనది. నీటి ఎద్దడి నివారణకై జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయడమైనది. పనులు పూర్తి అయ్యాయి. ఆల్‌రెడి రూ.13.06 కోట్లు ఖర్చు చేశాము. అదీ కాక, హ్యాండ్ పంప్ నిర్వహణ కొరకు మరియు నీటి ఎద్దడి చర్యలకు అదనంగా రూ.4.20 కోట్లను గ్రామీణ నీటి సరఫరా శాఖ కార్యనిర్వాహక ఇంజనీరులకు విడుదల చేయడం జరిగింది. ఇంకను ఏ.సి.డి.పి., నిధుల నుండి బోరు బావులు నిర్మించడానికి అనుమతి ఇచ్చే దిశగా చర్యలు చేపట్టడం జరిగింది. ప్రతి సభ్యుడు బోరు బావులను అడుగుతున్నారు. గతంలో ముఖ్యమంత్రిగారు చెప్పారు. అప్పుడు నీరు లేనప్పుడు బోరు బావులు ఉపయోగపడవని నిర్ణయం తీసుకోలేదు. అయినా కూడ సభ్యుల ఆవేదనతో ఏకీభవిస్తూ పంచాయితీ శాఖామాత్యులు, మేము, రెవెన్యూ శాఖ మంత్రిగారు, ఆర్థిక శాఖామాత్యులు, మా సెక్రటరిగారు, ఆర్థిక శాఖా సెక్రటరిగారు, అందరి అధికారులతో సమావేశం ఏర్పాటు చేశాము. సభ్యుల నుండి డిమాండ్ ఉంది కాబట్టి ఏ విధంగా చర్యలు తీసుకోవాలని ఆలోచన చేయడం జరిగింది. ఈ సిఆర్ఎఫ్ నిధుల ద్వారా బోర్లు వేసే అవకాశం లేదు. ఇస్తే ప్రభుత్వం ఇవ్వాలి లేకుంటే ఇతరత్రా చేయాలి. ఏసిడిపి నిధుల ద్వారా గౌరవ శాసన మండలి సభ్యులకు కోటి రూపాయలు ఇస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. దానిలో త్రాగు నీటికి, బోరు బావులకు ఇచ్చే విధంగా ఇందులో క్లాజ్ పేట్టే విధంగా చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రిగారు అంగీకరించారు. త్వరలో ప్రతీ సభ్యుడికి కోటి రూపాయలు వస్తే అందులోంచి రూ.50 లక్షలు, రూ.60 లక్షలు వారు ఎంత చెబితే అంత బోరు బావులకు తీసుకోవడానికి అవకాశం ఉంది. ధైర్యంగా గ్రామాలలో పనులు చేయించుకునే అవకాశం ఉంటుంది. అదే విధంగా సరిపోవనిచెప్పి, అదనంగా రూ.4 కోటు ఇంతకుముందే జిల్లాకు వచ్చేట్లు ఈ రోజు సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. ఇంతకు ముందు రూ. 4 కోట్లు ఇచ్చేటట్లుగా, పంచాయితీరాజ్ మంత్రిగారితో చర్చించాము. మేము రిలీజు చేశాము. మరొక రూ. 4 కోట్లు త్వరలో రిలీజు చేసి జిల్లాలను ఆదుకోవడం జరుగుతుంది. హైదరాబాద్ మరియు ప్రతి జిల్లాలో ఎస్.ఇ., ఇ.ఇ., కార్యాలయాలలో మానిటరింగ్ సెల్స్ ఏర్పాటు చేసి రోజువారి సమీక్షలు జరిపి చర్యలు చేపట్టడం జరుగుతుంది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో ఎప్పటికప్పుడు ముఖ్యకార్యదర్శిగారు సమీక్షించడం జరుగుతుంది. మండల స్థాయిలో రెవెన్యూ అధికారులు, ఆర్.డబ్ల్యు.ఎస్., అధికారులు, పంచాయితీరాజ్, ఎలక్ట్రిసిటి అధికారులతో బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. వీరు మండలంలోని ప్రతి గ్రామాన్ని తనిఖీ చేసి సమస్యలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ప్రస్తుతం రాష్ట్రంలో 157 గ్రామాలలో మంచి నీరు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయడం జరుగుతున్నది. 255 గ్రామాలలో ప్రైవేటు బోరు బావులని అద్దెకు తీసుకుని మంచినీటిని క్లోరినేషన్ చేసి సరఫరా చేయడం జరుగుతున్నది. ఈ చర్యలన్నీ తీసుకోవడానికి నిధుల కొరత ఏమీ లేదు. ఎలాంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొనడానికి ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉంది.తగిన చర్యలు తీసుకొనడానికి ప్రభుత్వం ప్రతి నాలుగైదు జిల్లాలకు ఒక చీఫ్ ఇంజనీర్‌ను స్పెషల్ ఆఫీసర్‌గా నియమించడం జరిగినది. వారు ప్రతి రోజు మానిటరింగ్ చేసి ఎక్కడ ఏ సమస్య ఉన్నా తప్పకుండా చర్యలు తీసుకోవడానికిగాను తగు విధంగా ఆదేశాలు జారీ చేశాము. వచ్చే రెండు నెలల వేసవిని దృష్టిలో పెట్టుకొని ప్రతీ గ్రామానికి, ప్రజలకు నీటి సమస్య లేకుండా చేయాలని ప్రయత్నిస్తున్నాము.

SRI B. CHANGAL RAYUDU: A word of appreciation will encourage everybody to do something. జిల్లాకు రూ.4 కోట్లు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఇందాక సభ్యులు నేను ప్రభుత్వ పక్షంలో ఉన్నానని అన్నారు. చెబుతాను. మంత్రిగారి స్టేట్‌మెంట్ ప్రకారంగా ....

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : నేను ఈ అంశానికి సంబంధించి తరువాత అర గంట డిస్‌కషన్‌కి అనుమతి ఇస్తాను. I will fix up the date and intimate to you.

శ్రీ పి. విశ్వరూప్ : అధక్షా, తమరు అనుమతి ఇస్తే తప్పకుండా చర్చిస్తాము.

**ROAD FACILITY TO VEMANAPALLI, ADILABAD DISTRICT**

Q. No. 133 (3859)

SRI PUVVADA NAGESWARA RAO, SRI POCHIMREDDY SUBBA REDDY (KADAPA, ANANTHAPUR, KURNOOL), SRI JALLI WILSON (ASSEMBLY);

WILL THE MINISTER FOR ROADS AND BUILDINGS BE PLEASED TO STATE:

a) whether the Government are aware of the fact that the public are facing severe inconvenience due to lack of roads facility to Vemanapalli Mandal Head Quarters, Adilabad District; and
b) If so, the measures taken to provide the same?

MINISTER FOR ROADS AND BUILDING (SMT G.ARUNA KUMARI) :

a) No, Sir.

b) Does not arise.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, వెనకబడ్డ ఆదిలాబాద్ జిల్లాలో మండల కేంద్రం నుండి రోడ్డు సౌకర్యం లేకుండా ఇబ్బంది పడుతున్న మాట వాస్తవమా అంటే No, Sirఅని అన్నారు. రోడ్డు లేదా? అసౌకర్యం లేదా? ఫండ్స్ లేదా? రెండవ ప్రశ్నకు Does not ariseఅని చెప్పారు. మండల కేంద్రానికి రోడ్డు ఉందా అంటే తారు రోడ్డు ఉందా, సిమెంట్ రోడ్డు ఉందా, అసౌకర్యం ఉందా, లేదా? అన్నింటికి లేదన్నారు. సరే, fully equipped with the roads. అసలు రోడ్డు లేదా? అసౌకర్యం లేదా? డబ్బు లేదా? దయచేసి చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి: అధ్యక్షా, 2003-04 నుండి ఈ రోడ్డుకి సంబంధించి రూ.5.31 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. నీలవాయి వాగు మీద హై లెవెల్ బ్రిడ్జ్ నిర్మాణం కోసం రూ.7 కోట్లు నాబార్డ్‌కు ప్రతిపాదన పంపించడం జరిగింది. హై లెవెల్ బ్రిడ్జ్ నిర్మాణం కోసం నాబార్డ్ స్కీమ్ ఆర్ఐడిఎఫ్-పదిలో మంజూరైన పని ప్రారంభించగా, ఇరిగేషన్ శాఖ వారు నీలవాయి ప్రాజెక్ట్‌ని చేపట్టడంతో హైలెవెల్ బ్రిడ్జ్ డిజైన్స్ మార్చవలసి వచ్చింది. అందువల్ల ఆ పనిని రద్దు చేసి నీలవాయి ప్రాజెక్ట్‌కి అనుకూలంగా ఎస్టిమేషన్ మార్చి రూ.7 కోట్లు రివైజ్డ్ ఎస్టిమేట్స్‌తో ప్రతిపాదన పంపించడం జరిగింది. ఇది పరిశీలనలో ఉంది.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : సమయాన్ని వృధా చేయకుండా ఉండాలని అంటున్నారు. మొదటే ఈ జవాబు మంత్రిగారు చెబితే తృప్తిపడే వారము. అడిగితేతప్ప జవాబు రాదు. మంత్రిగారు నాకు చాలా కాలం నుండి తెలుసు. మర్యాదగా వారు జవాబు చెబుతారు. ప్రశ్నలో Does not ariseఅని , లేదని చెప్పడం బాధగా ఉంది.కాబట్టి వెంటనే నిధులు శాంక్షన్ అయ్యేట్లు హై లెవెల్ వంతెన శాంక్షన్ అయ్యేట్లు చూడవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణకుమారి : తప్పకుండా చేస్తాము. వివరాలు కావాలంటే సభ్యులకు అందచేయడం జరుగుతుంది.

## SEIGNIORAGE GRANT TO LOCAL BODIES

Q. No. 134 (3952)

SRI GIDUGU RUDRA RAJU (EAST GODAVARI);

WILL THE MINISTER FOR PANCHAYAT RAJ BE PLEASED TO STATE:

a) Whether it is a fact that Seigniorage grant is being paid to Local Bodies i.e., GPs, MPPs and ZPPs in the State;
b) If so, the shares of Seigniorage grant to be distributed among Local Bodies;
c) the amounts adjusted to various local bodies in East Godavari District since last 2 years; and
d) dues of Seigniorage grants to be adjusted to local bodies in East Godavari District?

MINISTER FOR PANCHYAT RAJ (SRI B. SATYANARAYANA)

a) Yes, Sir.
b) The appointment of Seigniorage grant was revised recently in the ratio of 25:50:25 to the Zilla Praja Parishads, Mandal Praja Parishads and Gram Panchayats respectively.
c) The following amounts have been released to the PRIs in East Godavari for the last two years.

(Rs. in lakhs)

| Year | ZPPs | MPPs | GPs | Total |
|---|---|---|---|---|
| 2007-08 | 79.78 | 141.52 | 66.84 | 288.14 |
| 2008-09 | 88.55 | 145.35 | 61.95 | 295.85 |

d) During the year 2009-10, the release of Seigniorage grant to the PRIs for the 2nd, 3rd, 4th quarter are under active consideration of Government in Finance Department.

ఉ.10.30

శ్రీ గిడుగు రుద్రరాజు : అధ్యక్షా, సీనరేజ్‌కు సంబంధించి వివిధ జిల్లాలలో భారీ ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా, తూర్పు గోదావరి జిల్లాలో కొందరు సిండికేట్‌గా ఏర్పడుతున్నారు. ఆ సిండికేట్ల రూపంలో ప్రభుత్వానికి రావలసిన ఆదాయానికి గండి కొట్టడం జరుగుతున్న విషయం అందరికి తెలుసు. దీనిని దృష్టిలో పెట్టుకొని గౌరవ మంత్రి గారు ఏదైనా విధానపరమైన నిర్ణయాన్ని తీసుకోవాలని, అంటే జిల్లాను ఒక యూనిట్‌గానో, లేక రెండు, మూడు యూనిట్లుగానో పెడితే బాగుంటుంది. ఎందుకంటే అక్కడ రీచెస్

ఎక్కువగా ఉండుట వల్ల కంట్రాక్టర్లంతా ఒక సిండికేట్ అయి వేలంలో పాడుకొని తరువాత రెండు, మూడు రీచ్‌లుగా విభజించి మిగిలిన వాటిని ఏవో సాంకేతిక కారణాలు చూపిస్తూ క్లోజ్ చేస్తున్నారు కాబట్టి మైనింగ్ డిపార్ట్‌మెంటు కాని, పంచాయతీరాజ్ డిపార్ట్‌మెంటు కాని లేక ఇద్దరు ఉమ్మడిగా ఏదైనా వ్యూహ రచన చేసి ప్రభుత్వాన్ని ఆదాయాన్ని పెంచడానికి ఏదైనా వ్యూహ రచన చేసే  పాలసీలను రూపొందిస్తున్నారా అని అడుగుతున్నాను. అదే విధంగా, గ్రామ పంచాయతీలకు కాని, మండల పరిషత్‌లకు కాని జిల్లా పరిషత్‌ల నుండి రావలసిన నిధులు సకాలంలో అందక పోవుట వల్ల నిధుల కొరత ఎక్కువగా ఉంది కాబట్టి పంచాయతీలు చేయాల్సిన పనులు అర్ధాంతరంగా ఆగిపోతున్నాయి. సకాలంలో నిధులు మంజూరు చేయమని  సంబంధిత జిల్లా పరిషత్‌లకు ఆదేశాలు ఇవ్వమని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. అదే విధంగా, 2010 వ సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వం ఆర్థిక పరంగా చాలా చురుకుగా పనిచేస్తుందని చెప్పారు కాని ఎక్కడా నిధులు విడుదల చేసిన దాఖలాలు కనపడుట లేదు కాబట్టి ఆ నిధులను త్వరితగతిన స్థానికసంస్థలకు ఇస్తే గ్రామ పంచాయతీలలో ఉన్న నీటి కొరతను ఇతర అవసరాలను  తీర్చుకోవడానికి అవకాశం ఉంటుంది కాబట్టి ఆ విధంగా చేయాలని కోరుతున్నాను.

శ్రీ బొత్స సత్యనారాయణ : అధ్యక్షా, గౌరవ సభ్యులు అనుబంధ ప్రశ్నలుగా అడిగిన మూడు విషయాలలో ఒకటి, పంచాయతీరాజ్  సంస్థల ద్వారా సీనరేజుకు సంబంధించి జిల్లాను ఒక యూనిట్‌గా లేక ప్రస్తుత విధానం కాకుండా క్రొత్త విధానాన్ని ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తుందా అని అడిగిన దానికి, గతంలో సీనరేజ్‌కు సంబంధించి పంచాయతీరాజ్ సంస్థలే స్వయంగా వేలం వేసి తద్వారా వచ్చే రెవెన్యూను పంచాయతీ సంస్థలకు డైరక్టుగా రెమిట్  చేసే విధానం ఉండేది. తదుపరి ప్రభుత్వం తీసుకున్న విధానం ప్రకారం ఈ ఆక్షన్ విధానాన్ని గనుల శాఖ నిర్వహిస్తోంది. ఈ ప్రక్రియను గనుల శాఖే జరిపిస్తోంది. తద్వారా  వచ్చిన సొమ్మును ప్రభుత్వ ఖజానాకు జమ చేయడం, తదుపరి ఆ సొమ్ములో  జిల్లా ప్రజాపరిషత్తులకు 25 శాతం, మండల ప్రజా పరిషత్తులకు 50 శాతం, గ్రామ పంచాయితీలకు 25 శాతం  దామాషాలో రెమిట్ చేయడం జరుగుతోంది. పంచాయతీరాజ్ కమిషనరేట్ ద్వారా ఆ నిధులను జిల్లాలకు దామాషా ప్రకారం ఇవ్వడం జరుగుతోంది. సభ్యులు అడిగిన దాని ప్రకారం, విధాన నిర్ణయ మార్పు గురించి ఈ మధ్య కాలంలో ప్రభుత్వంలో చర్చ జరుగుతోంది.  సిండికేట్ అవడం వల్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుందనే ఆలోచన చేసి జిల్లా అంతటిని ఒక యూనిట్‌గా చేసి, జిల్లా కలెక్టరును ఛైర్మన్‌గా చేసి స్థానికంగా ఉన్న పరిస్థితుల ప్రకారం ఒక గ్రూపు చేయాలా,  రెండు గ్రూపులు చేయాలనే దాని గురించి స్థానికంగా నిర్ణయం తీసుకోవాలనే దాని మీద ఈ మధ్య కాలంలో చర్చ జరుగుతోంది.  దీని మీద ప్రభుత్వ ఉత్తర్వులు త్వరలో జిల్లాలకు పంపించడం జరుగుతుందని తెలియచేస్తున్నాను. ఈ మధ్య కాలంలో గనుల శాఖతో పంచాయితీరాజ్ శాఖ దీని మీద రెవ్యూ చేసినప్పుడు ఈ విషయాలు అన్నీ బయటకు వచ్చాయని తమ ద్వారా సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. రెండవ విషయానికి వస్తే,  గ్రామ పంచాయతీలకు ఇస్తున్న నిధులను 25:50:25 దామాషాలో 2009-10 వ సంవత్సరానికి సంబంధించి ఇప్పటివరకు ఏమైనా నిధులు విడుదల చేశారా అని అడిగిన దానికి, రాష్ట్రంలోని జిల్లా పరిషత్‌లకు రూ.5.57కోట్లు, మండల ప్రజా పరిషత్తులకు రూ.11.13కోట్లు, గ్రామ పంచాయితీలకు రూ.5.57కోట్లు విడుదల చేయడం జరిగిందని తెలియచేస్తున్నాను.  ఇవి కాకుండా, వారికి ఇంకా ఇవ్వవలసిన నిధులు ఉన్నాయి. వీటిని కూడా త్వరితగతిన విడుదల చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్న విషయాన్ని సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ (కృష్ణా) : అధ్యక్షా, గతంలో ఇసుక రేవుల వేలం పాటలు జరపడానికి పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో సాండ్ కమిటీ ఉండేది. అప్పట్లో బాగా వేలం పాటలు జరిగాయి. చాలా ఆదాయం పంచాయతీరాజ్ సంస్థలకు వచ్చింది. తదుపరి ఇసుక వేలం పాటలను మైనింగ్ డిపార్ట్‌మెంట్‌కు అప్పచెప్పడం వల్ల కొన్ని వందల, వేల కోట్ల రూపాయలు ప్రభుత్వానికి రావలసిన ఆదాయం రాకుండా పోతున్నది. మరల పాత పద్ధతిలో స్థానిక సంస్థల ఆధ్వర్యంలో అంటే జిల్లా పరిషత్ అధ్యక్షుడు కమిటీకి ఛైర్మన్‌గా, సర్పంచ్, ఎం.పి.టీ.సీ., ఎం.పి.పి.సీలను సభ్యులుగా చేసే ఆలోచన ప్రభుత్వానికి ఏమైనా ఉందా? జిల్లాను ఒక యూనిట్‌గా చేస్తూ ప్రభుత్వం జీవో ఇచ్చినట్లు, దీని మీద సాండ్ మాఫియాలు కోర్టుకు వెళ్లినట్లు తెలుస్తోంది. ఈ విషయం వాస్తవమేనా అనేది తెలియచేయవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ బొత్స సత్యనారాయణ : అధ్యక్షా, గౌరవ సభ్యులు రుద్రరాజు గారు అడిగిన అంశాన్నే మరల గౌరవ సభ్యులు రాజేంద్రప్రసాద్ గారు రిపీట్ చేశారు. జిల్లాను ఒక యూనిట్‌గా తీసుకోవాలా లేక రెండు, మూడు గ్రూపులుగా చేయాలనే దాని మీద ప్రభుత్వంలో చర్చ జరుగుతోంది. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేసి స్థానిక అధికారులను అంటే డీడీలను, వాటర్ మేనేజ్‌మెంట్ చూస్తున్నటువంటి గ్రౌండ్ వాటర్ డీడీని, సీఈవో మొదలైన స్థానిక అధికారులను సభ్యులుగా తీసుకొని స్థానికంగా నిర్ణయం తీసుకోవాలని చెప్పడం జరిగింది. పూర్వపు విధానాన్ని మరల ప్రవేశపెడతారా అని అడిగిన దానికి దీని మీద ప్రభుత్వంలో డిస్కషన్‌లో ఉంది కాని ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదు. పరిశీలనలో ఉంది. ఏదేమైనా, నిర్ణయాన్ని జిల్లాలలో కమిటీలకు ఇచ్చాం కాబట్టి ఏదైనా సలహాలుంటే గౌరవ సభ్యులు జిల్లాలలో జరిగే డీడిఆర్‌సీలలో కాని, జిల్లా పరిషత్ సమావేశాలలో కాని తమ అభిప్రాయాలను చెప్పి కలెక్టర్లను మోటివేట్ చేస్తే బాగుంటుందని తెలియచేస్తున్నాను. గౌరవ సభ్యులు తమ అభిప్రాయాలను ప్రభుత్వానికి కాని, జిల్లా కలెక్టర్లకు కాని, సంబంధిత మంత్రులకు కాని తెలియచేస్తే వాటిని పరిశీలించి వీలైనంతవరకు ఈ కార్యక్రమాన్ని జరిపించే ప్రయత్నం చేస్తామని తెలియచేస్తున్నాను.

## HOSTEL BUILDING IN NALGONDA

Q. No. 135 (3897)

SRI CHERUPALLY SEETHA RAMULU,

WILL THE MINISTER FOR MINORITIES WELFARE BE PLEASED TO STATE:

a) Whether it is a fact that a hostel has been sanctioned for the post-matric students belonging to minorities in Nalgonda District in the year 2008;

b) Whether it is also a fact that the construction of the said hostel building has been stopped in the middle; and

c) if so, the action taken thereon?

MINISTER FOR MINORITIES WELFARE, PRIMARY EDUCATION. S.S.A. & LIBRARIES (SRI MOHD. AHMADULLA SYED):

a) Yes Sir.

b) Yes Sir.

c) The Construction of Post-matric hostel at Nalgonda has been given to Engineering Wing of the Commissioner of Fisheries, Andhra Pradesh,

Hyderabad. The Government has constituted a Judicial Enquiry to inquire into the irregularities in engineering wing of Fisheries Department. The Fisheries Department has stopped the work of construction.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ప్రశ్నలకు సమాధానంలో లేదండి, లేదండి, అవునండీ, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు అని అన్నారు. నల్గొండలో మైనార్టీ బాలికలకు సంబంధించి హాస్టల్ ఒకటే ఉంది. దాని భవన నిర్మాణానికి 2008 వ సంవత్సరంలో షబ్బీర్ అలీ గారు శంఖుస్థాపన చేశారు. 2008 వ సంవత్సరంలో శంఖుస్థాపన జరిగినా ఇంతవరకు ఎందుకు పనిని ప్రారంభించలేదనేది నా ప్రశ్న. మంత్రి గారి సమాధానంలో ఈ కంట్రాక్టును ఎలుగుబంటి సూర్యనారాయణకు ఇచ్చామన్నారు. ఫౌండేషన్ స్టోన్ ఎప్పుడు వేశారు? తరువాత ఆ భవన నిర్మాణానికి ఎంత మంజూరయ్యింది? ఇప్పటి వరకు ఎంత ఖర్చు పెట్టారు? కొంత ఖర్చు పెట్టిన తరువాత ఎందుకు ఆగింది? ఎలుగుబంటి సూర్యనారాయణకు ఇచ్చిన దానికి, ప్రభుత్వం మంజూరు చేసిన దానికి చాలా తేడా ఉంది కాబట్టి ఇంత ముఖ్యమైన అంశాన్ని రెండు ముక్కలలో చెబితే ఎట్లా? నల్గొండలో మైనార్టీలకు ఇచ్చింది ఒకే ఒక హాస్టల్. అది కూడా మూడు సంవత్సరాలుగా పనిని ప్రారంభించలేదు. ఒకవేళ ఎలుగుబంటి సూర్యనారాయణకు ఇచ్చినా దానిని తినేస్తే దాని మీద చర్య ఏమిటి? మైనార్టీ పిల్లలకు అక్కడ భవనం కావాలి కాబట్టి ఆ భవన నిర్మాణం ఎప్పటికి పూర్తి చేస్తారనేది కీలకమైన విషయం. దీనికి సంబంధించి సూటిగా సమాధానం చెప్పాలని కోరుతున్నాను. ప్రస్తుతం ఆ హాస్టల్‌ను ప్రయివేట్ భవనంలో నడిపిస్తున్నారు.

శ్రీ మహ్మద్ అహ్మదుల్లా సయ్యద్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన దాని ప్రకారం ఈ భవనానికి 2008 వ సంవత్సరంలో శంఖుస్థాపన జరిగిన మాట వాస్తవం. నల్గొండలోని పోస్టు-మెట్రిక్ హాస్టల్ నిర్మాణానికి అంచనా వ్యయం రూ.2.31కోట్లు. దానిలో 25 శాతం అడ్వాన్సుగా మైనార్టీ డిపార్టుమెంట్ నిధుల నుండి ఆర్థిక శాఖ అనుమతితో చెల్లించడం జరిగింది. మైనార్టీ కార్పోరేషన్‌లో ఇంజనీరింగ్ విభాగం లేకపోవడం వల్ల భవన నిర్మాణానికి శంఖుస్థాపన జరిగింది కాబట్టి త్వరగా పూర్తి చేయాలనే ఆలోచనతో ఏ డిపార్ట్‌మెంట్‌కు ఇస్తే బాగుంటుందని ఆలోచించి ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ కు ఇవ్వడం జరిగింది. ఈలోపు ఫిషరీస్ డిపార్టుమెంట్ వాళ్లు ఏసీబీ కేసులో ఇరుక్కున్నారు. దానివల్ల పని ఆగిపోయింది. ఇచ్చిన డబ్బు ఫిషరీస్ డిపార్టుమెంట్ దగ్గర ఉంది. ఆ డబ్బు వెనుకకు వస్తే వీలైనంత త్వరలో ఆ భవన నిర్మాణాన్ని పూర్తి చేయడానికి కృషి చేయగలమని సభ్యులకు తెలియచేస్తున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

ఉ.10.40

ఎంత తొందరగా వీలైతే అంత త్వరగా చేస్తామని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. జస్టిస్ పాండురంగారావుగారి దగ్గర ఇందుకు సంబంధించిన కేసు విచారణలో ఉన్నది. రిపోర్టు వచ్చిన వెంటనే డబ్బు వాపసు వస్తుంది. వెంటనే పనులు మొదలు పెట్టడం జరుగుతుంది.

శ్రీ చేరుపల్లి సీతారాములు : సార్, ఆ నివేదిక వచ్చేదెప్పుడు, డబ్బులు వాపసు వచ్చేదెప్పుడు, భవనం కట్టేదెప్పుడు? జిల్లాలో మైనారిటీలకు ఇచ్చిందే ఒక్కటి. ఇదెక్కడి అన్యాయం సార్? రెండున్నర సంవత్సరాలైంది, ఇంకా భవనం పూర్తి కాలేదు. ఇందుకు నా నిరసన వ్యక్తం చేస్తున్నాను. ఇలా అయితే నేను వాకౌట్ చెయ్యవలసి వస్తుంది.

మిస్టర్ ఛైర్మన్ : మీరు కూర్చోండి, మంత్రిగారు సమాధానం చెప్పారు కదా !

శ్రీ మహ్మద్ అహ్మదుల్లా సయ్యద్ : యాజ్ ఎర్లీ యాజ్ పాజిబుల్ సభ్యులు అడిగిన విధంగా తప్పకుండా చేయడం జరుగుతుంది.

## అన్-ఎయిడ్ ప్రయివేటు పాఠశాలల్లో బోధనా రుసుము

ప్రశ్న నెం. 136 (3834)

సర్వశ్రీ జూపూడి ప్రభాకరరావు (నామినేటెడ్), పాటూరి సుధాకర్ రెడ్డి;

గౌరవనీయులైన సెకండరీ విద్యా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా:

అ) హామీ ఇచ్చిన తర్వాత కూడా, అన్-ఎయిడెడ్ ప్రైవేటు పాఠశాలలు విపరీతంగా బోధనా ఫీజును వసూలు చేయడాన్ని నియంత్రించడంలో ప్రభుత్వం విఫలమైందన్న విషయం వాస్తవమేనా;

ఆ) ప్రైవేటు పాఠశాలలు బోధనా ఫీజును వసూలు చేసేందుకు ఏదేని నిర్దిష్టమైన నియమావళిని రూపొందించడమయిందా ;

ఇ) అయితే, ఆ వివరాలేమిటి; ఈ విషయంలో తీసుకుంటున్న చర్య ఏమిటి;

ఈ ) పాఠశాలలను తనిఖీ చేసేందుకు తగినంతమంది పర్యవేక్షణా సిబ్బంది లభ్యంగా లేని విషయం కూడా వాస్తవమేనా;

ఉ) అయితే, అందుకు గల కారణాలేమిటి?

సెకండరీ విద్యా శాఖ మంత్రిగారు (శ్రీ డి. మాణిక్య వరప్రసాద రావు) :

అ) లేదండీ

ఆ)అవునండీ

ఇ) ప్రభుత్వం, 6.8.2009 తేదీ గల విద్యా శాఖ ఎం ఎస్ నెం . 91 , 5.1.2010 తేదీగల విద్యాశాఖ ఎం ఎస్ నెం 3 జి.ఓలను జారీ చేసింది.

ఈ ) అవునండీ

ఉ) సర్వీసు నియమావళి పై న్యాయపరమయిన సమస్యల వల్ల.

శ్రీ జూపూడి ప్రభాకరరావు : అధ్యక్షా, విద్యాశాఖమంత్రిగారు తమ సమాధానంలో లేదండీ, అని కొన్ని జీవోలు ఇచ్చామని స్పష్టంగా చెప్పారు. ప్రైవేటు అన్ ఎయిడెడ్ పాఠశాలలు ప్రభుత్వం ఇచ్చిన జీవోల ప్రకారం ఫీజు స్ట్రక్చర్‌ను పాటించడంలేదు. ఇది చాలా తీవ్రమైన విషయం. ప్రైవేటు స్కూళ్ల యాజమాన్యాలు ఇష్టం వచ్చినట్లుగా ప్రవర్తించడం జరుగుతోంది. చాలా జిల్లాలలో డిఈవోల షార్టేజి ఉన్నది. కొన్ని సందర్భాలలో డీఈవోలు ఉన్నా కూడా, ప్రైవేటు యాజమాన్యం అధికారులను మానేజ్ చేసి ఇష్టం వచ్చినట్లు ఫీజు టారిఫ్‌ను పెంచి, ఒక్కొక్క స్కూలు ఒక్కో రకంగా వసూలు చేయడం జరుగుతున్నది. అక్కడ చదవనటువంటి పిల్లలకు కూడా యూనిఫారమ్ వేసి కొత్తగా అందరినుండి ఫీజు వసూలు చేయడం జరుగుతోంది. జీవో సక్రమంగా అమలు జరిగినట్లైతే ఇవన్నీ ఎందుకు జరుగుతున్నాయనే విషయాలకు మంత్రిగారు సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి. మాణిక్య వరప్రసాదరావు : ఈ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 2009లో రాజశేఖరరెడ్డిగారు ఈ సమస్య చాలా తీవ్రంగా ఉందని గుర్తించి ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కమిటీ ద్వారాట్రాన్స్‌పరెంట్‌గా ఎన్‌క్వైరీ జరిపించిన తదుపరి జీవో 91 ను జారీ చేయడం జరిగింది. దానిని అమలు చేయడానికి జిల్లా స్థాయిలలో DFRC ని కానిస్టిట్యూట్ చేసి, డిఈవోలు ఇతర సిబ్బంది ద్వారా ప్రైవేటు స్కూళ్లలోని ఫీజులను రెగ్యులేట్ చేస్తున్న దశలో హైకోర్టు వారు ప్రభుత్వ ఉత్తర్వులకు సంబంధించి స్టే చేయడం జరిగింది. అడ్వకేటు జనరల్ గారికి ఈ కేసును ఎన్‌ట్రస్ట్ చేసి, మరల జీవోను తీసుకువచ్చి, రివైవ్ చేయించి, మరింత ఎఫెక్టివ్‌గా పనిచేసేందుకు రాష్ట్రప్రభుత్వం పనిచేస్తుందని తెలియచేస్తున్నాను.

శ్రీ పాతూరి సుధాకర రెడ్డి : అధ్యక్షా, గత సమావేశాలలో ఇచ్చినటువంటి హామీని అనుసరించి 91 జీవోను జారీ చేసిన మాట వాస్తవం. కానీ, కొన్ని ప్రైవేటు యాజమాన్యాలు కోర్టుకు వెళ్లి సస్పెండ్ చేయించడం జరిగింది. స్టే కాదు, సస్పెండ్ కాబడింది. సస్పెండ్ చేసిన తరువాత మన రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి? స్టే అంటే ఆ పిటీషన్ వరకే వర్తిస్తుంది. సస్పెన్షన్ అంటే ఆ జీవో ప్రస్తుతం పనిచేయదని అర్థం . ఆపరేటివ్‌లో లేదు కాబట్టి ప్రత్యామ్నాయంగా ప్రత్యేకమయిన చర్యలేమయినా తీసుకుంటున్నదా ఈ ప్రభుత్వం అనేది మా ప్రశ్న. అంతేకాకుండా మనం పాఠశాలలను ఏ, బి, సి అనే క్యాటగిరీ వైజ్ గా గుర్తించడం జరిగింది. ఈ జీవోను కొట్టివేయడం వల్ల ప్రైవేటు యాజమాన్యాలు విపరీతమైన ఫీజును వసూలు చేస్తూ దోపిడీ చేయడం జరుగుతోంది. దీనిని అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీగా చర్యలేమైనా తీసుకుంటోందా? అవి ఏమిటో తెలియచేయవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) : ఈ విషయం మీద ఇంటర్మీడియట్ బోర్డులో సమావేశాన్ని ఏర్పాటు చేసి ఇప్పుడు వసూలు చేస్తున్న ఫీజు కంటే రెట్టింపు అంటే దాదాపు రూ.12,000 వసూలు చేసుకోవచ్చు అని చెప్పడం యదార్థమేనా? ఆరువేల రూపాయలే కట్టలేక విద్యార్థులు బాధపడుతుంటే పన్నెండువేల రూపాయలను కట్టమనడం భావ్యమేనా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : పర్యవేక్షణకు సంబంధించి సుప్రీంకోర్టులో కేసు ఉంది ఏమి చెయ్యలేము అని రాష్ట్ర ప్రభుత్వం చెబితే ఎలా ? అడ్‌హక్ రూల్సు ప్రకారమైనా తగు చర్యలు తీసుకోవాలి కదా! 12మంది డిఈవోలు లేరు, 70 మంది డిప్యూటీ డిఈవోలు లేరు, 700 మంది ఎమ్ఈవోలు లేరు. పర్యవేక్షణ లేకపోతే ప్రైవేటు యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా ఫీజులను వసూలు చేస్తున్నాయి. ఈ విషయంలో ప్రభుత్వం అడ్‌హక్ రూల్సు ప్రకారం వెంటనే పర్యవేక్షణాధికారులను నియమిస్తారా లేదా అనే విషయాలపై సమాధానం తెలుపవలసిందిగా తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. కె. నాగేశ్వర్ (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్) : అధ్యక్షా, హైదరాబాదులో కలెక్టరు గారు లిఖితపూర్వకంగా నోటీసు ఇచ్చినా ఒక పాఠశాల వాళ్లు మేము పట్టించుకోమని చెప్పడం జరిగింది. కనీసం ఇప్పుడు చాలామంది పిల్లలను హైదరాబాదు స్కూళ్లల్లో పరీక్షలు రాయనివ్వమని నోటీసులు ఇచ్చిన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? ఫీజు రెగ్యులేట్ చేయడాన్ని ఈ అకడమిక్ సంవత్సరంలోనైనా అమలు చేస్తారా, లేకపోతే వచ్చే విద్యా సంవత్సరం నుంచైనా చేస్తామని ఖచ్చితమైన హామీ ఇస్తారా అని ప్రభుత్వాన్ని తమద్వారా కోరుతున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు (శ్రీకాకుళం, విజయనగరం,విశాఖపట్నం) : ప్రైవేటు పాఠశాలల్లో ఫీజు నియంత్రణ ఎంత ముఖ్యమో, సమయపాలన కూడా అంతే ముఖ్యం. ప్రైవేటు పాఠశాలలకు వెళ్లిన బాలబాలికలు పొద్దున నుండి సాయంత్రం వరకు తరగతి గదులలోనే ఉండిపోవలసి వస్తోంది. ప్రభుత్వం అనౌన్స్ చేసిన ప్రకారం సెలవులు ఇవ్వకుండా, ఎంతసేపూ పిల్లలపైన వయసుకు మించిన అదనపు భారాన్ని మోపి, వారిని అశాంతికి గురిచేస్తున్నాయి. వాటి కారణంగా పిల్లల్లో అనేక విధ్వంసక పనులకు పాల్పడే మనస్తత్వం పెరుగుతోంది. కాబట్టి సమయ పాలన విషయంలోకూడా ప్రభుత్వ నియంత్రణ ఉండాలని కోరుతున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి : ఈ రాష్ట్రంలో ఉన్న ప్రైవేటు పాఠశాలలపై ప్రభుత్వం యొక్క నియంత్రణ ఉండడం లేదు. ప్రభుత్వ స్కూలు కాలెండరును ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం వారు పాటించడం లేదు. వారి స్వంత అజెండాతో పాఠశాలలను నడిపిస్తున్నారు.

ఉ. 10.50

పాఠశాలలో ఫీజులు ఎక్కువగా వసూలు చేస్తూ ఉంటారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన టెక్ట్స్ బుక్స్ ఏ మేరకు పాఠశాలలో అమలు అవుతున్నాయో మంత్రిగారిని తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. ప్రైవేటు పాఠశాలల్లో ఫీజులు ఇష్టం వచ్చినట్లుగా పెంచుతున్నారని తల్లి దండ్రులు మాకు అనేక మార్లు ఫిర్యాదులు చేశారు. వీటి మీద ఒక నియంత్రణ, పద్ధతి ఏదీ లేదు, కావున వీటికి సంబంధించిన పటిష్టమైన చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి. మాణిక్య వరప్రసాద రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ డి. రామిరెడ్డి, శ్రీ పోచిం రెడ్డి సుబ్బా రెడ్డి, శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి, శ్రీ జి. శ్రీనివాసులు నాయుడు, డా. కె. నాగేశ్వర్, శ్రీ బి. మోహన్ రెడ్డి చాలామంది ప్రశ్నలు అడగడం జరిగింది. ఇందుకు సంబంధించిన జీవో వచ్చిన తరువాత రాష్ట్ర ప్రభుత్వం దీనిని ఛాలెంజ్‌గా తీసుకుని, రెగ్యులేట్ చెయ్యాలన్న ఉద్దేశ్యంతో, ఈ జీవోలు ఇవ్వడం జరిగింది. ఈ జీవోని తీసుకుని, వివిధ స్కూలు యాజమాన్యాలు హైకోర్టుకు వెళ్ళాయి. దాదాపు 6 రిట్ పిటీషన్లు ఈ రోజు పెండింగులో ఉన్నాయి. 6 పిటీషన్లలో కూడా రకరకాల ఆర్డర్స్ ఇష్యూ చేస్తూ, మొత్తం మీద జీవోని ఆపరేషన్‌లో లేకుండా, కోర్టు డైరెక్షన్‌లో ఇవ్వడం జరిగింది. అందువల్ల మేము లీగల్‌గా అడ్వకేట్ జనరల్‌కి ఈ కేసుని అప్పగించడం జరిగింది. అడ్వకేట్ జనరల్ పర్యవేక్షణలో ఈ కేసుని తప్పకుండా గెలిచి, మళ్ళీ ఆ జీవోని ఆపరేషన్‌లోకి తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం సిన్సియర్‌గా ప్రయత్నం చేస్తోందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. 6 రిట్ పిటీషన్లలోను ఉన్నది చదవమంటే, గౌరవ సభ్యుల నాలెడ్జ్ కోసం అన్ని విషయాలను చెపుతాను. రిట్ పిటీషన్ 793/2010 దానిలో నీరజ్ స్కూల్ ఎడ్యుకేషన్ సొసైటీ వాళ్లు వెళ్లారు. అందులో కోర్టు డైరెక్షన్ "Hereby the G.O. is suspended" అని ఇచ్చింది. ఇంకొక రిట్ పిటీషన్ నెం. 1317/2010లో సన్‌ఫ్లవర్ ఎడ్యుకేషన్ సొసైటీ వాళ్లు కోర్టుకి వెడితే, దానిలో కూడా "The G.O. is suspended pending disposal of the Writ Petition" అని ఇవ్వడం జరిగింది. మూడవ రిట్ పిటీషన్లో మెరిడియన్ ఎడ్యుకేషనల్ సొసైటీ వాళ్లు వెడితే, అందులో కూడా "No penal action shall ever follow against the Petitioner/ Complainant". అని చెప్పి డైరెక్షన్ ఇవ్వడం జరిగింది. ఈ విధంగా 6 రిట్ పిటీషన్లలో దాదాపు రకరకాల డైరెక్షన్స్ హైకోర్టు ఇవ్వడం వల్ల మేము దాని ఆపరేషన్ చేయలేకపోతున్నాము. ఈ స్టేని వెకేట్ చేయడం కోసం, మా అడ్వకేట్ జనరల్ ద్వారా ప్రయత్నం చేస్తున్నాం. అదేవిధంగా సభ్యులు శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి అన్నట్లుగా, సూపర్ విజన్ లోపించిందని అడగడం జరిగింది. అధ్యక్షా, నిజమే. రాష్ట్ర వ్యాప్తంగా ఎం.ఇ.ఓ.ల కొరత ఉన్నది.

దీని గురించి అడ్‌హాక్ రూల్స్ contempt చేశాము. దీనిగురించి న్యాయ శాఖకు కూడా పంపించాము. లా డిపార్టుమెంట్ నుంచి ఈ రూల్స్‌కు సంబంధించిన క్లియరెన్స్ వచ్చిన వెంటనే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఖాళీలను భర్తీ చేయడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అంతేగాక గౌరవ సభ్యులు డా. కె. నాగేశ్వర్ మొదలైనవారు వచ్చే విద్యా సంవత్సరం నుంచి అయినా, ఈ అంశాన్ని పకడ్బందీగా ఇంప్లిమెంట్ చేస్తారా అని అడిగారు. అంటే, మేము తప్పకుండా తెలియజేస్తామన్నాము. అడ్వకేట్ జనరల్‌తో మాట్లాడి, ఈ స్టేని వెకేట్ చేయించి, అది అయిన వెంటనే 91 జీవోని పకడ్బందీగా ఇంప్లిమేట్ చేయడానికి తప్పనిసరిగా ఈ రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## తుంగభద్ర దిగువ కాలువ ఆధునికీకణం

ప్రశ్న నెం. 137 (3777)

శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డి (కడప, అనంతపూర్, కర్నూల్), శ్రీమతి మసాల పద్మజ (అసెంబ్లీ), శ్రీ జూపూడి ప్రభాకర రావు,

గౌరవనీయులైన భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) తుంగభద్ర లోలెవల్ కాలువ ఆధునికీకరణ పనులలో అవినీతి జరిగిన విషయం వాస్తవమేనా ;
ఆ) అయితే, అవినీతి అధికారులపై తీసుకున్న చర్య ఏమిటి ;
ఇ) సదరు కాలువ ఆధునికీకరణవల్ల పెరిగిన ఆయకట్టు విస్తీర్ణం ఎంత ;
ఈ) సదరు కాలువ ఆధునికీకరణ కోసం ఖర్చు చేసిన నిధులు ఎన్ని?

భారీ, మధ్య తరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య) :

అ) లేదండీ.
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.
ఇ) ప్రస్తుతమున్న ఆయకట్టును స్థిరీకరణ చేయడం మినహా తుంగభద్ర లోలెవల్ కాలువ ఆధునికీకరణ వల్ల ఆయకట్టు విస్తీర్ణం ఏదీ పెరగలేదు.
ఈ) ఇప్పటి వరకు కాలువ ఆధునికీకరణ కోసం రూ.18.64 కోట్ల నిధులను ఖర్చు చేయడమయింది.

శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డి : అధ్యక్షా, తుంగభద్ర లో లెవల్ కెనాల్‌లో అవినీతి జరిగినదా అంటే లేదు అన్నారు. కర్నూలు, కడప జిల్లాలకు సంబంధించిన సుమారు ఆరేడుగురు ఎం.ఎల్.సి.లు, సాక్షాత్తు ఛైర్మన్ గారు ఆ ప్రాంతానికి చెందిన వారే. తుంగభద్ర లో లెవల్ కెనాల్‌లో అవినీతి జరగలేదు అంటే, నేను కూర్చుంటాను. ఎందుకంటే, ఈ అవినీతి రోజూ జరుగుతూనే ఉంది. నిధులు విషయమై మంత్రిగారు Modernization of this canal రూ. 18 కోట్లు అన్నారు. ఇందులో 60 శాతం షేర్ కర్నాటక ప్రభుత్వానికి మిగిలిన 40 శాతం షేర్ తుంగభద్ర బోర్డుకు వస్తుంది. ఈ మోడరైజేషన్ పనులలో అవినీతి జరిగిందని చెప్పి,

ఎస్.ఇ. జయరాం రెడ్డి గారు ఎంక్వయిరీ చేయడం జరిగింది. ఆ ఎంక్వైరీకి సంబంధించి కాంట్రాక్టరు దగ్గర 13 శాతం రికవరీ పెట్టడం జరిగింది. కానీ వసూలు చేశారో, లేదో తెలియదు. ఎందుకంటే పటిష్టం గా ఆయకట్టుని స్టెబిలైజేషన్ కోసం కట్టారు అంటున్నారు. ఈ ఆయకట్టు పనులు రూ.1,60,000 జరగవలసినవి, ఈ రోజు రూ.60,000 లకు కూడా జరగడం లేదు. అంటే not even 35 %. కారణాలు ఏమిటో వివరించవలసిందిగా కోరుతున్నాము. స్టెబిలైజేషన్‌ను పటిష్టం కోసం అన్నారు. ఇంకా ఆ పనులు చేయవలసి ఉంది. ఈ పనులలో 8 నుంచి 10 కెపాసిటీ రోలర్స్ వాడాలి. ఒకసారి ఇంజనీర్లను ఎవరినైనా పంపించి ఎంక్వైరీ చేసినా, అక్కడ రోలర్ అనేదే లేదు. మామూలుగా సాధారణమైన రోలర్సే వాడలేదు. సాధారణంగా నీళ్లు వదిలే ముందు కాలువలకు మరమ్మత్తులు చేస్తున్నారు. నీళ్ళు అయిపోయిన తరువాత ఆ పనులను చేయడం లేదు. గత మూడు సంవత్సరముల నుంచి చేసిన పనులే చేస్తున్నారు. సుమారుగా రూ.80 కోట్లు, రూ.50 కోట్లు, రూ.50 కోట్లు, మొత్తం 180 కోట్ల రూపాయల పనులు చేసినవే చేస్తు న్నారు. చెయ్యని పనులు అలాగే ఉంటున్నాయి. పనులు పూర్తి చేసిన వాటికి బిల్లులు తీసుకోవడమే కాకుండా, చెయ్యని పనులకు కూడా బిల్లులు తీసుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా, ఏమి లేదని మంత్రిగారు అన్నారు, అందుకనే సప్లిమెంటరీ వలే చెప్పవలసి వచ్చింది.

శ్రీమతి మసాల పద్మజ : అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన మొదటి ప్రశ్నకు జవాబు మాత్రం వాస్తవ దూరంగా ఉంది. మూడవ ప్రశ్నకు కరెక్టుగా సమాధానం ఇచ్చారు. ఎందుకంటే కొన్ని కోట్ల రూపాయలను తుంగ భద్ర లో లెవెల్ కాలువ ఆధునికీకరణ పేరుతో వెచ్చిస్తున్నారు. ఆ కాలువలో నీరు పారుతున్నదో లేదో తెలియదు కానీ, కొన్ని కోట్ల రూపాయల డబ్బు మాత్రం పారుతోంది. ఈ ఎల్.ఎల్.సి. నుంచి ఆలూరు, ఆదోని, ఎమ్మిగనూరు, మంత్రాలయం, కోడుమూరు వరకు నీళ్లు వెళ్ళవలసి ఉంది. ఒకసారి ఈ నీరు పారే వాలు కనుక పరిశీలించినట్లయితే, కె.డబ్ల్యు.టి. ప్రకారం కర్ణాటకకు 22.50 టి.ఎం.సి. Water allocation అయితే, మన ఆంధ్రాకు 29.50 టి.ఎం.సి. అలోకేషన్ ఉంది. ఆంధ్ర ప్రాంతానికి సంబంధించి ఆయకట్టు వచ్చే సరికి 1,50,000 ఎకరాలు. 1,50,000 ఎకరాలకు వచ్చే నీరు రోజు రోజుకు తగ్గుతూ వస్తోంది. 2007-08 సంవత్సరానికి 64,000 ఎకరాలకు, 2008-09లో 61,000లకు తగ్గింది. ఈ సంవత్సరంలో అది 42,000 ఎకరాలకు తగ్గిపోయింది. మరి ఈ కెనాల్‌కి సంబంధించి కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నా, ఆయకట్టు తగ్గుతోంది. ఇంకొకటి ఇది బోర్డు పరిధిలో ఉన్నది. దీనికి సంబంధించిన అధికారులు మనవారే, ఈ పర్యవేక్షణ పనులు కూడా మన వాళ్లే చేస్తున్నారు. నిధులు ఎక్కువగా మనమే ఉపయోగించుకుంటున్నాము కానీ, వీటిపైన అజమాయిషీ మాత్రం మనకు లేదు. ఎవరూ ఇక్కడ ఇంజనీర్లను పట్టించుకోకపోవడంతో నిధులన్నీ దుర్వినియోగం అవుతున్నాయి. ప్రజా ప్రతినిధులు, కాంట్రాక్టర్లు, ఇంజనీర్లు అందరూ కుమ్మక్కై ప్రజాధనాన్ని ఏవిధంగా ప్రక్కదోవ పట్టించవచ్చో ఈ ఎల్.ఎల్.సి. కెనాల్ ఒక ఉదాహరణ. ఇందుకోసం కొన్ని కోట్ల రూపాయలను వెచ్చిస్తున్నారు. మీకు ఒక ఉదాహరణ చెపుతున్నాను 2009వ సంవత్సరంలో అప్పటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేసిన వ్యక్తి ఒకే ఒక్క రోజులో సుమారుగా రూ.350 లక్షలు ఎలా డైవర్ట్ చేశారో, ఒకసారి చూస్తే, ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, నలుగురు అసిస్టెంట్ ఇంజనీర్లతో కలిసి, పేపర్ మీద ఒక్కొక్క పనిని రూ.10 లక్షల రూపాయలుగా చేసి, పేపర్ మీద వేసి, చెయ్యని పనులను చూపించి, రాత్రికి రాత్రి బిల్లులు డ్రా చేసుకున్న వైనాన్ని ఒకసారి పరిశీలించండి. ఇది తెలిసి ఎస్.ఇ. గారు ఒక మెమో ఇష్యూ చేశారు. మెమో ఇష్యూ చేసిన తరువాత, ఆయన మెమో ఇష్యూ చేసిన డేట్ కన్నా, ముందు తేది వేసి, రూ.350 లక్షల రూపాయలు డ్రా చేసుకున్నారు. ఇలాంటివి చాలా కోకొల్లలుగా జరుగుతున్నాయి. ఎందుకంటే నిధులు ఏ విధంగా వెడుతున్నాయి, ఎంత ఖర్చు పెడుతున్నామన్న అజమాయిషీ గానీ, పర్యవేక్షణ కానీ లేదు. అందుకనే ఈ బోర్డులో పనిచేయడానికి ఇంజనీర్లు, చాలా ఉత్సాహ పడుతున్నారు. ఇక్కడ 240 కి.మీ. దగ్గర దాదాపు 31

లక్షల రూపాయలతో సి.సి. లైనింగ్ చేశామన్నారు. కానీ అసలు ఎక్కడా సిసి లైనింగ్ ఉన్న దాఖలాలే లేవు. దీన్ని నేనే స్వయంగా వెళ్ళి చూడడం కూడా జరిగింది. అదేవిదంగా 13 శాతం రికవరీ చెయ్యాలని ఎస్.ఇ. గారు ఆదేశాలు ఇచ్చారు. అవితీని జరగలేదని మంత్రిగారు అంటున్నారు. ఎస్.ఇ. గారు అవినీతి జరిగిందని 13 శాతం కాంట్రాక్టర్ల ద్వారా రికవరీ చెయ్యాలని అన్నారు. అంటే అప్పుడు ఎస్.సి. గారు ఇచ్చిన రిపోర్టు తప్పా? ఒక వేళ అది వాస్తవమైతే సభలో మంత్రిగారు ఇచ్చిన సమాధానం ఇచ్చినది తప్పా అనే విషయం క్లియర్ చేయవలసిన అవసరం ఉన్నది.

ఉ. 11.00

ఒకవేళ అది వాస్తవమైతే ఎంత మంది కాంట్రాక్టర్ల దగ్గర 13% రికవరీ చేశారు. ఎంత అమౌంట్ వచ్చింది? ఆ కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టే ఉద్దేశం ఏమన్నా ఉందా? అదీ కాకుండా ఈ పనులు పర్యవేక్షణ....... (మైకు కట్ చేయబడింది)

MR. CHAIRMAN : It is question hour. I am not giving mike. You are making a speech. It is a question hour. You can't make a speech. There is a limit. You are expecting the Minister will answer all your points. It is only supplementary. On your supplementaries, he can answer. You are interested to make a speech. Minister garu, please.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఛైర్మన్ సార్, తుంగభద్ర ప్రాజెక్టు Inter-state Multi-purpose Project. గౌరవ సభ్యులు లేవనెత్తిన అంశం ఎల్ఎల్సీ కాలువకు సంబంధించిన అంశం. ఈ కాలువ 250.58 కిలోమీటర్ల వరకు కర్ణాటక బోర్డరులో ఉంది. ఆ తరువాత దాదాపు 74 కిలోమీటర్లు మన రాష్ట్రంలో ఉండి చివరకు కర్నూలు బ్రాంచ్ కెనాల్గా మరో 49 కిలోమీటర్ల వరకు ఉంది. అంటే ఈ ప్రశ్న సాధారణంగా ఎల్ఎల్సీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన విషయంగా ఈ సమాధానం వచ్చింది. కానీ తుంగభద్ర బోర్డు పరిధిలో ఉన్న కర్ణాటక ప్రాంతంలోని పనుల గురించి ఇక్కడ గౌరవ సభ్యులు చెప్పడమే కాకుండా పత్రికల్లో కూడా 29.12.2009 తేదీన మరియు 17.02.2010 తేదీన కూడా వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో వాస్తవాలు తెలుసుకున్న తరువాత వెంటనే మన రాష్ట్ర ప్రభుత్వం తరఫున తుంగభద్ర బోర్డులో ఉన్న ENC గారు తుంగభద్ర బోర్డుకి లేఖలు రాసి ఎంక్వైరీ చేయమని చెప్పారు. ఈ వర్క్స్ ఏవైతే మా దృష్టికి వచ్చాయో అవన్నీ కూడా గతంలో 1999 సంవత్సరంలో బోర్డు మీటింగులో తీసుకున్న నిర్ణయాల మేరకు, అంటే తక్కువ స్థాయిలో ఉన్న అధికారులు ఆ నియమ నిబంధనలకు అనుగుణంగా ఇవ్వట్లేదనే విషయం గురించి వచ్చే బోర్డు సమావేశంలో నిర్ణయించి తగిన చర్యలు తీసుకునే విధంగా ప్రతిపాదన, ఎంక్వైరీ, మన రాష్ట్ర ప్రభుత్వం తరఫున అభ్యంతరం కూడా తుంగభద్ర బోర్డుకి తెలిపాము. వచ్చే మాసంలో తుంగభద్ర బోర్డు మీటింగు ఉంటుంది కాబట్టి ఈ విషయంలో పై అంశాలన్నీ చర్చించి అవి పునరావృతం కాకుండా చేసే దిశగా తుంగభద్ర బోర్డు నిర్ణయం తీసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందనే విషయాన్ని గౌరవ సభ్యులకు మొదటి మాటగా చెబుతున్నాను.

రెండవ విషయం, ఇందులో ఎస్ఈ 13 శాతం రికవరీ అని చెప్పారని అన్నారు. ఇది తుంగభద్ర బోర్డు పరిధిలో ఉన్న విషయం. రాష్ట్ర ప్రభుత్వానికి తెలిసినంత వరకు 30 శాతం మేరకు నిధులు చెల్లించకుండా పూర్తి విచారణ జరిగే వరకు నిలుపుదల చేయమని ఒక ఆర్డర్ ఇచ్చినట్లుగా మన దగ్గర కూడా ఉంది. 13 శాతమే కాదూ 30 శాతం వరకు కూడా నిధుల చెల్లింపు విషయంలో తుంగభద్ర బోర్డు నిర్ణయం తీసుకొంది. అదే విధంగా వాటర్ ఎలకేషన్లో గౌరవ సభ్యురాలు తెలియచేసినట్లుగా దాదాపు లక్షా యాభై వేల ఎకరాల పై చిలుకు

ఆయకట్టుకు నీరు ఇవ్వాల్సిన నేపథ్యంలో గత కొన్ని సంవత్సరాలుగా ఈ నీరు అందక పోవడం వలన కర్ణాటక రాష్ట్రం ఎక్కువ నీరు వాడుకోవడం వలన ప్రతి సంవత్సరం తక్కువ ఆయకట్టుకు వస్తున్న నేపథ్యంలో (ఖరీఫ్ గానీ, రబీ గానీ) దాన్ని స్టెబిలైజేషన్ గురించి గురు రాఘవేంద్ర ప్రాజెక్టు కూడా తీసుకోవడం జరిగింది. ఇందులో 3 ఎత్తిపోతల పథకాల ద్వారా నీరు ఇప్పటికే సరఫరా చేయబడుతున్నది. మిగతా రెండు కూడా ఈ సంవత్సరం పూర్తి చేయాలనే సంకల్పంతో ఉన్నాము. దాదాపు 37500 ఎకరాలకు నీరు ఇచ్చే విధంగా ఎత్తిపోతల పథకాన్ని కర్నూలు జిల్లాలో గురు రాఘవేంద్ర ప్రాజెక్టు చేపట్టిన విషయాన్ని కూడా మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఇది పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం తరపున తుంగభద్ర బోర్డులో ఉన్న అధికార్లకు, తుంగభద్ర బోర్డుకి విధి, విధానాలు నిర్ణయించడంలో తప్పనిసరిగా మరొకసారి పునరావృతం కాకుండా ఉండే విధంగా చూస్తాము.

మిస్టర్ ఛైర్మన్ : మన అజమాయిషీ లేదనే విషయం గురించి సభ్యులు అడిగారు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఇది తుంగభద్ర బోర్డు అజమాయిషీలో ఉంది. మన అజమాయిషీలో లేని పని. అంత మాత్రం చేత ప్రభుత్వం ఊరుకుంటుందని కాదు. మూడు మాసాల నుంచి ఆరు మాసాల వరకు ఒక్కొక్కసారి బోర్డు మీటింగు జరుగుతుంది. మనం బోర్డు మీటింగు కావాలని లేఖ రాసాము. బోర్డు మీటింగులో ఈ విషయాలన్నీ entrustment of works as well as monetoring of the works గురించి చర్చించడానికి బోర్డు మీటింగు కావాలని రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేసింది. ఏప్రిల్ మొదటి వారంలో మీటింగు జరిగే అవకాశం ఉంది. కాబట్టి దీని మీద పూర్తిగా ఎంక్వైరీ చేయించి అటువంటివి పునరావృతం కాకుండా అజమాయిషీ ఉండే విధంగా తుంగభద్ర బోర్డుకి, కేంద్రజల వనరుల శాఖ మంత్రిత్వ శాఖకు కూడా ఈ విషయం తెలియచేస్తాను.

మిస్టర్ ఛైర్మన్ : ఆయకట్టు విస్తీర్ణం జరుగలేదని సభ్యులు అడిగారు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఆయకట్టుకు సంబంధించి గత కొన్ని సంవత్సరాలుగా తగ్గుతున్న నేపథ్యంలో, నీరు వృథాగా పోతున్న నేపథ్యంలో, దీనికి అనుకూలంగా గురురాఘవేంద్ర తోపాటు, పులి కనుమ ప్రాజెక్టు కూడా ప్రారంభించిన సంగతి గౌరవ సభ్యులకు తెలుసు. ఇది వెంటనే పూర్తి చేసే విధంగా చివరి ఆయకట్టుకు, అదనపు ఆయకట్టుకు ఇన్ని సంవత్సరాలుగా నీరు అందని ఆయకట్టును ఆదుకోవడానికే ఈ రెండు ప్రాజెక్టులు చేపట్టిన విషయం చెబుతున్నాను. గురు రాఘవేంద్ర ప్రాజెక్టులో ఇప్పటికే మూడు లిఫ్టుల ద్వారా ఆయకట్టుకు ఇస్తున్న విషయాన్ని కూడా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

(శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డి చే అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : వెంకట శివారెడ్డి గారూ, మీరు ఒకటి, రెండు విషయాల గురించి మాత్రమే అడగాలి. మరలా ఉపన్యాసం ఇస్తామంటే ఎట్లా? శివా రెడ్డి గారూ, please put your question.

శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డి : ఒక్క నిమిషం సార్. అనధికార ఆయకట్టు ఎక్కువ ఉన్న విషయాన్ని మంత్రి గారు ఒప్పుకొన్నారు. అందరూ ఒప్పుకొన్నారు. దాన్ని అరికట్టడానికి చర్యలు తీసుకోకపోతే మనం కట్టే రెండు ప్రాజెక్టులు కూడా వృథా అవుతాయి. అనధికార ఆయకట్టు 30 శాతం ఎక్కువయింది. అది క్లియర్‌గా

మంత్రి గారి దృష్టికి కూడా వచ్చింది. కాబట్టి తుంగభద్ర బోర్డు మీటింగు జరిగేటప్పుడు మంత్రి గారు అనధికార ఆయకట్టును ఆపగలిగితే తప్పు పని జరుగదు. కాంట్రాక్టుల కోసం డ్యాములు కడుతున్నారు.

శ్రీమతి మసాల పద్మజ : ఎల్ఎల్సీ ద్వారా 650 క్యూసెక్కుల వాటరు రావాలి. కానీ 420 క్యూసెక్కులు మాత్రమే వస్తున్నది. ఇప్పుడు మన రాష్ట్రానికి రావలసిన వాటా రావడానికి మంత్రి గారు ఏమి చర్యలు తీసుకొంటున్నారో చెప్పాలి. అలాగే జల చౌర్యాన్ని అరికట్టడానికి కూడా ఏమి చర్యలు తీసుకొంటున్నారో చెప్పాలి. టెండర్లు జరుగుతన్నాయి. పనులు కూడా ఏప్రిల్ నెలలో మొదలవుతాయి. ఇలాంటి అవకతవకలు జరుగకుండా పటిష్టమైన ఏర్పాట్లు తీసుకొని సీసీ లైనింగ్లు గానీ అన్నీ బాగా జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : ఈ విషయాలన్నీ తుంగభద్ర బోర్డు మీటింగులో చర్చించడమే కాకుండా అజమాయిషీ మీద ప్రత్యేక శ్రద్ధ కనబరచడానికి, విధి, విధానాలు రూపొందించడానికి అవసరమైన మార్పులు చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే తుంగభద్ర బోర్డుని డిమాండ్ చేయడం జరిగింది. సభ్యులన్నట్లుగా తగ్గుతున్న ఆయకట్టును దృష్టిలో పెట్టుకొని ఈ ప్రాజెక్టులు చేపట్టాము. ఈ రెండు ప్రాజెక్టులకు నీరు తుంగభద్ర నది నుంచి వస్తున్న నేపథ్యంలో ఇది ఎల్ఎల్సీ కెనాల్ నుంచి లిఫ్టు చేసే వాటర్ కాదు కాబట్టి ఆ సమస్య ఉత్పన్నం కాదని గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

## <u>ప్రయివేటు బస్సులను నడుపుట</u>

ప్రశ్న నెం. 138 (4047)

శ్రీ యల్లారెడ్డిగారి శివరామి రెడ్డి,

గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) రాష్ట్రంలో హైదరాబాదు నుండి ఇతర ప్రాంతాలకు, ఇతర ప్రాంతాల నుండి హైదరాబాదుకు ప్రైవేటు బస్సుల ప్రవేశం పై ఏవేని ఆంక్షలు ఉన్నాయా ;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి ;

ఇ) విధించిన ఆంక్షలను ఉల్లంఘిస్తున్న ప్రైవేటు బస్సు ఆపరేటర్లపై తీసుకుంటున్న చర్య ఏమిటి ;

ఈ) అనేక ప్రైవేటు ట్రావెల్ ఏజెన్సీలు వారికి ఇష్టమైనపుడెల్లను, ఎప్పుడైనను హైదరాబాదు నుండి అనేక దూర ప్రాంతాలకు, దూర ప్రాంతాల నుండి హైదరాబాదుకు బస్సులను నడుపుతున్న విషయం వాస్తవమేనా ;

ఉ) అయితే, ఆ ట్రావెల్ ఏజెన్సీలపై తీసుకున్న చర్య ఏమిటి?

రవాణాశాఖ మంత్రి (శ్రీ శత్రుచర్ల విజయరామ రాజు) :

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఈ) మోటారు వాహనాల చట్టంలోని నిబంధనల ప్రకారం ప్రయివేటు ట్రావెల్ ఏజెన్సీలకు కాంట్రాక్టు క్యారేజి పర్మిట్లను గ్రాంటు చేయడమయింది. అట్టి బస్సులను పర్మిటు ప్రకారం నడపవచ్చును.

ఉ) అట్టి బస్సులు పర్మిట్లను ఉల్లంఘించి నడుస్తున్నాయని దృష్టికి వచ్చినప్పుడు కేసులను నమోదు చేయడమయింది.

శ్రీ వై . శివరామి రెడ్డి : అధ్యక్షా, (ఏ) ప్రశ్నకు సమాధానం లేదండీ అని చెబుతున్నారు. కానీ ట్రాన్స్ పోర్టు డిపార్టుమెంటు ఉత్తర్వుల్లో రాత్రి 10 గంటల నుంచి ఉదయం 8 గంటల లోపలే సిటీలోకి రావాలని ఆంక్ష లున్నాయి. కానీ మంత్రి గారు అదేమీ లేదని చెబుతున్నారు.

మిస్టర్ ఛైర్మన్ : మంత్రి గారు ఆంక్షలు లేవన్నారు.

శ్రీ వై. శివరామి రెడ్డి : ఆంక్షల గురించే అధ్యక్షా, రాత్రి 10 గంటల నుంచి పొద్దున 8 గంటల లోపలే రావాలని ఆంక్షలు ఉన్నాయి. కానీ అవి లేవని చెబుతున్నారు. అలాగే కొన్ని ప్రైవేటు వాహనాలు...కేశినేని ట్రావెల్స్ గానీ, కాళేశ్వరి గానీ, ఎస్‌విఆర్ ట్రాన్స్‌పోర్టర్ల బస్సులు ఎప్పుడంటే అప్పుడు వస్తున్నాయి. వాటికి మాత్రం ఫైన్ వేయడం లేదు. మిగిలిన చిన్న, చిన్న ట్రావెలర్లకు మాత్రం ఫైన్ వేస్తున్నారు. అలాగే ఒకే నెంబరు మీద రెండు బస్సులు నడుపుతున్నారని కూడా మా దృష్టికి వచ్చింది. దయచేసి వీటి మీద ఏవైన చర్యలు తీసుకొంటున్నారా? లేదా? దూర ప్రాంతానికి వెళ్లే బస్సులు ఉదాహరణకు బెంగుళూరుకు గానీ, పూనాకు గానీ వెళ్లే బస్సులు కూడా రాత్రి పది గంటల తరువాతే ప్రయాణం చేయాలంటే ఇబ్బంది కాబట్టి వాటికి రాత్రి ఎనిమిది గంటల నుంచే వెళ్లేలా అనుమతి ఇస్తే బాగుంటుందని తెలియచేస్తున్నాను.

ఉ. 11.10

శ్రీ శత్రుచర్ల విజయరామరాజు : సార్, గౌరవ సభ్యులు చెప్పింది వాస్తవం. ఉదయం 8 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు సిటీలోకి బస్సులకు ఎంట్రీ లేదు. కానీ ఏమిటంటే, ఓన్లీ ట్రాన్స్‌పోర్టు డిపార్టుమెంటే ఇది చేస్తుంది. పగలు అయితే పోలీసు డిపార్టుమెంటు చేస్తుంది కాబట్టి, పోలీసు డిపార్టుమెంటు వాళ్లు వాళ్ల మీద కేసులు పెట్టడం, చలానాలు కట్టించడం ఇవన్నీ చేస్తున్నారు ఇది కరెక్టు. తరువాత, ఒకే నంబరుతో రెండేసి బస్సులు నడుస్తున్నాయని మీరు చెప్పినట్లు వుంది. అది అవాస్తవం. ఎందుకంటే గత రెండు సంవత్సరాల నుండి మేము ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను చాలా స్ట్రిక్ట్‌గా ఇంప్లిమెంట్ చేస్తున్నాము. 2009-2010 సంవత్సరానికి ఎన్‌ఫోర్స్‌మెంట్ ద్వారా రూ. 230 కోట్లు వసూలు చేయడం జరిగింది. అందుచేత మీకు ఇటువంటి అపోహలేమీ వద్దు. ఒకవేళ అటువంటివేమైనా వుంటే మా దృష్టికి తీసుకువస్తే, మొత్తం ఏజెన్సీనే మేము క్లోజ్ చేసేస్తాము.

## ఆందోళనలు, బంద్ కారణంగా ఆర్థిక సంక్షోభం

ప్రశ్న నెం.139 (3995)

సర్వశ్రీ దాడి వీరభద్రరావు, శ్రీ నిమ్మకాయల చిన రాజప్ప (తూర్పుగోదావరి), శ్రీ జూపూడి ప్రభాకరరావు,

గౌరవనీయ ముఖ్యమంత్రి గారు దయచేసి క్రింది వివరములు తెలుపగరు.

(అ) ఆందోళనలు, బంద్‌ల కారణంగా ఆదాయం రూ. 4,500 కోట్ల మేరకు పడిపోయినందున రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్న విషయం వాస్తవమేనా;

(ఆ) 2008-09, 2009-10 ఆర్థిక సంవత్సరాలలో బడ్జెటులో కేటాయింపు లేకుండా చేసిన వ్యయం ఎంత ;

(ఇ) అంశాల వారీగా ఆ వివరములేవి; రాష్ట్ర ఆర్థిక వనరుల మొత్తం లోటుపై ఆ ప్రభావం ఎలా ఉంటుంది;

(ఈ) ఆర్థిక సంక్షోభం నుండి బయట పడటానికి తీసుకుంటున్న చర్యలేవి?

ముఖ్యమంత్రి గారి తరపున దేవాదాయ, దర్మాదాయ శాఖమంత్రి (శ్రీ గాదె వెంకటరెడ్డి):

(అ) ఆర్యా! ఇది నిజం కాదు!

(ఆ) 2008-09 ఆర్థిక సంవత్సరంలో అందిన సమాచారం మేరకు బడ్జెటేతర వ్యయం 7,660.48 కోట్ల రూపాయలు. 2009-10 ఆర్థిక సంవత్సరం ఇంకా కొనసాగుతున్నందున ఇప్పుడే వ్యయం సమాచారం అందించడం సాధ్యం కాదు.

(ఇ) సంబంధిత శాఖలు అందించిన సమాచారం ప్రకారం 2008-09 సంవత్సరంలో వ్యయం చేసిన ఖర్చు వివరాల నివేదిక సభా సమక్షముందుంచబడినది.

బడ్జెటేతర వ్యయానికి సంబంధించిన నిధులు ప్రత్యక్షంగా ఆయా కార్యక్రమాల అమలు సంస్థలకు అందుతాయి. కాబట్టి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై వాటి ప్రభావం ఉండదు.

(ఈ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ప్రశ్న నెం.**139** **(3995)** ఇ) ప్రశ్నకు సమాధానం

139

## అనుబంధం

| డిపార్టుమెంటు | (రూపాయలు కోట్లలో) 2008-09 సంవత్సరంలో వ్యయం |
|---|---|
| పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ | 55.62 |
| గిరిజన సంక్షేమ శాఖ | 21.21 |
| వైద్య మరియు ఆరోగ్య శాఖ | 80.38 |
| యువజన, పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ | 16.99 |
| సాంఘిక సంక్షేమ శాఖ | 17.16 |
| మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ | 43.27 |
| కార్మిక మరియు ఉపాధి శాఖ | 143.36 |
| మహిళా, శిశు సంక్షేమ శాఖ | 1.05 |
| ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ మరియు కమ్యూనికేషన్లు శాఖ | 19.30 |
| సాధారణ పరిపాలన శాఖ | 25.96 |
| గ్రామీణ నీటి సరఫరా శాఖ | 153.44 |
| విద్యుత్తు శాఖ | 411.56 |
| వ్యవసాయశాఖ | 282.14 |
| ప్రణాళిక శాఖ | 1278.70 |
| విద్యాశాఖ | 720.03 |
| రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖ | 214.25 |
| గ్రామీణాభివృద్ధి శాఖ | 3482.60 |
| గృహ నిర్మాణ శాఖ | 693.46 |
| **మొత్తము** | **7660.48** |

**కె. రోశయ్య**

**ముఖ్యమంత్రి**

---

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఏదైనా రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగాలేవు అనేటువంటి ప్రకటనలు ఎక్కడైనా అధికారులు గాని, మంత్రి గారు గాని, ముఖ్యమంత్రి గారు గాని ఇచ్చినప్పుడు రాష్ట్రంలో అందరూ కూడా ఆందోళన చెందడమనేటువంటిది సహజం. మేము కూడా అందులో భాగం పంచుకోవాల్సినటువంటి

అవసరముంది కాబట్టి, ఆందోళన చెంది ఈ క్వశ్చన్ వేయడం జరిగింది. ఆందోళన సందర్భంగా కూడా. కాంగ్రెస్ పార్టీ 125 వ జన్మదిన వార్షికోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి గారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఎందుకంటే ఈ బంద్‌లూ, వీటి వల్ల సుమారుగా రు. 4 వేల కోట్లు నష్టం వచ్చింది. ప్రతిరోజూ కూడా రోజుకు వంద కోట్ల రూపాయల నష్టం వచ్చేటువంటి పరిస్థితులున్నాయి. దీనిని అవాయిడ్ చెయ్యాలనేటువంటి విజ్ఞప్తి కూడా వారు చేయడం జరిగింది. తరువాత మీరిప్పుడిచ్చిన సమాధానంలో మాత్రం అటువంటిదేమీ లేదనిచెప్పి సమాధానం చెప్పడం జరిగింది. అయితే ఆర్థిక పరిస్థితులు చూసినట్లైతే, 2008-2009 సంవత్సరానికి గాను మనకు లక్ష కోట్ల రూపాయల బడ్జెట్ పెట్టారు గాని, ఎనభై అయిదు వేల కోట్ల రూపాయలు మాత్రమే అందులో ఖర్చుపెట్టినట్లుగా దాఖలాలు వున్నాయి. అంటే పదిహేను వేల కోట్ల రూపాయలు అందులో ఖర్చుపెట్టలేదు. అంటే నిధులు లేక ఖర్చుపెట్టలేదనేటువంటిది చాలా స్పష్టంగా అర్థమవుతుంది. అందులో -15,000/- crore rupees. నెక్స్ట్ ఇయర్‌లో మళ్లా అదనంగా లక్షా మూడు వేల కోట్ల రూపాయలు చేర్చారు. అంటే ఒరిజినల్ బడ్జెట్‌ను రీచ్ అవ్వాలంటే టోటల్‌గా పద్దెనిమిది వేల కోట్ల రూపాయలను recoup చేయాల్సిన అవసరముంది. ఆవిధంగా చెయ్యడానికి ఏవిధమైనటువంటి చర్యలు తీసుకుంటున్నారన్నది మాకు సందేహంగా వుంది సార్.

తరువాత ఇప్పటికే అనేకరకాలైనటువంటి.. ఈ off budget expenditure కి సంబంధించి, గతంలో 8 to 9 % వరకు off budget expenditure చేయడం జరిగింది. ఇది కొంచెం ఎక్కువ మోతాదులోనే మనకు కనిపిస్తుంది. ఈ off budget expenditureని తగ్గించడానికి తగినటువంటి చర్యలు తీసుకుంటారా? మూడవది, ఈ మార్కెట్ బారోయింగ్స్, రుణాలు ఏవైతే వున్నాయో ఇవన్నీ క్రిందటి సంవత్సరం రమారమి రూ. 8,600 కోట్లు మార్కెట్ రుణాలను, రూ.1400 కోట్లు బాండ్స్ ద్వారాగా కూడా సుమారుగా పదివేల కోట్ల రుణాలు అదనంగా వసూలు చేసినట్లుగా కూడా వచ్చింది. ఈ విధంగా చూసినట్లైతే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగానే వున్నట్లు మనకు కనిపిస్తుంది. కానీ ప్రభుత్వాన్ని నేను కోరేదేమంటే ఆర్థిక పరిస్థితి ఈ రకంగా వుంది అనేటువంటిది స్పష్టంగా చెప్పడానికి ఏమన్నా సుముఖంగా వుందా? ఆర్థిక పరిస్థితి ఈ రకంగా వుంది కాబట్టి ఏదన్నా వైట్ పేపర్ పబ్లిష్ చేసే ఆలోచన వుందా? ఎందుకంటే ఇది బడ్జెట్ సెషన్ కాబట్టి we will share the entire responsibility. మొత్తం మెంబర్స్ అనండి, ప్రజలనండీ రాష్ట్రం తాలూకు ఆర్థిక పరిస్థితుల్లో ప్రభుత్వమేమన్నా ఇబ్బందులుపడే పరిస్థితులువస్తే వాటిలో ప్రజలూ, మేము కూడా భాగస్వాములయ్యేటువంటి రీతిలో నిజాలు చెప్పేటువంటి పరిస్థితిలో ఏమన్నా వైట్ పేపర్ పబ్లిష్ చేస్తారా?

శ్రీ గాదె వెంకటరెడ్డిః అధ్యక్షా, రాష్ట్రంలో ఆదాయానికి సంబంధించినంతవరకు, రిసీట్స్‌కు సంబంధించినంత వరకు కొంత ఆదాయం తగ్గిన మాట వాస్తవం. ఎందుకు తగ్గిందనే విషయం మనం ఆలోచించినప్పుడు గ్లోబల్ ఫైనాన్షియల్ రిసెషన్ అనేది ఒకటుంది. రాష్ట్రంలో డ్రౌట్ కండీషన్స్ వున్నాయి, ఫ్లడ్స్ కూడా వచ్చాయి. ఈ మూడు కారణాల వల్ల గ్లోబల్ రిసెషన్‌వల్ల ఆదాయం తగ్గిందనే విషయం వాస్తవం అని మనవిచేస్తున్నాను. రెండవది ఏమన్నారంటే – మేము కూడా సహకారం చేస్తామని అన్నారు సంతోషమే. కానీ, ఆదాయాలు పెంచేదానికి ఎప్పుడైనా, ఏదైనా మేం చర్యలు తీసుకుంటే – వెంటనే పన్నులు పెంచారు, పన్నులు వేసారనే పద్ధతుల్లో మాట్లాడటమనేది ఎంతవరకు సమంజసమనే విషయం కూడా మనవి చేస్తున్నాను. 2008-2009 సంవత్సరానికి సంబంధించినంత వరకు, కొంతవరకు ఖర్చు, ఆదాయం బడ్జెట్ ఎస్టిమేట్స్ కంటే ఖర్చులు చూపించడం తక్కువనే మాట వాస్తవం, దాన్ని ఎవరూ కాదనేదిలేదు. 2009-2010 సంవత్సరానికి సంబంధించినంత వరకు ఇంకా ఆదాయవ్యయాలకు సంబంధించిన లెక్కలన్నీ తయారవుతున్నాయనే విషయాన్ని మనవిచేస్తున్నాను. మూడవది, ఈ off budget expenditure పాయింట్ మీరు

ఆలోచించినప్పుడు, these are the directly given grants by the Government of India. డైరెక్ట్‌గా ఇచ్చేది ట్యాక్సెస్ కాకుండా, వేరే ఇష్యూ కాకుండా off budget అంటే directly the amount should come from the concerned departments. రెండవదేమంటే, కొన్ని స్టేట్ షేర్స్ వున్నాయి, కొన్ని సెంట్రల్ షేర్స్ వున్నాయి. కాబట్టి, ఈ off budget expenditure కి వచ్చేటప్పటికి మరి ఖర్చులూ, ఆ వ్యవహారమంతా అలోచిస్తే సక్రమంగా వుందనే విషయం మీరందరికీ కూడా మనవి చేస్తున్నాను. కనుక, ఈ విషయంలో మీరు ఆలోచించవలసిన అవసరం లేదు. రిసోర్సెస్ ఏవిధంగా డెవలప్ చేసుకోవాలనే పాయింట్ వచ్చినప్పుడు, స్టేట్‌ను ఏవిధంగా డెవలప్ చేయాలి? కమర్షియల్ ట్యాక్సెస్ వున్నాయనుకోండి. కమర్షియల్ ట్యాక్సెస్‌లో అనుకున్న ఎస్టిమేటెడ్ బడ్జెట్ రాలేదు. వస్తుంది అనుకున్నాం. అట్లాగే రెవిన్యూ రిసీట్స్‌కి సంబంధించి అన్ని రకాల మోటార్ వెహికల్ ట్యాక్సెస్ దగ్గర నుంచి లేకపోతే రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్‌కు సంబంధించి కానివ్వండి, లేకపోతే, మైన్స్‌కు సంబంధించిన విషయాలు కానివ్వండి, ఎక్సైజ్‌కు సంబంధించిన విషయాలు కానివ్వండి. ఈ విషయాలన్నీ కూడా దృష్టిలో పెట్టుకుని ఆదాయాలన్నీ సక్రమంగా వసూలు చేసేదానికి, ట్యాక్సెస్ సక్రమంగా వసూలుచేసే దానికి మేము బాగా ప్రయత్నం చేస్తున్నాం. దీని విషయంలో అనుమానపడాల్సిన అవసరం లేదు. కానీ, ఒక్క విషయం. ఏవిధంగా ఆదాయం పెంచుకోవాలనే విషయంలో మేమూ కోపరేట్ చేస్తామంటున్నారు. దాని విషయం ఇందాక చెప్పినప్పుడు నేను మనవిచేసాను. మొన్న వ్యాట్‌కు సంబంధించి 12 నుంచి 14.5 % వరకు ట్యాక్స్ వేస్తే, బాగా యాజిటేట్ చేస్తున్నారని మీరందరూ కూడా మాట్లాడటం జరిగిందనే మాట మనవిచేస్తున్నాను. అందుకని మీ సలహాలు కూడా తీసుకుంటాం. ఏవిధంగా ఆదాయాలు పెంచాలో చెప్పండి. దానికి తగినటువంటి చర్యలు కూడా ఈ ప్రభుత్వం తీసుకుంటుంద నే మాట మీకు మనవి చేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, మంత్రి గారు చెప్పారు. ఇందులో ఏమిటంటే, ఒకటి పన్నులు పెంచడం ద్వారా కూడా చేయడం జరుగుతుంది, దానిలో కూడా సహకరించాలని కోరుతున్నామని వారు చెప్పడం జరిగింది. సార్, ఇప్పుడూ మిస్‌యూజ్ ఆఫ్ ఫండ్స్ అనేది చాలా ఇంపార్టెంట్. అసలు ఎంత కేటాయిస్తున్నారనేది వస్తే, దాంట్లో ఎంత మిస్‌యూజ్ అవుతుందనేదానికి అన్ని డిపార్టుమెంట్లకు సంబంధించిన విజిలెన్స్ రిపోర్ట్సు సబ్మిట్ చేశారు. ఇరిగేషన్ కానివ్వండి, పంచాయతీరాజ్ కానివ్వండి, మైన్స్ కానివ్వండి వీటిలో విజిలెన్స్ రిపోర్ట్సు అనేవి, ఇంకా ఇతర డిపార్టుమెంట్స్‌లో కూడా ఎంత మిస్ యూజ్ అవుతుందనేది చెప్పడం జరిగింది. ఆ విజిలెన్స్ రిపోర్ట్సు అన్నింటి మీద ఎంతవరకు యాక్షన్ తీసుకున్నారు? వాటి మీద చర్యలు తీసుకోవడంలో మళ్లీ పొలిటికల్ ఇన్‌ఫ్లుయెన్స్ ఉపయోగించడం వల్ల వాటి మీద చర్యలు తీసుకోవడం జరగలేదు. అలాగే, ఏసీబీ రిపోర్ట్సు కూడా వున్నాయి. ఏసీబీ రిపోర్ట్సు అన్నీ కూడా పక్కన పెట్టేస్తున్నారు. పొలిటికల్ ఇన్‌ఫ్లుయెన్స్ వల్ల వాటి మీద చర్యలు తీసుకునే పరిస్థితులు కనపడటం లేదు. కాబట్టి, ఈ ఫండ్స్ మిస్‌యూజ్ మీద మీరు తగినటువంటి చర్యలు తీసుకున్నట్లైతే, తప్పనిసరిగా ఈ ప్రిఫరెన్స్ అనేది తగ్గుతుంది. దాన్ని ఎంతసేపూ పెంచాలి, పెంచాలి అనే దానికంటే, వున్న దాన్ని ఏ రకంగా సంతృప్తికరంగా మనం ఖర్చుబెడుతున్నాము అన్నటువంటి దాని మీద ప్రభుత్వం దృష్టిపెడుతుందా? అనేది ఒకటి. ఇంకా మనకు రావలసినటువంటిది కూడా.. రేపు రాబోయే off budget లో మనం ఇంకా చేయాల్సింది వుంది. ఎందుకంటే సీఎం గారు కూడా మొన్న చెప్పారు. రైల్వే డిపార్టుమెంట్‌కు కూడా మనం కట్టాల్సిన షేర్ కట్టడానికి ప్రయత్నం చేస్తాము, ఇందులో మనకు off budget లో పెట్టాల్సిన అవసరమేర్పడుతుందని కూడా చెప్పడం జరిగింది. కాబట్టి, ఇవన్నీ బిల్స్ ఇవ్వాల్సిన అవసరముంది. అనేక రకాలైనటువంటి ఇతర డిపార్టుమెంట్లకు సంబంధించిన బిల్స్ డ్యూ వున్నాయి. వీటన్నింటిని చేయడానికి మేమూ షేర్ చేస్తాము. టైం లేదు కాబట్టి, ఎక్కువ సేపు దీన్ని డిస్కస్ చేయలేము.

ఉ. 11.20

సభ్యుల తాలూకు డెసిషన్ కావాలని అనుకుంటే We will share our views and experiences. స్టాండింగ్‌కమిటీలను కానిస్టిట్యూట్ చేసే విధానాన్ని ముఖ్యమంత్రిగారు ప్రవేశపెడితే బాగుంటుంది . 1987 లో నేను ఎంఎల్‌ఏగా ఉన్నాను . ఎన్‌టిఆర్‌గారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ఫైనాన్స్ కమిటీ ఉండేది . తరువాత ఫైనాన్స్ కమిటి కొనసాగించారు . స్టాండింగ్ కమిటీలతో పాటు కన్సల్టేటివ్ కమిటీలు కూడా ఉండేవి. పార్లమెంటులో కూడా వాటిని అమలుచేస్తున్నారు . అటువంటి డెసిషన్ మనం కూడా తీసుకుంటే, డిపార్ట్‌మెంట్ వారీగా చేస్తే, అన్నిపార్టీలు ప్రభుత్వానికి సూచనలు ఇచ్చేదానికి అవకాశం ఉంటుంది కాబట్టి అటువంటి చర్యలు తీసుకుంటారా అని ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను .

శ్రీ జూపూడి ప్రభాకర రావు : అధ్యక్షా, బంద్‌ల కారణంగా ఆర్‌టిసికి రు . 4500 కోట్లు నష్టం వచ్చిందని పేపర్లలో వచ్చింది . కొన్ని సందర్భాలలో ముఖ్యమంత్రిగారు బంద్‌ల వలన నష్టపోతున్నామని చెప్పడం జరిగింది . అలాంటి బంద్‌లు వచ్చినపుడు ఆర్‌టిసి ఎఫెక్ట్ కాకుండా మనం ఏమన్నా మెసేజ్ రాష్ట్రప్రజలకు పంపగలుగుతామా ? అలాంటిది పంపగలిగితే, ఫ్యూచర్‌లో బంద్‌లు ఉన్నా బస్సులు నడుస్తాయి, ప్రయాణానికి ఇబ్బంది లేకుండా ఉంటుందనే విషయం ప్రజలకు ఈ సభద్వారా తెలియజేయాలని కోరుతున్నాను .

శ్రీ గాదె వెంకట రెడ్డి : అధ్యక్షా, గౌరవనీయులు వీరభద్ర రావుగారు, మాట్లాడుతూ, మిస్‌యూజ్ చేసిన సొమ్ముకు సంబంధించి వచ్చిన విజిలెన్స్ కమీషన్ రిపోర్టు ఆధారంగా ఎటువంటి చర్యలు తీసుకుంటారు అని అడిగారు . మిస్‌యూజ్ చేస్తున్నారు, మిస్‌అప్రొప్రియేషన్ చేస్తున్నారు అని ఖచ్చితంగా నిర్ధారణ అయినప్పుడు ప్రభుత్వం ఖచ్చితంగా కఠినమైన చర్యలు దానికి కారకులైన వారిపై తీసుకుంటుంది . రెండవది, ప్రభాకర రావుగారు ఆర్‌టిసి నష్టం గురించి మాట్లాడుతూ ఎటువంటి చర్యలు తీసుకుంటారు అని అడిగారు . దానిపైన నాకు తెలిసి క్యాబినెట్‌లో ఒక నిర్ణయం తీసుకున్నారు . దానికి బాధ్యులైన వారినుండి డబ్బు వసూలుచేసి, పెనాల్టీ వేసి వసూలుచేసే పద్ధతి చేయాలని ప్రభుత్వదృష్టిలో ఉందని మనవిచేస్తున్నాను . స్టాండింగ్ కమిటీలకు సంబంధించి 1994-99 లో స్టాండింగ్ కమిటీలు ఉన్నదానికి రూల్స్ మార్చారు అనే పాయింట్‌మీద కమిటీ వేశారు . నేను కూడా అందులో సభ్యుడిగా ఉన్నాను . కలకత్తా, కేరళ, కర్ణాటక, ఢిల్లీ లాంటి అనేక ప్రాంతాలకు వెళ్లి అక్కడి పరిస్థితులను అవగాహన చేసుకుని చూచినపుడు బెంగాల్‌లో బాగానే పనిచేస్తున్నదని చెప్పారు . కేరళ, కర్ణాటకలలో మాత్రం మిస్‌యూజ్ అవుతోందనే అభిప్రాయం they are taking advantage of the situation. నాకు తెలిసి 1967-72 తరువాత when late Sri Brahmananda Reddy was the Chief Minister కన్సల్టేటివ్ కమిటీలు లేవని మనవిచేస్తున్నాను. ఎన్‌టిఆర్‌గారి టైంలో స్టాండింగ్ కమిటీలు వచ్చాయని అంటున్నారు. How far they have worked and are working. అనే విషయం పరిశీలించాల్సిన అవసరం ఉంది. Any how, we will take into consideration of the feelings of the Hon'ble Leader of the Opposition and we will explore the possibility of constitution of these Consultative / Standing Committees.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, పార్లమెంటులో ఇటువంటి కమిటీలు బాగా పనిచేస్తుందని ఇందులో బడ్జెటు ప్రిపరేషన్ కు స్టాండింగ్ కమిటీ లో చాలా ప్రాధాన్యత తీసుకోవడం జరిగింది . వాళ్లే ఫైనలైజ్ చేసే పరిస్థితి ఉంది . అందరూ అందులో షేర్ చేసుకుంటున్నారు . సభ్యుల తాలూకు ఎఫిషియెన్సీ డౌట్ చేయకుండా పనిచేస్తారా లేదా అని ఇతర రాష్ట్రాల ప్రజలతో ఆంధ్రప్రదేశ్ ప్రజలను పోల్చవద్దు . మన శాసనసభ్యుల తాలూకు ఎఫిషియెన్సీ చూచి మనకున్న వాళ్లను నియమించేందుకు ముఖ్యమంత్రిగారు తగిన చర్యలు తీసుకోవాలి . సభ్యులపైన గౌరవం ఉంది కాబట్టి సరైన నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నాము .

డా. కె . రోశయ్య : అధ్యక్షా, ప్రశ్నలు సమాధానాలు పూర్తయ్యాయి . బేసిక్ ఇస్యూలు ఉన్నాయి కాబట్టి నేను ఇంటర్‌వీన్ కావడానికి ప్రయత్నం చేస్తున్నాను . మనం ఇంత ఆదాయం వస్తుందని అంచనా వేస్తే అంత రానపుడు ఆదాయం తగ్గిందనే మాట అంగీకరించక తప్పదు . క్రైసిస్‌కు దారితీస్తుంది అంటే, అది మేనేజ్‌మెంట్‌ను బట్టి ఆధారపడి ఉంటుంది . ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా ఆర్థిక క్రమశిక్షణమూలంగా రాష్ట్రంలో క్రైసిస్‌కు తావులేకుండా నిర్వహిస్తున్నాము . ఖర్చులు తగ్గించి, కంట్రోల్ చేసుకోవలసి వస్తుంది . అందరికీ తెలిసిన వాస్తవం, మన రాష్ట్రంలో గానీ, దేశంలో గానీ ఏ మారు మూలయినా, ఏ రాష్ట్రంలో నయినా, కొన్ని ప్రజా ఉద్యమాలు 1, 2 రోజులు జరిగితే దాని ఎఫెక్ట్ వేరు . కొన్ని వారాలపాటు, కొన్ని నెలలపాటు ఉద్యమాలు సాగినప్పుడు వాటి ప్రభావం అన్నిరంగాలపైన పడుతుంది . ఆర్థికరంగం , ఆదాయవనరులు చేకూర్చే విషయంలో దాని ప్రభావం తక్కువ కాదు . వీటికంటే ముందు ప్రపంచవ్యాప్తంగా వచ్చిన ఆర్థిసంక్షోభం ప్రభావం చాలా తీవ్రంగా ఉంది . భారతదేశం అత్యంత సమర్థుడైన ప్రధాని మన్‌మోహన్‌సింగ్‌గారు గానీ, ఆయనకు అన్నివిధాలుగా సలహాలు ఇచ్చే ఎకనామిస్ట్‌లను కలిగివుంది. అంతర్జాతీయంగా ఏర్పడిన ఆర్థిక సంక్షోభం నుండి భారతదేశం ఒడ్డునపడాలని అందరూ ప్రయత్నం చేశారు . వారు ప్రయత్నం చేసిన ప్రయత్నం తప్ప వారు సక్సెస్‌ఫుల్ కాలేదని అంగీకరించక తప్పలేదు . ప్రభావం కొంత పడింది . భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ అంతర్భాగం . దేశంపైన పడిన ప్రభావం మనపైన కూడా ఉంది . సంతోషించి, ఆనందించే విషయం క్రమ క్రమంగా డీపెన్ అయ్యే పరిస్థితి నింపాదిగా ఆగిపోయింది . ఆర్థికరంగం పునరుద్ధరించుకునేదానికి వాతావరణం ఆశాజనకంగా రెండు మూడు మాసాలనుండి కనిపిస్తోంది . రాబోయే రోజులలో మెరుగైన పరిస్థితులు వస్తాయనే ఆశ ఉంది . ఎక్స్‌పెండిచర్ విపరీతంగా పెరుగుతున్నది . హెడ్ ఆఫ్ ఎకౌంట్స్ తీసుకుంటే, ఎక్స్‌పెండిచర్ పెరిగినపుడు ఆదాయం పెరగాలి . ఆదాయం కొంతవరకు పెరిగేదానికి ఆస్కారం ఉంది . అందువలన సామాన్య ప్రజానీకానికి భారం కాని పరిస్థితిలో ఎక్కడయినా వనరులు ఉంటే వాటిని సమీకరించుకునే ప్రయత్నాలు ఇప్పుడు ప్రభుత్వం చేయాలి . చేస్తుంది కూడా. ప్రతిపక్ష నాయకులు వీరభద్ర రావుగారు మేమంతా సలహాలు ఇస్తామని చెప్పారు. వారికి , మొత్తం సభకు అందుకు కృతజ్ఞతలు చెబుతున్నాను . ఇలాంటి కన్‌స్ట్రక్టివ్ విధానం చాలా అవసరం . ఎన్నికలప్పుడు మీపార్టీ, మాపార్టీ గానీ, ఎన్నికలు అయిపోయిన తరువాత ఏర్పడే ప్రజా ప్రభుత్వాలు మనందరికీ సంబంధించినవి . ప్రభుత్వం అంటే, ముఖ్యమంత్రి, మంత్రులు అక్కడ కూర్చున్నారు కాబట్టి వాళ్లతో మనకు సంబంధం లేదని అటువైపు కూర్చున్నవారు అనుకోడానికి వీలులేదు . ప్రభుత్వం అనేది అందరికీ సంబంధించింది, ప్రజా ప్రభుత్వం . మన ప్రొసీజర్‌కు సంబంధించి వీరభద్ర రావుగారు స్టాండింగ్ కమిటీ చెప్పారు . పార్లమెంటులో బాగా చేస్తున్నదనే

మాట వాస్తవం . రాష్ట్రాలలో మనం ప్రయోగం చేసి పెద్ద సంతృప్తికరంగా లేదని వెనక్కు జరిగాము . కావాలంటే స్టడీ చేయండి . మీరే కాదు ఎవరన్నా కూడా నాలుగయిదు డిబేట్లు పెట్టి స్టడీ చేయండి . చట్టసభలలో ప్రతివిషయంపైన ఉత్సాహంగా అందరూ అభిప్రాయాలు వ్యక్తంచేయడానికి ప్రయత్నంచేస్తారు . డిపార్ట్‌మెంటల్‌గా స్టాండింగ్‌కమిటీలు వేస్తే ఆ ఎక్సర్‌సైజ్ అంతా సభలో జరగదు. స్టాండింగ్ కమిటీలే నిర్వహించి సభలో ప్రవేశపెడతాయి. ఆటోమ్యాటిక్‌గా చర్చ జరిగినట్లు భావిస్తారు . ఆ పద్ధతి పార్లమెంటులో దేశానికి మొత్తం సంబంధించి 547 మంది సభ్యులు కలిగినందున ఆ పద్ధతి అలవాటయిందని అంగీకరిస్తాను గానీ, మనవాళ్లు చాలామంది ఉదాహరణకు ఎడ్యుకేషన్‌పైన కమిటీ ఉంటే, పరిమితంగా ఎడ్యుకేషనలిస్ట్‌లే కాదు, కానివారు, మిగిలిన రం గాలలో ఆసక్తి కలిగిన వాళ్లు కొన్ని సూచనలు చెప్పే అవకాశం ఉండాలి . స్టాండింగ్ కమిటీలు వేసి, మన బడ్జెటు వ్యవహారాలు చూడడం అనే ప్రయత్నం చేసి మన గడియారం వెనక్కు తిప్పుకోము అని తెలియజేస్తున్నాను .

ఉ. 11.30

అందువల్ల ఇప్పుడున్న పద్ధతిలోనే మీ అందరికీ అవకాశం వుంటుంది. ఇక్కడ శాసన మండలిలో డిమాండ్ల మీద డిస్కషన్ వుండదు కాబట్టి ఎక్కువ అవకాశాలు రావు. కాని ఈ హౌజ్‌లో వున్న గౌరవనీయ సభ్యుల అభిప్రాయాలు కూడా సేకరించడానికి వీలుగా నంబరాఫ్ డిబేట్లు పెట్టుకుంటున్నాము. ఇస్యూ బేస్డ్‌గా డిబేట్లు పెట్టుకుని, మీ అందరి సలహాలూ తీసుకుంటున్నాము. శాసన సభలో సజావుగా డిస్కషన్స్ జరిగితే ప్రతి డిమాండు మీదా చర్చించడానికి, ఆ డిమాండును లోతుగా అధ్యయనం చేయడానికి అవకాశం వుంటుంది, అందరి అభిప్రాయాలు తెలుసుకోడానికి అవకాశం వుంటుంది. డిమాండ్ల మీద చర్చ రావాలని ఎంత ప్రయత్నం చేస్తున్నా, దురదృష్టవశాత్తు చర్చకు అవకాశం లేకుండా ఇతరత్రా విషయాలపై ఎక్కువగా సమయం అవుతోంది.

ఈ సభలో డిమాండ్లు లేవు అనే మాట కాకుండా, ఇస్యూస్‌ను తీసుకున్నపుడు మీ సలహాలు చెప్పండి, మీ అమూల్యమైన సలహాలకు ప్రభుత్వం తగు విలువ ఇచ్చి పరిశీలన చేస్తుందని గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : స్టడీ కమిటీలు కొన్ని స్టేట్స్‌లో బాగానే వున్నాయి. కేరళ రాష్ట్రంలో బాగానే పనిచేస్తున్నాయి. ( శ్రీ దాడి వీరభద్రరావు వైపు చూస్తూ ) మీరు దానిని స్టడీ చేసి రండి.

శ్రీ దాడి వీరభద్రరావు : సర్, ఇందాక సి.ఎం. గారు చెప్పారు, మీరు స్టడీచేసి రండని. కాబట్టి తమరు ఒక కమిటీని కాన్‌స్టిట్యూట్ చేస్తే స్టడీ చేయడానికి అవకాశం వుంటుంది.

డా. కె. రోశయ్య : ఒ.కె. ...... నో అబ్జెక్షన్ (అంటూ అంగీకారంగా తల ఊపారు)

మిస్టర్ ఛైర్మన్ : ఒ.కె. అట్లాగే చేస్తాను.

## VACANT POSTS OF D.C.T.O. AND A.C.T.O

Q. No. 140 (3795)

SRI SHAIK HUSSAIN (NOMINATED),

WILL THE CHIEF MINISTER BE PLEASED TO STATE:

A. whether it is a fact that there are 40 Deputy Commercial Taxes Officers and 70 Assistant commercial Tax Officers posts under city quota are vacant for the last 10 years; and
B. If so, the reasons for not filling up said vacancies since a long time and time by which those vacancies will be filled up?

HON'BLE MINISTER FOR R & B (SMT. GALLA ARUNA KUMARI) ON BEHALF OF THE HON'BLE CHIEF MINISTER (SRI K.ROSAIAH)

A. 44 posts of Deputy commercial Taxes Officers and 136 posts of Assistant Commercial Tax Officers under city limits quota are vacant for the last 7 years.
B. In terms of the Judgment of the Hon'ble Supreme Court, the Government have directed to stop appointment by transfer of employees working in non-localized posts to posts which are organized into local cadres. Such vacancies can be filled up only after amendment of the Presidential Orders.

శ్రీ షేక్ హుస్సేన్ : అధ్యక్షా, మంత్రి గారు మాట్లాడుతూ, ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వుల వల్ల 1975 నుంచి వున్న ఆనవాయితీని ఆపివేయడం జరిగిందని చెప్పారు. రిజిస్ట్రేషను మరియు మునిసిపల్ శాఖలలో మాత్రం ఈ పద్ధతి కొనసాగుతోంది, కేవలం కమరియల్ టాక్సుల శాఖలో మాత్రమే ఎందుకు కొనసాగడం లేదు? ఇప్పటికి దాదాపు 120 ఎసిటిఒ, 40 డిసిటిఒ పోస్టులు ఖాళీగా వున్నాయి. వాటిని భర్తీ చేసి జిల్లాలకు పంపించవచ్చును కదా. ఆ ఆనవాయితీని కొనసాగించేటట్లుగా అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్, హైకోర్టు కూడా ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది. కాబట్టి వీరిని నియమించే పద్ధతిని కొనసాగించాల్సిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణకుమారి : ఇంతకు ముందు చెప్పినట్లుగా సిటీ కోటాలో గత 7 సంవత్సరాలుగా 44 డిసిటిఒలు, 136 ఎసిటిఒ పోస్టులు ఖాళీగా వున్న మాట వాస్తవం. కమీషనర్ ఆఫ్ కమర్షియల్ టాక్సుల డిపార్ట్‌మెంటు, సేల్స్ టాక్స్ అపిలేట్ ట్రిబ్యునల్‌లో పని చేసే సూపరింటెండెంట్‌లను సిటీ లిస్ట్‌లో వుండే డిసిటిఒ పోస్టులలో నియమించేవారు. సిటీ లిస్టులో వున్న ఎసిటిఒ పోస్టులకు హైదరాబాదులో వున్న కమిషనర్ ఆఫ్ కమర్షియల్ టాక్సెస్ డిపార్ట్‌మెంట్, సేల్స్ టాక్స్ అపిలేట్ ట్రిబ్యునల్‌లో పనిచేసే నాన్ గెజెటెడ్ ఉద్యోగులను, సెక్రటేరియట్‌లో పనిచేసే ఎఎస్ఒలను ఎసిటిఒ పోస్టులలో నియమించేవారు.

వి. జగన్నాథరావు కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పులోని ఆదేశాలను అనుసరించి ఆంధ్రప్రదేశ్ లోకల్ క్యాడర్ పోస్టులను తదుపరి ఆదేశాలు వచ్చేవరకు భర్తీ చేయరాదని నిర్ణయించింది. ఈ ఉత్తర్వుల వల్ల సిటీలోని ఎసిటిఒ పోస్టులు, డిసిటిఒ పోస్టులను భర్తీ చేయలేదు. కమర్షియల్ టాక్సెస్ డిపార్ట్‌మెంట్‌లో స్పెషల్ రూల్స్‌ను సవరించే ప్రక్రియ ప్రారంభిస్తే, హైకోర్టు స్టే మంజూరు చేయడం జరిగింది. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ముగ్గురు ఐఎఎస్ ఆఫీసర్స్ కమిటీ సిఫార్సుల మేరకు రాష్ట్రపతి ఉత్తర్వులలో పేరా 5 (2) సవరణ

చేస్తూ, అపాయింట్‌మెంట్ బై ట్రాన్స్‌ఫర్ అనే పదాలను చేరుస్తూ కొన్ని మాడిఫికేషన్లను చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.

దీని ప్రకారం రాష్ట్రపతి ఉత్తర్వులకు సవరణ చేయాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించగా, రెండు సార్లు తిరస్కరించడం జరిగింది. గతంలో దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్. రాజశేఖర రెడ్డిగారు కేంద్ర హోం శాఖకు లేఖ కూడా వ్రాయడం జరిగింది. చీఫ్ సెక్రటరీగారు కూడా కేంద్ర హోం శాఖకు సవరణ విషయమై లేఖ వ్రాయడం జరిగింది. మూడవసారి కోరగా, కే ంద్ర ప్రభుత్వం వివిధ శాఖల సర్వీసులకు సంబంధించిన డిటెయిల్స్‌ను కోరడం జరిగింది. ఆ ప్రకారంగా మన రాష్ట్ర ప్రభుత్వం రిపోర్టును సాధారణ పరిపాలన శాఖకు పంపించడం జరిగింది. తదుపరి ఆదేశాలు ఇంకా అందలేదు. సుప్రీం కోర్టు తీర్పుతోపాటు ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ఆదేశాల ప్రకారం జిఒకు సవరణ ప్రక్రియ ప్రారంభించగా వివిధ ఉద్యోగ సంఘాలు తదుపరి ఆదేశాలు వచ్చేవరకూ డిసిటి ఒ సిటీ లిస్టు కోటా పోస్టులకు ప్రమోషన్లు కల్పించే సర్వీసు రూల్స్‌కు సవరణ చేయడం నిలిపివేయాలని కోరడం జరిగింది. దీని మూలంగా అది నిలిపివేయడం జరిగింది.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

### విశ్వవిద్యాలయాల్లో ఆచార్యుల ప్రవర్తన

SNQ No.33-K, (140-A)

SRI T.G.V.KRISHNA REDDY (GUNTUR), SRI KANDULA LAKSHMI DURGESH PRASAD (ASSEMBLY), SRI JUPUDI PRABHAKARA RAO,

WILL THE MINISTER FOR HIGHER EDUCATION BE PLEASED TO STATE:

A. whether there are any rules and regulations for the Professors working in Universities;
B. If so, whether the Professors have to obtain permission from the concerned Vice-Chancellors in the context of participating in politics directly;
C. Whether the Government are aware of the speeches given by them are provoking and frightening the public; and
D. If so, the measures taken by the Government to prevent such speeches?

MINISTER FOR HIGHER EDUCATION (SRI D. SRIDHAR BABU)

A. Yes Sir.
B. Permission from Executive Council of the University is required.
C. Yes Sir.
D. Taking into consideration the sensitivity of the matter, the Government would take necessary action at appropriate time.

శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి : అధ్యక్షా, ఏ ఏ విశ్వవిద్యాలయాలలో ఆచార్యులు ప్రత్యక్ష రాజకీయాలలో పాల్గొంటున్నారో ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? అట్లాగే వారిలో ఎంతమంది విశ్వవిద్యాలయాల వి.సి.ల యొక్క అనుమతి తీసుకుని పాల్గొంటున్నారు? అట్లాగే యూనివర్సిటీ ప్రొఫెసర్ల రెచ్చగొట్టే ఉపన్యాసాల సారాంశం ప్రభుత్వం దృష్టికి వి.సి.ల ద్వారా వచ్చిందా లేకపోతే పత్రికలలో, టివిలలో వచ్చింది చూడడమేనా ? రూల్స్ అందరికీ ఒకటే అయినపుడు, ఉద్యమాలలో పాల్గొన్న ఇద్దరు విద్యార్థులను డిబార్ చేసినపుడు, ఉద్యమంలో పాల్గొన్న ప్రొఫెసర్లను ఎందుకు డిబార్ చేయలేదో చెప్పగలరా ?

శ్రీ డి. శ్రీధర్ బాబు : అధ్యక్షా, ఒక ప్రొఫెసర్ గారిపై కంప్లయింటు నమోదు చేయడం జరిగింది. ఆ కంప్లయింటు వచ్చిన వెనువెంటనే సంబంధిత యూనివర్సిటీకి ప్రభుత్వం రిమార్కుల కొరకు పంపించడం జరిగింది. పత్రికలలో వచ్చిన కొన్ని ఇస్యూల పరంగా కూడా ప్రభుత్వం కొన్ని విషయాలలో సుమోటోగా పనిచేసే ఆస్కారం కూడా వుంది. ఈనాడు విశ్వవిద్యాలయాలకు సంబంధించిన ప్రొఫెసర్ల విషయంలో మనకు అందరికీ కూడా తెలుసు, స్టాట్యూట్స్ పరంగా యూనివర్సిటీలకు కొన్ని నిబంధనలు వుంటాయి.

ఆ నిబంధనల మేరకు అక్కడ వున్న వి.సి. గారికి కంప్లయింట్ వస్తే వారిపైన వెంటనే యాక్షన్ తీసుకోడానికి ఆస్కారం వుంటుంది. యూనివర్సిటీకి సంబంధించినంత వరకు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ ఒక సుప్రీం బాడీ. వారు రికమండ్ చేస్తే యాక్షన్ తీసుకోవడం జరిగింది. ఈనాడు ప్రభుత్వానికి నేరుగా ఒక కంప్లయింటు రావడం జరిగింది. ఆ కంప్లయింటు మీద రిమార్కుల కొరకు సంబంధిత యూనివర్సిటీకి పంపించడం జరిగింది. వి.సి.ల విషయంలో ఎవరిపైనా ఇప్పటి వరకు కంప్లయింటు రాలేదు. వస్తే తప్పకుండా వున్న రూల్స్ రెగ్యులేషన్ల ప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుంది. మీకందరికీ తెలుసు, ఏ ఉద్యోగి అయినా, యూనివర్సిటీ ఉద్యోగి అయినా, ప్రభుత్వోద్యోగి అయినా కొన్ని సర్వీసు రూల్స్ వుంటాయి. వాటి ప్రకారం యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది.

(డా. కె. నాగేశ్వర్ చే అంతరాయం)

ఉ. 11.40

శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డిః అధ్యక్షా, నేను అడిగింది ఏమిటంటే, ఏ ఏ విశ్వవిద్యాలయాల్లో ఎంత మంది ప్రొఫెసర్లు ప్రత్యక్ష రాజకీయాలలో పాల్గొంటున్నారు. ఆ లిస్ట్ ఇవ్వగలరా? అదే విధంగా, ప్రొఫెసర్స్ టర్మ్స్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అంటే, సర్వీస్ రూల్స్ కానీ లేకుంటే, టర్మ్స్ ఆఫ్ ఎంప్లాయిమెంట్‌కి సంబంధించిన ఆ కాపీ సభ్యులందరికి అందచేయగలరా? వైస్ ఛాన్సలర్లు ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొని రెచ్చగొట్టే ఉపన్యాసాలు చేసినప్పుడు వారు, ప్రభుత్వానికి దృష్టికి రిపోర్ట్ ఎందుకు ఇవ్వలేదు? అలాగే ప్రభుత్వం వారిని ఎందుకు అడగలేదు?

డా. కె. నాగేశ్వర్ః అధ్యక్షా, ప్రభుత్వం వేరు. విశ్వవిద్యాలయం వేరు. మాలాంటివారు పాల్గొనవద్దని అంటే ఎలా?

(అంతరాయం)

ఉద్యమాల్లో పాల్గొంటే డిబార్ చేయవచ్చునని ప్రభుత్వ ఉద్దేశ్యమా? మేము పాల్గొంటే డిబార్ చేస్తారా? నా ఫండమెంటల్ రైట్...

(అంతరాయం)

MR. CHAIRMAN: Prof. Nageswar your name is not there. I am not allowing you. Please, take your seat. Your Fundamental Rights are subject to condition of the rules and regulations of the House. Minister for Higher Education is saying that he had gone through as per the University Rules and Regulations.

డా. కె. నాగేశ్వర్ : ఉద్యమాల్లో పాల్గొనే వారిని డిబార్ చేయవచ్చునా? నేనుచాలా ఉద్యమాల్లో పాల్గొన్నాను. నేను పర్సనల్‌గా ఎఫెక్ట్ అవుతాను.

(అంతరాయం)

శ్రీ దాచూరి రామిరెడ్డి : యూనివర్సిటి అటానమస్ బాడీనా, కాదా? ఇక్కడ ప్రశ్న వేసిన వారు ఉన్నారు.

(అంతరాయం)

డా. కె. నాగేశ్వర్ : అధ్యక్షా....

MR. CHAIRMAN: Prof. Nageswar you come with a Motion, then I can allow. It is a matter of academic discussion. I am not allowing on this subject. It is already 11.40 a.m. Prof. Nageswar please, take your seat.

డా. కె. నాగేశ్వర్ : నా ఫండమెంటల్ రైట్ ఎఫెక్ట్ అయితే నేను ఎలా ఉండాలి? నేను సభలో ఉండాలా, వద్దా? సభ్యుడిగా ఇక్కడ నేను ఉన్నాను. ప్రొఫెసర్‌గా ఉంటూ వచ్చాను...

MR. CHAIRMAN: Prof. Nageswar you are obstructing the proceedings of the august House. Your Fundamental Rights are not supreme. Then why you have not put your question? It is already 11.45 a.m. Now, you want debate on the subject. Prof. Nageswar please, take your seat. Every employee is governed by certain rules and regulations.

శ్రీ డి. శ్రీధర్ బాబు : అధ్యక్షా, I would like to give a clarification on this subject. గౌరవ సభ్యులు నాగేశ్వర్‌గారు అడిగిన దానికి జవాబు చెబుతాను. కృష్ణారెడ్డిగారు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పడం జరిగింది. ప్రధానంగా వారు అడిగింది....

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్ : మంత్రిగారు ప్రశ్నకు జవాబు చెప్పారు. నాగేశ్వర్‌గారు కూర్చోండి. అందరికి ఫండమెంటల్ రైట్స్ ఉన్నాయి.

శ్రీ డి. శ్రీధర్‌బాబు : ప్రభుత్వ దృష్టికి ఏ యూనివర్సిటీల నుండి ఎంత మంది ప్రొఫెసర్లపై కంప్లయింట్ వచ్చిందని అడిగారు. నేను స్పెసిఫిక్‌గా జవాబు చెప్పాను. వైస్ ఛాన్సలర్ విషయంలో అదే విధమైన ప్రశ్న అడిగారు. స్పెసిఫిక్‌గా మాకు ఏ కంప్లయింట్ రాలేదని చెప్పాను. ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరిగింది కాబట్టి ఈ రోజు we are not questioning. The Government is not questioning the autonomous functioning of the University. University will act according to their statutes. We are not interfering with the University either directly or indirectly, unless and until we get some sort of representation or a complaint. We need some remarks from the Universities. It is on record. నేను ఎవరినీ డిబార్ చేయాలని అనలేదు. సభ్యులు ప్రశ్న అడిగారు. దానికి నేను స్పందించ లేదు. ప్రభుత్వ ఫరంగా డిబార్ విషయంలో సదరు యూనివర్సిటికి సంబంధించిన చట్ట ప్రకారంగా రూల్స్, రెగ్యులేషన్స్ పరంగా అక్కడివరకే చర్య తీసుకోవడం జరుగుతుంది. స్వయంప్రతిపత్తి మీద ప్రభుత్వ అజమాయిషీ చేసే కార్యక్రమం చేయడం లేదు. జరుగుతున్న సంఘటనలు దృష్టిలో పెట్టుకొని గౌరవ సభ్యులు వారి వారి ఆందోళనలు తెలియచేయడం జరిగింది. మా పరిధి మేరకు ఏ విధంగా దానిని డీల్ చేయాలి, ఎంతవరకూ మేము చేయగలము, ఎంతవరకు సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతుందో, దాని మీద ఆలోచన చేస్తాము తప్ప ఎవరి విషయంలోనూ we are not going into the autonomous functioning of the Universities. I will stand by it. I am on the record. జరుగుతున్న కొన్ని అంశాలకు సంబంధించి

ప్రభుత్వం కూడా సెన్సిటివ్‌గా ఆలోచన చేస్తోంది. తెలంగాణా, సీమాంధ్ర ప్రాంతాలలో జరుగుతున్న విషయాలు దృష్టిలో పెట్టుకొని ఆజిటేషన్ విషయంలో ఏ విధంగానూ ఇబ్బంది రావద్దని సున్నితంగా డీల్ చేస్తున్నాము. ఈ అంశాన్ని ఇంకా జటిలం చేయవద్దని సభ్యులందరిని కోరుతున్నాను. అందరూ సహకరిద్దాము. మరొకసారి డిబేట్ పెట్టుకొని ఈ విషయాన్ని పరిష్కరిద్దాము. ఈ వ్యవస్థను ప్రక్షాళన చేయడంలో సహకరిద్దాము. ఈ రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన దిశలో పోవడానికి వారు ఇచ్చే సలహాలు, సూచనలు తీసుకుంటామని కోరుతున్నాను.

శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి : సర్వీస్ రూల్స్ కాపీ ఇవ్వమనండి.

శ్రీ డి. శ్రీధర్‌బాబు : ప్రతీ యూనివర్సిటికి వారి చట్టాలు వారికి ఉంటాయి. గౌరవసభ్యులు అడుగుతున్నారు. రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ విషయంలో కాపి తీసుకువచ్చి గౌరవసభ్యులు కోరితే వారికి పంపిస్తాము.

( అంతరాయం )

MR. CHAIRMAN :I am not allowing Mr.Janardhan Reddy. Please, take your seat.

శ్రీ క నుకుల జనార్ధన రెడ్డి (నామినేటెడ్) : ఉద్యమాలు చేస్తే డిబార్ చేశారు...

MR. CHAIRMAN: I am not allowing anybody. Each and every Organization has got its own discretionary rules. ఎవరి రూల్స్ వారికి ఉంటాయి. Now, I am going to next question. Mr.Veerabhadra Rao put your question.

డా. కె. నాగేశ్వర్ : సుప్రీం కోర్ట్ జడ్జిమెంట్ ప్రకారంగా.........

(అంతరాయం)

నేను అన్నింటికి సిద్ధమె.

మిస్టర్ ఛైర్మన్: అందరమూ సిద్ధమే.

(అంతరాయం)

ఉ.11.50

MR. CHAIRMAN: Prof. Nageswar please, take your seat. I have already closed the matter. You can't disobey the august House. You are wasting the precious time of the House. I directed the Minister for Higher Education to talk with other Members. Other Members also requested that they should be called. Minister also agreed for that. Then, what is your objection? Please, take your seat. It is unbecoming on our part.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి (అసెంబ్లీ) : (మైక్ లేకుండా) అధ్యక్షా, డా. నాగేశ్వర్ గారు అవసరానికి మించి ఎక్కువ రియాక్టు అవుతున్నారు.

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ పోట్ల నాగేశ్వర్ రావు, శ్రీ పి. యాదగిరి గార్ల నుండి అంతరాయం)

MR. CHAIRMAN: Sudhakar Reddy garu, please take your seat.

(Interruptions)

దయచేసి అందరు సభ్యులు కూర్చోండి.

(శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య గారి నుండి అంతరాయం)

నాగేశ్వర్ గారు, రాధకృష్ణయ్య గారు దయచేసి కూర్చోండి. నేను చెబుతాను అందరూ కూర్చోండి. మంత్రి గారు సభ్యులను పిలిచి మాట్లాడతానంటే ఈ విధంగా చేస్తే ఏమి చేయాలి చెప్పండి.

డా. కె. నాగేశ్వర్ : (మైక్ లేకుండా) అధ్యక్షా, అధికార సభ్యులు మా మీద దాడి చేస్తున్నారు.

మిస్టర్ ఛైర్మన్ : నాగేశ్వర్ గారు కూర్చోండి. దాడి మీరు చేస్తూ వాళ్లను అంటారేమిటి?

శ్రీ పోట్ల నాగేశ్వర్ రావు (ఖమ్మం) : అధ్యక్షా, సభలో ఒక సభ్యునికి మరొక సభ్యుడు డైరక్షన్ ఇవ్వవచ్చా?

(అంతరాయం)

డా. కె. నాగేశ్వర్ : (మైక్ లేకుండా) అధ్యక్షా, ఇది మొత్తం యూనివర్సిటీలకు సంబంధించిన విషయం.

(గౌరవ సభ్యునికి అవమానం జరిగిందంటూ శ్రీ పి. యాదగిరి నుండి అంతరాయం)
(సభ్యుల అంతరాయం)

MR. CHAIRMAN: Nageswara Rao garu, please take your seat.

శ్రీ డి. శ్రీధర్ బాబు : అధ్యక్షా, గౌరవ ఛైర్మన్ గారి డైరక్షన్స్ ప్రకారం సంబంధిత గౌరవ శాసనమండలి సభ్యులందరి సజెషన్స్ మేరకు రాబోయే కాలంలో విద్యా వ్యవస్థ గురించి తప్పకుండా మా వరకు ప్రయత్నం జరుగుతుంది. ఎవ్వరిని అగౌరవపరచవద్దనే ఉద్దేశ్యంతో గౌరవ ఛైర్మన్ గారు నిర్ణయం తీసుకొని చేయడం జరిగింది. దయచేసి సభ్యులను ఆలోచన చేయమని కోరుతున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి : (మైక్ లేకుండా)అధ్యక్షా, ఏమైనా అభ్యంతరకర వాఖ్యలుంటే తొలగించవలసిందిగా కోరుతున్నాను.

MR. CHAIRMAN: I will go through the record. చదువుకున్న వాళ్లకు తెలివి ఎక్కువ.

## ఉస్మానియా విశ్వవిద్యాలయములో డి.ఇ. పదవుల భర్తీ

SNQ. No.32-B, (140-B)

SRI DADI VEERABHADRA RAO, SRI SIDDA RAGHAVA RAO (ASSEMBLY), SRI POTLA NAGESWAR RAO

WILL THE MINISTER FOR HIGHER EDUCATION BE PLEASED TO STATE:

a) whether it is fact that D.E. Posts are to be filled up on promotion in the Buildings Division of Osmania University;
b) Whether qualification and seniority have not been considered earlier while filling-up one D.E. Posts;
c) Whether it is a fact that qualification, seniority and other requisite guidelines are not being under consideration for filling up present D.E. Post also on promotion; and
d) If so, the action taken to rectify the anomalies?

MINISTER FOR HIGHER EDUCATION (SRI D. SRIDHAR BABU)

a) Yes Sir.
b) No Sir.
c) No Sir.
d) Does not arise.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, సామాన్యంగా వ్యక్తిగత ప్రశ్నలను సభలో అడగం కాని అడగాల్సిన పరిస్థితులు ప్రస్తుతం ఏర్పడ్డాయి. అటానమస్ బాడీల విషయంలో ప్రభుత్వం జోక్యం చేసుకోదని మంత్రి గారు ఇంతకు ముందు మాట్లాడుతూ అన్నారు. కాని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం విశ్వవిద్యాలయాలను నడపవలసిన బాధ్యత వైస్-ఛాన్సలర్ల మీద ఉంటుంది. ప్రభుత్వ నిబంధనలను కాదని విశ్వవిద్యాలయాలను నడిపే అధికారం వారికి లేదు. అటానమస్ కాబట్టి మా ఇష్టం వచ్చినట్లు చేసుకుంటాం, రాష్ట్ర ప్రభుత్వంతో మాకు సంబంధం లేదు, దేశంతోనే సంబంధం లేదు, ఈ సామ్రాజ్యం మాది అనే పద్ధతిలో చేయడానికి వీలు లేదు.

(హర్షధ్వానాలు)

దేనికైనా కొన్ని పద్ధతులున్నాయి. వాటికి కట్టుబడే ఎవ్వరైనా పని చేయాలి. ప్రభుత్వ నిబంధనలను పాటించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ నిబంధనల అమలులో డీవియేషన్స్ జరిగితే సంబంధింత వైస్-ఛాన్సలర్ల నుండి ఎక్స్‌ప్లనేషన్ అడిగే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. అవసరమైతే సంబంధిత వైస్-ఛాన్సలర్లను తొలగించడానికి విచారణాధికారిగా ఒక న్యాయమూర్తిని నియమించి విచారణ జరిపించి వారు చేసే రికమండేషన్స్ ప్రకారం ఆ వైస్-ఛాన్సలర్లను తొలగించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. ఎందుకంటే, యూనివర్సిటీల ఎగ్జిక్యూటివ్ కమిటీని ప్రభుత్వం నియమిస్తుంది కాని వైస్-ఛాన్సలర్లు కాదు. ప్రభుత్వం ఆదేశాలు జారీ చేస్తేనే ఎగ్జిక్యూటివ్ కమిటీ ఫాం అవుతుంది కాబట్టి ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఆ ఎగ్జిక్యూటివ్ కమిటీలు పని చేయాలి. సర్వీసు రూల్సు విషయంలో కాని, ఇతర రూల్సు విషయంలో కాని రాష్ట్రప్రభుత్వం విధించిన నిబంధనలన్నింటిని అనుసరించాల్సిన అవసరం యూనివర్సిటీలకు ఉంది. అలా అనుసరించకపోతే సంబంధిత వైస్-ఛాన్సలర్లను తొలగించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను.

(హర్షధ్వానాలు)

నేను వేసిన ప్రశ్న కూడా ఇటువంటిదే. ఇటువంటి కేసులను మేము ఇంతకు ముందు కూడా ఫేస్ చేసాం. ఇటువంటి సంప్రదాయాలు ఈ ఒక్క విశ్వవిద్యాలయంలోనే కాదు ఇతర విశ్వవిద్యాలయాలలో కూడా ఉన్నాయి. వైస్-ఛాన్సలర్లు చాలా ఆటోక్రాట్‌గా, నియంతల్లాగా తయారయ్యారు. మమ్మలను ప్రశ్నించే వారు ఎవరు అనే పద్ధతిలో తయారవుతున్నారు కాబట్టి నిబంధనలను అతిక్రమిస్తే ప్రశ్నించే అధికారం మనకు ఉంది. మనకు సంబంధం లేని విషయమని వదలి వేయకూడదు. యూనివర్సిటీలలో ప్రభుత్వం విధించిన రిజర్వేషన్లను కూడా పాటించడం లేదు. రిజరేషన్ల అమలు విషయంలో ప్రభుత్వం తాలూకు నిబంధనలు మాకు సంబంధం లేదని ఒక వైస్-ఛాన్సలర్ అంటే అప్పుడు మేము చాలా బాధ పడ్డాం. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించినప్పుడు సరిదిద్దుకోవాలని మంత్రి గారో, ఛైర్మన్ గారో, శాసన సభ్యులో చెబుతారు. పలానా వారికి అన్యాయం జరిగింది కాబట్టి సరిదిద్దండని చెబితే మీరేవ్వరు చెప్పడానికి అంటే ఎలా? ఇదెక్కడ పరిపాలన? వైస్-ఛాన్సలర్లు నియంతల్లాగా వ్యవహరిస్తున్నారు. ఈ కేసులో, సర్వీసు విషయంలో అన్యాయం జరిగితే, గౌరవ ఛైర్మన్ గారే స్వయంగా ఫోన్ చేసి సరిదిద్దాలని కోరినా ఇంతవరకు ఏ చర్య తీసుకోలేదు. ఈ నియంతృత్వం ఏమిటి? ఇక్కడ అసిస్టెంట్ ఇంజనీర్లుగా ఉన్న ఆరుగురిలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లగా కొంతమందికి పదోన్నతి కల్పించారు. వీరిలో సర్వశ్రీ దేవి దాస్, నాగరాజు, యూనస్ ఖాన్, శ్రీనివాసరావు, వి. రాములును ఏ.ఈ.ఈలుగా ప్రమోట్ చేయడం జరిగింది. తరువాత కాలంలో వీరికి డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లగా ఈ సీనియారిటీ ప్రకారమే ఇవ్వాలని ప్యానల్ తయారు చేసినా దానిని ప్రక్కన పెట్టి ప్యానల్‌లో లేని శ్రీమతి దేవిప్రియ అనే క్రొత్త వ్యక్తిని తీసుకువచ్చి డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా ప్రమోట్ చేశారు. ప్యానల్‌లో ఉన్న శ్రీనివాసరావును ప్రమోట్ చేయకుండా ప్రక్కన పెట్టడం జరిగింది. సంబంధిత ప్రమోషన్ పొందిన వ్యక్తి ప్యానల్‌లో ఉన్న వ్యక్తి కాదు. ఆమె అసిస్టెంట్ ఇంజనీరు మాత్రమే. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా కూడా ప్రమోట్ కాని వ్యక్తిని నేరుగా డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా ప్రమోట్ చేశారు. ఇంతే కాకుండా, ఆమెకు తగిన అర్హతలు కూడా లేవు. గ్రాడ్యుయేట్ కూడా కాదు. డిప్లొమా హోల్డర్. ఇటువంటి అక్రమాలు జరిగితే ప్రశ్నించే హక్కు మనకు లేదా? ఈ విషయంలో మంత్రిగారిని, ప్రభుత్వాన్ని జోక్యం చేసుకోమని కోరుతున్నాను. ఇటువంటి విషయాలను కూలంకషంగా ఎగ్జామిన్ చేయాలని, అవకతవకలను రెక్టిఫై చేసి తగిన న్యాయం చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మ.12.00

శ్రీ డి. శ్రీధర్‌బాబు : అధ్యక్షా, యూనివర్శిటీలకు స్వయం ప్రతిపత్తి ఉండాలనే ఉద్దేశ్యంతో, ఫెడరల్ లెవల్‌లో నిర్ణయం తీసుకోవడం ద్వారా వైస్ ఛాన్సలర్, మేధావులైన వారి విషయంలో విద్యావ్యవస్థను పకడ్బందీగా ముందుకు తీసుకువెళ్లాలనే ఉద్దేశ్యంతో వారికి అటానమీ ఇవ్వాలని ఆకాక్షించి ఇవ్వడం జరిగింది. కానీ మారుతున్న పరిణామాలను చూసి మాకు కూడా కొద్దిగా ఆందోళనకరంగా ఉన్న సమయంలో ఒకటి రెండు విషయాలను మేము దృష్టిలో పెట్టుకోవడం జరిగింది. అయితే, మనకున్న ఎడ్యుకేషన్ యాక్టు ప్రకారం విధివిధానాలలో ఒక స్థాయివరకే ప్రభుత్వ ప్రమేయం ఉండాలి. ఇక్కడ అనేకమంది గ్రాడ్యుయేట్ నియోజకవర్గాలనుండి, అలాగే ఉపాధ్యాయ నియోజకవర్గాలనుండి సభ్యులున్నారు. The University has also to be accountable. ఆ అకౌంటబిలిటీని తీసుకురావడానికి ఏఏ కార్యాచరణ పథకం ప్రకారం ముందుకు వెడితే బాగుంటుందో చూసి తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. ప్రమోషన్ విషయంలో 1984 వ సంవత్సరంలో డ్రాఫ్ట్స్‌మెన్ నుండి ఏ.ఈ గా ప్రమోషన్ రావడం జరిగింది. ఇంతకు ముందు గౌరవ

సభ్యులు చెప్పిన దేవిప్రియ, వరలక్ష్మి, రజిత, ఓం ప్రకాష్ , శ్రీనివాసు, అహ్మద్, అంజలి, ఉపేంద్ర అందరికీ సీరియల్ నంబరు ప్రకారం ప్రమోషన్ ఇవ్వడం జరిగింది. ఆనాడు డ్రాఫ్ట్‌మెన్‌నుండి ఏ.ఈ గా ప్రమోషన్ ఇచ్చినప్పుడు దేవీ ప్రియ అసిస్టెంట్ ఇంజనీర్, ఇన్‌ఛార్జ్ డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఇనీషియల్ అపాయింట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. తదుపరి వరలక్ష్మి, రజిత తదితరులు 2007లో ఈ సీరియల్ నంబర్ ప్రకారం ఈ సీనియారిటీని ప్రశ్నిస్తూ హైకోర్టులో రిట్ దాఖలు చేయడం జరిగింది. అది ఇంకా పెండింగ్‌లో ఉన్నది. డెప్యూటీ ఇంజనీర్ల వంటి పోస్టుల ప్రమోషన్లకు సంబంధించి సెలక్షన్ ప్యానల్‌కు వచ్చినప్పుడు ఆ కమిటీ 1984లో సీరియల్ నంబర్ ప్రకారం ముందుగా ఉన్నవారిని ఇనీషియల్‌గా ప్రమోషన్ ఇవ్వడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. మేము కూడా వెయిట్ చేస్తున్నాము. హైకోర్టులో రిట్ పిటీషన్ పెండింగ్‌లో ఉన్నది. గౌరవ సభ్యులు ఎక్కడో తప్పులు జరిగాయని అన్నారు. 2007వ సంవత్సరంలో డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రమోషన్లు వస్తున్నాయని కొంతమంది ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు హైకోర్టుకు వెళ్లడం జరిగింది. దాని ఫైనల్ డెసిషన్ కోసం ఎదురు చూస్తున్నాము. గౌరవ సభ్యులు చెప్పిన ప్రతి అంశాన్ని మేము తిరిగి తప్పకుండా పరిశీలన చేసి, ఎవరికీ అన్యాయం జరగకుండా చూస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : ఏది ఏమైనప్పటికీ క్వాలిఫికేషన్లను రిలాక్స్ చేసే అధికారం లేదు. అన్ క్వాలిఫైడ్ వ్యక్తులకు ప్రమోషన్ ఇవ్వడం సరైన విధానం కాదు. కాబట్టి శ్రీనివాసరావు గ్రాడ్యుయేట్, అతను క్వాలిఫైడ్ పర్సన్. కాబట్టి అతనికి ప్రమోషన్ ఇచ్చిన తరువాత మిగతా వాళ్లకు ఇవ్వవచ్చు. మేము చెప్పిన వ్యక్తిని ఇగ్నోర్ చేశారన్న భావం మాకు ఉన్నది. కాబట్టి ఇప్పుడు మేము చెప్పిన అంశాలను ఎగ్జామిన్ చేసి దానిని రెక్టిఫై చెయ్యవలసిందిగా తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీధర్‌బాబు : అధ్యక్షా, ఏపి ఆర్ అండ్‌బి ఇంజనీరింగ్ సర్వీసు రూల్సు మేరకు, అసిస్టెంట్ ఇంజనీరుగా సర్వీసును పరిగణనలోకి తీసుకొని సీరియల్ నంబరు ప్రకారం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పదోన్నతి కల్పించడం జరిగింది. కాబట్టి గౌరవ సభ్యులు చెప్పిన విషయంపై నేను మరొక్కసారి రీ ఎగ్జామిన్ చేసి, తదుపరి విషయాన్ని సభదృష్టికి తీసుకురావడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

MR. CHAIRMAN: We have completed all the questions. All the Papers are deemed to have been laid on the table of the House.

<u>సభా సమక్షంలో ఉంచిన పత్రాలు</u>

1. A copy of the 34th Annual Report of the Sponge Iron India Limited for the year 2008-2009, as required under Section 619-A (2) of the Companies Act, 1956.

2. A copy of the 45th Annual Report and Accounts of the Andhra Pradesh Mineral Development Corporation Limited for the year ended 31st March, 2006, as required under Section 619-A (3) of the Companies Act, 1956.

Now, tea break for fifteen minutes.

(Then the House adjourned at 12.06 p.m., for fifteen minutes tea break)

మ.12.50

(After the Tea Break, the House re-assembled at 12.57 P.M. with the Hon'ble Chairman in the Chair)

MR. CHAIRMAN : Now, the statement by the Hon'ble Chief Minister.

ప్రకటన

తెలుగు భాషకు ప్రాచీన భాష హోదా కల్పనపై కృతజ్ఞతలు

డా. కె. రోశయ్య : అధ్యక్షా, తమరి అనుమతితో ఈ ప్రకటనను ప్రవేశపెడుతున్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభలో తేది 22.2.2006న అప్పటి ముఖ్యమంత్రి, దివంగత నేత డాక్టర్ వై.యస్.రాజశేఖర రెడ్డి గారు తెలుగుకు ప్రాచీన భాష హోదా కల్పించమని కేంద్రప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టగా దానికి శాసన సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలపడం జరిగింది. దానిపై రాష్ట్ర ప్రభుత్వం తెలుగుకు ప్రాచీన భాష హోదా కల్పించమని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినది. ఈ మేరకు తేది. 31.10.2008న కేంద్ర ప్రభుత్వం తెలుగుకు ప్రాచీన భాష హోదా కల్పిస్తూ ఒక నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే ఈ నోటిఫికేషన్ మద్రాసు హైకోర్టులో వున్నటువంటి ప్రజా ప్రయోజన వ్యాజ్యం తీర్పునకు లోబడి వుంటుందని కూడా తెలియపర్చినది.

ఇటీవల సాంస్కృతిక శాఖామాత్యులు డాక్టర్ జె. గీతారెడ్డిగారి అధ్యక్షతన జరిగిన తెలుగు భాషావేత్తల ఉన్నత స్థాయి సమావేశంలో దీనిని గురించి చర్చించడం జరిగినది. ఈ సమావేశంలో మన రాష్ట్ర పార్లమెంట్ సభ్యులకు ఈ సమస్యపై ప్రధానమంత్రికి, న్యాయశాఖ మంత్రికి లేఖలు వ్రాసి, ఈ సమస్యను పరిష్కరించడంలో దోహదపడమని సాంస్కృతిక శాఖామాత్యులు పార్లమెంట్ సభ్యులను కోరారు.

ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పార్లమెంట్ సభ్యులు తమ సంతకాలతో ప్రధానమంత్రి గారికి, న్యాయశాఖ మంత్రిగారికి తక్షణమే తెలుగుకు ప్రాచీన భాష హోదా అందజేయాలని తమ లేఖలలో కోరారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం లేఖ నెం.8-81 / 2009 ఎల్-11, తేది. 9.3.2010 ద్వారా మైసూరులోని భారతీయ భాషల అధ్యయన సంస్థ సంచాలకులకు, విశ్వవిద్యాలయ విరాళాల సంఘ అధ్యక్షులకు వెంటనే తగిన చర్యలు చేపట్టమని ఆదేశాలు జారీ చేసి వున్నారు. దీనితో తెలుగువారి చిరకాల కోరిక నెరవేరినది. తెలుగుతల్లి గళ సీమలో తెలుగు ప్రాచీన భాష హోదా మాలను అలంకరించుకున్నాము.

తెలుగు ప్రాచీన భాష హోదా అమలులో కేంద్ర ప్రభుత్వం కోరినటువంటి అన్ని సౌకర్యాలను, సహాయాలను అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం సదా సిద్ధంగా వుంటుందని ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను. మన ప్రాచీన భాష హోదా సమస్యను సహృదయంతో అర్థం చేసుకొని పరిష్కరించిన ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ గారికి, మిగిలిన కేంద్ర మంత్రులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ ప్రయత్నంలో సహకరించిన శాసన సభ్యులకు, పార్లమెంట్ సభ్యులకు, భాషా వేత్తలకు ఇతర పెద్దలు అందరికీ కూడా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

మ.1.00

శ్రీ దాచూరి రామిరెడ్డి : ఈ స్టేట్‌మెంట్‌లో శాసన మండలి సభ్యుల ప్రస్తావన లేదు.

డా.కె. రోశయ్య : అందుకనే ఇతర పెద్దలు అని కూడా అన్నాను.

మిస్టర్ ఛైర్మన్ : తెలుగు భాషకు కలిగిన హోదాకు, గౌరవానికి సభ తరఫున.....

శ్రీ దాడి వీరభద్రరావు : శాసన మండలి సభ్యులు అని కూడా అమెండ్‌మెంట్ చేయండి.

మిస్టర్ ఛైర్మన్ : గౌరవ ముఖ్యమంత్రి గారు "ఇతర పెద్దలందరికి" అని కూడా అన్నారు.

డా.కె. రోశయ్య : అధ్యక్షా, స్పెసిఫిక్‌గా ఇంకొక మాట కూడా చేర్చి చదువుతున్నాను – " ఈ ప్రయత్నంలో సహకరించిన శాసన సభ సభ్యులకు, శాసన మండలి సభ్యులకు, పార్లమెంటు సభ్యులకు, భాషావేత్తలకు, ఇతర పెద్దలకు " కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : తెలుగు భాషకు అందిన గౌరవం, హోదాకు ఈ సభ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారిని, ఇతర సభ్యులందరినీ అభినందిస్తున్నాను.

శ్రీ విటపు బాల సుబ్రహ్మణ్యం (ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) (మైకు లేకుండా) : దీని వలన వచ్చే ఫలితాలను అనుభవించాలంటే.... అధికార భాషా సంఘం పని లేకుండా అలా ఉండి పోయింది. దీన్ని పునర్వ్యవస్థీకరించాలి. నెల్లూరు జిల్లాలో కూడా పని చేయడం లేదు.

శ్రీ షేక్ హుసేన్ (మైకు లేకుండా) : తెలుగు భాషలో రాసిన మొట్ట మొదటి పద్యాన్ని చెబుతాను.

మిస్టర్ ఛైర్మన్ : అవసరం లేదు. షేక్ హుసేన్ గారూ ఇక్కడ అందరూ పండితులే. మనందరం తెలుగు బాగా వచ్చిన వాళ్లం.

(ఈ సందర్భంలో శ్రీ షేక్ హుసేన్ గారికి అవకాశం ఇవ్వాలని అధికార పక్ష సభ్యులు కోరారు)

శ్రీ షేక్ హుసేన్ : అధ్యక్షా, తెలుగు భాషలో క్రీ.శ. 570 లో తలమళ్ల శాసనం బయట పడింది.

"రాజకులైక భూషణుడు, రాజ మనోహరుడన్య
రాజ తేజో జయశాలి శౌర్యుడు విశుద్ధ యశశ్శరదిందు
చంద్రికా రాజిత సర్వలోకుడపరాజితా భూరిభుజత్ర్కపాణ
ధారాజల శాంత శాత్రవ పరాగుడు రాజమహేంద్రుడున్నతిన్ "

(సభ్యుల హర్షధ్వానాలు)

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఇది వరకు అధికార భాషా మంత్రిత్వ శాఖ ఒకటుంది. గతంలో ఎన్‌టి రామారావు గారు ఆ పోర్ట్‌ఫోలియో నిర్వహించే వారు. అప్పుడు నేను ఉప మంత్రిగా అధికార భాషా సంఘానికి ఇన్‌ఛార్జ్‌గా ఉండే వాడిని. కాబట్టి ఇప్పుడు అధికార భాషా మంత్రిత్వ శాఖను పునరుద్ధరించి దాన్ని ముఖ్య మంత్రి గారి ఆధీనంలో ఉంచవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : తెలుగు భాషకు ప్రత్యేక పోర్ట్‌ఫోలియో ఉండాలి. తమిళనాడులో తమిళంకు సపరేట్ పోర్ట్‌ఫోలియో ఉంది, కర్ణాట క రాష్ట్రంలో కూడా సపరేట్ పోర్ట్‌ఫోలియో ఉంది.

శ్రీ దాడి వీరభద్రరావు : ఇక్కడ కూడా ఉండేది. నేను మంత్రిగా ఉన్నప్పుడు ఉర్దూకి కూడా..... అధి కార భాష అంటే తెలుగు ఒక్కటే కాదు. ఉర్దూకి కూడా అధికార భాష హోదా కల్పించే జీఓను ఇచ్చిన అదృష్టం కూడా నాకే కలిగింది. కాబట్టి దాన్ని పునరుద్ధరించి, దానికి ప్రాధాన్యత కలిగించాలని కోరుతున్నాను.

శ్రీ బొమ్మిడి నారాయణ రావు (అసెంబ్లీ) : అధ్యక్షా, సభలో జరిగే సంప్రదింపులన్నీ దయచేసి తెలుగులో జరిగేలా శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : అందరం తప్పకుండా ప్రయత్నం చేద్దాం. మీరు కూడా ప్రయత్నం చేయండి. ముఖ్య మంత్రి గారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించడమైనది. ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు.

(సభలో హర్షధ్వానాలు)

శ్రీ దాడి వీరభద్రరావు (మైకు లేకుండా) : సార్ ఇంకో తీర్మానం కూడా ఉంది.

మిస్టర్ ఛైర్మన్ : ఆ తీర్మానం సోమవారం రాబోతుంది.

డా.కె. రోశయ్య : అధ్యక్షా, ఆ తీర్మానం మీద బయట కొంత మాట్లాడవలసిన అవసరం ఉంది. సోమ వారం సభలో ప్రవేశ పెడతాము.

MR. CHAIRMAN : Now, we will go to regular business as per Agenda.

శ్రీ వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ (మైకు లేకుండా): అధ్యక్షా, ఈ ఒక్క రోజన్నా తెలుగులో మాట్లాడండి.

మిస్టర్ ఛైర్మన్ : తప్పకుండా సభా కార్యక్రమాలన్నీ తెలుగులోనే జరిగేలా ప్రయత్నం చేద్దాం. నేను మొదట మార్గదర్శిగా ఉంటాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి (మైకు లేకుండా) : సార్, ఇప్పటి నుండి ప్రభుత్వం జారీ చేసే జీఓలు కూడా తెలు గులోనే రావాలని మీ ద్వారా నేను ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

## ప్రత్యేక ప్రస్తావన

శ్రీ కాసాని జ్ఞానేశ్వర్ : సార్, ప్రభుత్వం రెండు జీఓలను విడుదల చేసింది. ముదిరాజ్ లను డీ గ్రూపు నుండి ఏ గ్రూపులోకి కలుపుతూ, అదేవిధంగా ముస్లిమ్‌లకు సంబంధించి కూడా ఒకటి చేయడం జరిగింది. ముదిరాజ్ లకు సంబంధించి హైకోర్టులో 03.11.2009 తేదీన కేసు కొట్టి వేయడం జరిగింది. 08.02.2010 వ తేదీన ముస్లిమ్‌లకు సంబంధించి కేసు కొట్టివేయడం జరిగింది. వంద రోజులు అయింది. ఇప్పటి వరకు కూడా సుప్రీమ్ కోర్టులో లీవ్ పిటీషన్ దాఖలు చేయలేదు. మిగతా జీఓ ల మీద మాత్రం 15 రోజుల్లోనే ఆఘమేఘాల మీద సుప్రీమ్ కోర్టులో లీవ్ పిటీషన్ దాఖలు చేశారు. గౌరవ ముఖ్యమంత్రి గారికి కూడా ఇప్పుడే లెటర్ కూడా ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రి గారు కూడా దాని మీద సానుకూలంగా స్పందించారు. ఈ సభ ద్వారా తమ దృష్టికి తెలియచేస్తున్నాను.

## అర్జీల సమర్పణ

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, రాష్ట్ర వ్యాప్తంగా ఎయిడెడ్ కాలేజీల్లో దాదాపు 500 నుంచి 800 మంది దాకా పిహెచ్‌డీ, ఎంఫిల్ చేసిన వారు తక్కువ వేతనంతో అంటే రూ.2000/- నుంచి రూ.3000/-, రూ.5000/- లోపల్నే దాదాపు 15, 16 సంవత్సరాల నుంచి పని చేస్తున్నారు. జీఓ నెం.35 మేరకు ఖాళీలను భర్తీ చేయక పోవడం వలన వాళ్లందరూ ఇప్పటికీ అలాగే ఉన్నారు. ఎయిడెడ్ కాలేజీల్లో ఖాళీలున్నాయి. గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా ఎయిడెడ్ కాలేజీలోనే చదువుకున్నారు. మొన్ననే ఉన్నత విద్యాశాఖ మంత్రి గారు కూడా ఎంఎల్‌సీలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. వాళ్లందర్నీ ఎయిడెడ్ ఖాళీలలో రెగ్యులర్ చేయాలని ఒకవేళ అది ఇప్పుడు సాధ్యం కాకపోతే మినిమమ్ టైం స్కేలన్నా వారందరికీ ఇవ్వాలని వాళ్ల ఆవేదనను పిటీషన్ రూపంలో మీకు ఇస్తున్నాను. దయచేసి సంబంధిత మంత్రి గారి ద్వారా దీని మీద పరిష్కారం కోరుతూ మీకు సమర్పిస్తున్నాను.

(పిటీషన్‌ను సమర్పించడమైనది )

శ్రీ బి. మోహన్‌రెడ్డి : సార్, జూనియర్ లెక్చరర్లు మినిమమ్ స్కేల్సులో సుమారు 16 సంవత్సరాల నుంచి పనిచేస్తున్నారు. జూనియర్ లెక్చరర్లు చాలా తక్కువ జీతంతో పనిచేయడం, మంచి ఫలితాలను సాధించడం జరుగుతున్నది. వాళ్లను రెగ్యులరైజ్ చేయకపోవడం వలన చాలా ఇబ్బందులు పడుతున్నారు. కాబట్టి ఎవరైతే మినిమమ్ టైమ్ స్కేలులో పనిచేస్తున్నారో ఆ జూనియర్ లెక్చరర్లందర్నీ రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ పిటీషన్ కాపీని మీకు సమర్పిస్తున్నాను.

(పిటీషన్‌ను సమర్పించడమైనది)

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం) : అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లాలో రాజం, పలాస, పైడి భీమవరం ఈ మూడు ప్రాంతాల్లో 3000 మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారు. అక్కడ వారందిరికీ ESI హాస్పిటల్‌కు అర్హత ఉన్నది. కానీ ఎన్ని విజ్ఞప్తులు చేసినా ప్రభుత్వం అక్కడ ESI హాస్పిటల్ మంజూరు చేయడం లేదు. మీరైనా న్యాయం చేయండని కోరుతూ వారు పిటీషన్‌ను సమర్పించారు. సదరు పిటీషన్‌ను స్వీకరించాల్సిందిగా కోరుతున్నాను.

(పిటీషన్‌ను సమర్పించడమైనది)

మ. 1.10

శ్రీ యలమంచిలి వెంకట బాబూ రాజేంద్రప్రసాద్ః అధ్యక్షా, అవకాశమిచ్చినందుకు కృతజ్ఞతలు. ఈరోజున వేసవి కాలం వచ్చింది. ఫైనాన్షియల్ ఇయర్ క్లోజింగ్ అని చెప్పి, గ్రామ పంచాయతీల నిధుల వాడకంపైన రాష్ట్ర ప్రభుత్వం ఫ్రీజింగ్ విధించడం జరిగింది. దానివల్ల సర్పంచులు నిధులు వినియోగంలోకి తీసుకురాలేక ముఖ్యంగా త్రాగునీటి సమస్య, అలాగే శానిటేషన్ సమస్యలున్నా, ఆ రెండు సమస్యలను పరిష్కరించలేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. కనుక, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే దీనిపై పునరాలోచించి, అది కూడా గ్రామ పంచాయతీల యొక్క సొంత నిధుల్ని, వాళ్ల వివిధ రకాలైన ట్యాక్సుల ద్వారా సమకూర్చుకున్నటువంటి నిధులపైన రాష్ట్ర ప్రభుత్వం ఫ్రీజింగ్ పెడుతోంది. గ్రామ పంచాయతీల సొంత నిధులపైన ఫ్రీజింగ్ విధించేటటువంటి అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదు కాబట్టి, దయచేసి దానిపైన రిలాక్సేషన్ ఇప్పిస్తే గ్రామాల్లో త్రాగునీటి సమస్య, శానిటేషన్ సమస్యల మీద ఇమిడియట్‌గా సర్పంచులు చర్యలు తీసుకోవడానికి అవకాశముంటుంది. రాష్ట్ర ప్రభుత్వం దీన్ని పరిశీలించాల్సిందిగా నేను కోరుతున్నాను.

MR. CHAIRMAN: Now, we will take up Call Attention under Rule 70. సీతారాములు గారూ.. ముందు మినిస్టర్ ఫర్ మైన్స్, స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత క్లారిఫికేషన్ అడగండి.

అత్యవసర ప్రజా ప్రాముఖ్యం గల విషయాలను ప్రభుత్వ దృష్టికి తెచ్చుట

**చేనేత కార్మికుల రుణములు మాఫీ మరియు చేనేత కార్మికుల పరిస్థితులను మెరుగుపరచడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు కు సంబంధించి శాసనపరిషత్తు నియమావళిలోని 70వ నియమం క్రింద, ఎం.ఎల్.సిలు శ్రీ చెరుపల్లి సీతారాములు, శ్రీ బి.నారాయణ, శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు, శ్రీ డి.రామిరెడ్డి, శ్రీ బి.వెంకటేశ్వర్లు మరియు శ్రీ పి. యాదగిరి ఇచ్చిన నెం.130 నోటీసుకు సమాధానంగా గౌరవనీయులైన గనులు, భూగర్భ, చేనేత, జౌళి శాఖ మంత్రిగారు చేయు వివరణ.**

***

2004 సాధారణ ఎన్నికల ముందు చేనేత కార్మికులను అన్ని విధాల ఆదుకుంటామని చేసిన వాగ్దానాన్ని నెరవేర్చడానికిగాను, రాష్ట్రంలో ఈ ప్రభుత్వం ఏర్పడిన వెనువెంటనే జులై 2004లో చేనేత కార్మికుల సమస్యలను అధ్యయనం చేయడానికి అప్పటి గౌరవ ముఖ్యమంత్రి డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి ఆదేశాల మేరకు అప్పటి గౌరవ ఆర్థిక మంత్రి శ్రీ కొణిజేటి రోశయ్యగారి అధ్యక్షతన నిపుణుల కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. సదరు కమిటీ చేసిన (32) సిఫార్సులలో ప్రభుత్వం (30) సిఫార్సులను ఆమోదించి ఇప్పటి వరకు (22) సిఫార్సులను అమలు చేయగా, (5) సిఫార్సులు అమలు చేయుటకు పరిశీలనలో ఉన్నవి. ఇది చేనేత పై మా ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం.

అంతేగాక కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలతో నేత కార్మికుల సంక్షేమం మరియు అభివృద్ధి కొరకు వివిధ కార్యక్రమాలను చిత్త శుద్ధితో ప్రారంభించి, నిర్విరామంగా అమలు చేయడం జరుగుతోంది.

2

## అభివృద్ధి కార్యక్రమాలు

### సమగ్ర చేనేత అభివృద్ధి పథకము:

- నూతనంగా ప్రవేశ పెట్టిన కేంద్ర ప్రతిపాదిత సమగ్ర చేనేత అభివృద్ధి పథకము క్రింద ఒక్కొక్క చేనేత క్లష్టరు సుమారు రూ.60.00 లక్షల ఆర్థిక సహాయంతో 37 క్లష్టర్ల అభివృద్ధికి సమగ్ర చర్యలు తీసుకోవడమైనది.
- ఈ పథకము క్రింద 262 చేనేత గ్రూపులకు రూ.8.81 కోట్ల అంచనా వ్యయముతో అభివృద్ధికి సమగ్ర చర్యలు తీసుకోవడమైనది.

### 10% నూలు సబ్సిడీ పథకము:

- తేది:1.01.2008 నుండి చేనేత వస్త్రాల ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుట ద్వారా, వస్త్రాల అమ్మకాలు ప్రోత్సహించడం, తద్వారా కార్మికులకు నిరంతర ఉపాధి కల్పించుటకుగాను సహకార సంఘాలు కొనుగోలు చేసిన నూలు, రంగులు మరియు రసాయనాలపై 10% రాయితీ కల్పించడమైనది.

### పావలా వడ్డీ పథకము:

- దేశంలోనే మొట్టమొదటిసారిగా మనరాష్ట్రంలోని చేనేత కార్మికులకు, పావలా వడ్డీ పథకము మా ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగింది.
- చేనేత గ్రూపులు మరియు ఆర్టిజాన్ క్రెడిట్ కార్డులు స్కీములలోని వ్యక్తిగత చేనేత కార్మికులకు పావలావడ్డీ వర్తించే అర్హత మొత్తాన్నిగతంలో ఉన్న రూ.15,000 నుండి రూ.1,00,000 కు పెంచడం జరిగినది.

- **నూతన చేనేత సహకార సంఘాల ఏర్పాటు / సంఘాల పునరుద్ధరణ:**

- సహకారేతర రంగంలోని చేనేత కార్మికులను సహకార రంగ పరిధిలోనికి తీసుకుని వచ్చి ఉపాధి కల్పించే నిమిత్తం రాష్ట్రంలో (99) నూతన చేనేత సహకార సంఘాలను ఏర్పాటు చేయడం, (2) సంఘాలను పునరుద్ధరించడం జరిగింది.

**చేనేత పరిశ్రమలో శిక్షణ మరియు మౌలిక సదుపాయాల కల్పన పథకము:**

- చేనేత పరిశ్రమలో శిక్షణ మరియు మౌలిక సదుపాయాల కల్పన నిమిత్తం సాముదాయక వర్కు షెడ్ పథకము క్రింద (15) వర్కు షెడ్ ల నిర్మాణం చేపట్టడం జరిగింది.

**టెక్స్ టైల్ మరియు అపెరల్ ప్రమోషన్ పాలసీ 2005-10**

- దేశములో మొదటి సారిగా రాష్ట్ర ప్రభుత్వం చొరవతో టెక్స్ టైల్ మరియు అపెరల్ ప్రమోషన్ పాలసి 2005-10 ప్రకటించబడినది.

- రాష్ట్రంలో (3) అపెరల్ పార్కులు, (9) టెక్స్ టైల్ పార్కులు మరియు (2) చేనేత పార్కులను రూ.768.72 కోట్లు అంచనా వ్యయంతో నెలకొల్పడానికి ప్రభుత్వ అమోదించడమైనది. ఇప్పటి వరకు 20,400 మందికి ఉపాధి కల్పించడమైనది.

**మిల్ గేట్ ధరల పథకము:**

- మిల్ గేట్ ధరల పథకము క్రింద రూ.248.16 కోట్లు విలువ గల చిలపనూలు, (484) చేనేత సంఘాలకు ఎన్.హెచ్.డి.సి. ద్వారా సరఫరా చేయడం జరిగింది.

4

**మార్కెటింగు పథకాలు:**

- చేనేత సహకార సంఘాలు ఉత్పత్తి చేసిన వస్త్రాలను అమ్మకం చేయుట ద్వారా నిరంతర ఉపాధి కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుచున్నది.

**మరమగ్గముల రంగం పథకాలు:**

- చిన్న తరహా మరమగ్గముల యూనిట్లకు విద్యుత్ ఛార్జీలపై 50% సబ్సిడీ కొనసాగింపు జరుగుతుంది.
- మరమగ్గముల అధునీకరణ పథకము అమలు చేయబడుచున్నది.

**సిరిసిల్ల స్పెషల్ ప్యాకేజి:**

- సిరిసిల్ల కార్మికుల ఆత్మహత్యలను నివారించి వారి సంక్షేమము మరియు అభివృద్ధి కొరకు స్పెషల్ ప్యాకేజి అమలు చేయడము జరిగింది.
- **చిలపనూలు ధరల పెరుగుదల:** గత 6 మాసాలలో చిలపనూలు ధరలు 25% పెరిగిన దృష్ట్యా, జౌళి కమీషనర్, ముంబాయి మరియు నూలు మిల్లుల యాజమాన్యాలతో తేది:25-02-2010 రోజున హైదరాబాదులో సమావేశము నిర్వహించి, నూలు ధరల పెరుగుదలను అరికట్టుటకు మరియు చేనేత సహకార సంఘాలను / చేనేత కార్మికులను "Most Favoured Customer" గా భావించి నూలు సరఫరా చేయుటకు నిర్ణయించడమైనది.

**చేనేత ముద్ర పథకము:**

- చేనేత వస్త్రములని నిర్ధారించి తద్వారా చేనేతను ప్రోత్సహించుటకు చేనేత ముద్ర పథకము అమలు చేయబడుచున్నది.

# సంక్షేమ కార్యక్రమాలు

## మహాత్మాగాంధీ బునకర్ భీమా యోజన.

- పాలసీదారుడైన నేత కార్మికులకు భీమా సౌకర్యం కల్పించడంతో బాటు, చదువుకునే వారి ఇద్దరు పిల్లలకు 9 నుండి 12వ తరగతి వరకు ఉపకారవేతనాలు మంజూరు ద్వారా విద్యావికాసానికి సహాయ పడటం జరుగుచున్నది.

## ఆరోగ్య భీమా పథకం

- ఆరోగ్య భీమా పథకం చేనేత కార్మికులకు మెరుగైన కార్పోరేటు వైద్య సదుపాయాలు కల్పించడం. నలుగురు సభ్యులతో కూడిన చేనేత కార్మికుల కుటుంబానికి ప్రతి సంవత్సరము రూ. 15,000 ల పరిమితికి లోబడి విలువైన వైద్య సేవలు అందించడం జరుగుతోంది.

## గృహ నిర్మాణ పథకం

- ఇందిరమ్మ పథకం ద్వారా 18,929 మంది నేత కార్మికులకు పక్కాగృహాల మంజూరు మరియు రాజీవ్ గృహకల్ప క్రింద 258 గృహములు మంజూరు చేయడమైనది.

- కేంద్ర ప్రదిపాదిత గృహ నిర్మాణ పథకం క్రింద 803 గృహములు / వర్కు షెడ్లు మంజూరు చేయడమైనది.

## నేత కార్మికులకు వృద్ధాప్య పింఛన్లు

- గతంలో ఇచ్చే 30,000 పించన్లకు అదనంగా 50,000 వృద్ధాప్య పింఛన్లు మంజూరుతో పాటు నేత కార్మికుల నెలసరి వృద్ధాప్య పింఛన్ ను రూ.75/- నుండి రూ.200/- లకు పెంచడం జరిగింది.

6

- నేత కార్మికుల నేత సంబంధిత అనారోగ్య కారణాలను ప్రత్యేకంగా పరిగణించి వారి పింఛను అర్హత వయస్సును 65 సం. ల నుండి 50 సం. లకు తగ్గించడం జరిగింది.

## అంత్యోదయ అన్న యోజన పథకము

- 13,755 మంది నేత కార్మికుల కుటుంబాలకు అంత్యోదయ అన్న యోజన పథకము క్రింద లబ్ధి చేకూర్చడమైనది.

## ఆత్మహత్యలు చేసుకున్న నేత కార్మికుల కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా మంజూరు:

- ఆత్మహత్యలు చేసుకున్న నేత కార్మికుల కుటుంబాలకు రైతులతో సమానంగా రూ.1.50 లక్షలు ఎక్స్ గ్రేషియా మంజూరు చేయడం జరుగుతున్నది.
- గత ప్రభుత్వకాలంలో ఆత్మహత్యలు చేసుకున్న చేనేత, మరమగ్గముల కార్మికులకు కూడా **వర్తించునట్లు ది:1.04.1997 నుండి ఎక్స్ గ్రేషియాను** ఈ ప్రభుత్వము మంజూరు చేసినది.
- ఇప్పటి వరకు 310 కుటుంబాలకు ఆర్థిక సహాయం మంజూరు – తిరస్కరించబడిన 220 కేసులకు కూడా ప్రత్యేక సహాయంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఒక్కొక్క కుటుంబానికి రూ.25,000/- చొప్పన మంజూరు చేయడమైనది.

## బ్యాంకు ఆధారిత పథకములు

- ఆర్టిజాన్ క్రెడిట్ కార్డ్ పథకము, ప్రధాన మంత్రి రోజ్ గార్ యోజన, రాజీవ్ యువశక్తి, చేనేత గ్రూపుల క్రింద ఋణాలను మంజూరు చేయడము జరిగింది.

7

## ఋణమాఫీ పథకము:

- చేనేత సహకార సంఘాలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకులకు బకాయి పడ్డ ఋణాలు మరియు పి.ఎం.ఆర్.వై (PMRY), రాజీవ్ యువశక్తి (RYS) ఆర్టిజాన్ క్రెడిట్ కార్డు పథకాల ద్వారా బ్యాంకుల నుండి తీసుకున్న ఋణాల మాఫీకి తగు మార్గదర్శకములు సూచించుటకు అప్పటి గౌరవ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి అదేశముల మేరకు "గ్రూప్ ఆఫ్ మినిష్టర్స్ కమిటీ" ఏర్పాటు చేయడమైనది. తదనుగుణంగా బడ్జెట్ లో రూ.312.00 కోట్లు ఋణ మాఫీకై కేటాయించడమైనది.

- "గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్" అధ్యయనం చేసి ఇచ్చిన నివేదిక మేరకు, మరియు జరిగిన ఆలస్యాన్ని కూడా దృష్టిలో ఉంచుకొని, గౌరవ ముఖ్యమంత్రి డా. కొణిజేటి రోశయ్య గారు 31.03.2010 వరకు ఉన్న చేనేత ఋణాలను మాఫీ చేయుటకు ప్రభుత్వపరంగా నిర్ణయము తీసుకోవడం జరిగింది. దీని వలన సుమారు 1,50,000 మంది చేనేత కార్మికులకు ప్రయోజనము కలుగుతుంది.

ఈ విధంగా, మా ప్రభుత్వము చేసిన వాగ్దానాల మేరకు, చేనేత, మరమగ్గముల కార్మికుల సమగ్ర అభివృద్ధి మరియు సంక్షేమం కోసం, విభిన్న కార్యక్రమాలు అమలు చేస్తూ, దేశంలోనే మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శప్రాయంగా ఉన్నదని సగర్వంగా తెలియచేస్తున్నాము. చేనేత కార్మికుల సంక్షేమాన్ని, అభివృద్ధిని మా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని ప్రతి పక్షాలు చేసే విమర్శ పూర్తిగా నిరాధారం.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ఈ చేనేత కార్మికుల సమస్య చాలా తీవ్రంగా వుంది, సంక్షోభంలో కూడా వుంది..

మిస్టర్ ఛైర్మన్ : అందుకే క్లారిఫికేషన్ అడగమంది!

శ్రీ చేరుపల్లి సీతారాములుః మేము లెటరిచ్చిన తరువాత 25 శాతం రంగులు, రసాయనాల ధరలు పెరిగిపోయాయి. అంటే సంక్షోభముందంటే మరింత సంక్షోభంలోకి వస్తున్నాం. అందుకనే నేను తమరి ద్వారా మంత్రి గారిని కోరేదేమంటే ఈ 25 శాతం పెరిగినటువంటి ధరల్ని తగ్గించాల్సినటువంటి అవసరముంది. నూలు, రంగులు, రసాయనాల ధరలు తగ్గించండి. ఈవిధంగా తగ్గించడానికి ఏం చర్యలు తీసుకుంటారు? ఎప్పుడు తీసుకుంటారు? ఒక అంశాన్ని తెలియజేయాలని తమరి ద్వారా కోరుతున్నాను. ఇక ముఖ్యమైన విషయం ఇంకొకటేమంటే, ఈ కార్మికుల అప్పుల రద్దు. రూ. 312 కోట్ల అప్పులు మాఫీ. అనేక పోరాటాల ఫలితంగా అప్పుల మాఫీకి సంబంధించి శాసనసభలో ప్రకటన వచ్చింది. కానీ అది కూడా అస్పష్టంగా వుంది. నేను తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అందులో చెప్పిందేందనంటే, మార్చి 31 లోపు కొంతమంది చేనేత కార్మికులకు కొన్ని సహకార సంఘాలకు వర్తింపచేస్తామన్నారు. ఇది అన్యాయం సార్. ఎందుకంటే గత సంవత్సరమే ఓటాన్ అక్కౌంట్ బడ్జెట్‌లో పెట్టిన డబ్బులు ఇప్పటిదాకా ఇంకా అమలు జరగలేదు. ఇప్పుడు చెబుతున్నదేమంటే, మార్చి, 31 లోపు కొన్ని సంఘాలకు, కొంతమంది కార్మికులకు అంటున్నారు. మరి ఇప్పటిదాకా ఎందుకు అధ్యయనం చేయలేదు? ఎందుకు సమాచారాన్ని స్పష్టంగా ప్రకటించలేకపోయారు? ఈ కారణాలు కూడా తెలియజేయాలని కోరుతున్నాను.

మ. 1.20

చేనేత కార్మికులు సహకార సంఘాల నుండి తీసుకున్న అప్పులు రద్దు చేయాల్సిన అవసరం ఉంది. పిఎంఆర్‌వై, రాజీవ్ యువశక్తి, ఆర్టిజన్ క్రెడిట్‌కార్డులు అని ఉంది. చేనేత సహకార సంఘాల వలన చేనేత కార్మికులు అప్పులు తీసుకుని ఉన్నారు. ఆ సంఘాల ద్వారా అప్పు తీసుకున్న చేనేత కార్మికుల రుణాలు కూడా మాఫీ చేయాల్సిన అవసరం ఉంది. ఆ రకంగా జివో ఇవ్వకపోతే సమస్య వస్తుంది కాబట్టి ప్రభుత్వం దీనిపై వెంటనే తగుచర్యలు దిశగా చేపట్టాలని కోరుతున్నాను. అయితే ఇందులో ముఖ్యంగా పిఎంఆర్‌వై, రాజీవ్ యువశక్తి, ఆర్టిజన్ క్రెడిట్‌కార్డ్‌లకు సంబంధించి ప్రభుత్వం ఇచ్చిన వివరణ కేవలం చేనేతవృత్తికి సంబంధించిన అప్పులకు మాఫీకి వర్తిస్తుంది అన్నారు. మంజూరు ఇచ్చినపుడు చేనేత కార్మిక కుటుంబంలో ఏ వృత్తి చేసుకున్నా, ఏ వ్యాపారం చేసుకున్నా అప్పులు ఇవ్వాలని జివో ఇచ్చారు. ఎడిహెచ్ ద్వారా అమలు జరిగింది . ఇటువంటివాటికి వర్తింపజేయాలి. ఇచ్చేప్పుడు ఏపనయినా చేసుకోవచ్చని పిఎంఆర్‌వై క్రింద ఇచ్చారు . ఇపుడు చేనేత కోసం అయిన అప్పుమాత్రమే అంటున్నారు. ఇది చాలా అన్యాయం. ఇది వర్తింపజేయాలని కోరుతున్నాను. అదేవిధంగా ఆత్మహత్యలు చేసుకున్నవాళ్లకు ఎక్స్‌గ్రేషియా ఇస్తామని ప్రకటించారు. ప్రకటించాము, మంజూరుచేయడానికి డబ్బులు లేవని అన్నారు. ఆత్మహత్యలు చేసుకున్నవాళ్లకు డబ్బులు ఇవ్వకపోవడం బాధాకరమైన విషయం. ఇంతవరకు డబ్బులు ఇవ్వలేదు, ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నా డబ్బులు లేవు, రాలేదని అంటున్నారు . కాబట్టి ఆత్మహత్యలు చేసుకున్న చేనేత కార్మికులకు డబ్బులు ఎప్పటిలోగా ఇస్తారు ? చెప్పాలి . కేవలం ప్రభుత్వ ఆలోచన ఏమిటంటే, అప్పులు రద్దుచేస్తున్నామని చేతులు దులుపుకోడానికి ప్రయత్నం చేస్తున్నారు . దానికి సమస్య పరిష్కారం కాదు . విధిలేక ఈ సమస్యలకు ఏదో చేస్తున్నామని అంటున్నారు కానీ ఈ సమస్య పరిష్కారం కావాలంటే తక్షణమే అందరికీ పని కల్పించాలి . కూలి పెంచాలి, అమలుచేయాలి . ఎన్‌టి రామారావుగారు జనతా వస్త్రాలు పెట్టారు . దాని ద్వారా పెద్దమనుషులకు పని దొరికింది . పేదవాళ్లకు బట్టలు దొరికాయి . అందువలన జనతా వస్త్రాలు పునరుద్ధరణ చేయించి అందరికీ పనికల్పించి పేదవాళ్లకు బట్టలు ఇప్పించండి . ఉచిత హామీ పని క్రింద చేనేత వస్త్రాలు నేయించే ఆలోచన ప్రభుత్వానికి ఉందా ? అమలుచేస్తే చాలా ప్రయోజనం కలుగుతుంది కాబట్టి వెంటనే అమలుచేయాలని కోరుతున్నాను .

మంత్రిగారు అందరికీ అప్పు ఇస్తామని అన్నారు. ఇస్తామని చెప్పారు గానీ చేనేత కార్మికులకు ఏ బ్యాంకు అప్పు ఇవ్వడంలేదు. అప్పులు ఇస్తామని ప్రకటించడం కాదు. ఎంతమందికి అప్పులు ఇప్పించారో ప్రకటించాల్సిన అవసరం ఉంది. అప్పుల విషయంలో వివరాలు కావాలి. మా కోర్కె ప్రతి మగ్గానికి రూ. 1 లక్ష ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చి అప్పులు ఇస్తే తప్ప బ్యాంకు వాళ్లు అప్పులు ఇవ్వడంలేదు.

మిస్టర్ ఛైర్మన్: ఉపన్యాసం చెబుతారా ? క్లారిఫికేషన్ అడగండి. ఏమిటిది ?

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా, మంత్రిగారు అరగంట సేపు చెప్పారు. ఆ విధంగా వివరాలు తమరిద్వారా అడుగుతున్నాను. చాలా పెద్ద స్టేట్‌మెంట్ క్లారిఫికేషన్‌కు సమయం ఇవ్వకపోతే ఎట్లా ? నేను అడిగిన క్లారిఫికేషన్స్ అన్నింటికీ మంత్రిగారు సమాధానం చెప్పాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వర్లు: అధ్యక్షా, మంత్రిగారు టెక్స్‌టైల్స్ అండ్ అపెరల్ ప్రమోషన్ పాలసి, 2005-10 క్రింద మూడు అప్పెరల్ పార్క్‌లు అన్నారు డీటెయిల్స్ లేవు. వరంగల్ జిల్లాలో టెక్స్‌టైల్స్ అపెరల్ పార్క్ 2004 లో శంకుస్థాపన చేశారు. కానీ ఆ స్థలాన్ని అక్కడ 'కుడా' వారికి అమ్మివేయడం జరిగింది. అజాంజాహీ మిల్ స్థలంలో కూడా శంకుస్థాపన చేసిన తరువాత అప్పుడు అమ్ముకున్నారు. దానిపైన అక్కడ పనిచేసిన ఎంతోమంది చేనేత కార్మికులు అష్టకష్టాల పాలై ఉన్నారు. వెంటనే ఇందుకు సంబంధించిన వివరాలు ఇవ్వాలని కోరుతున్నాను. సీతారాములు గారు చెప్పినట్లు చేనేత కార్మికులు చాలా దారుణమైన పరిస్థితులలో, సమస్యలతో ఉన్నారు. దీనిపైన ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారి రుణాలను మాఫీ చేయాలని నేను డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ బొమ్మిడి నారాయణ రావు: అధ్యక్షా, ముందే జవాబులు చెప్పించేశారు. ఇక ప్రశ్నలు ఏమడుగుతాము ? ముందు ప్రశ్నలు అడిగిన తరువాత సమాధానం చెప్పి ఉంటే బాగుండేదని భావిస్తూ, నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు చెబుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: ఇది కాల్ ఎటెన్షన్, ముందు మినిస్టరు స్టేట్‌మెంట్ చేసిన తరువాత క్లారిఫికేషన్స్ అడుగవలసి ఉంటుంది.

శ్రీ బొమ్మిడి నారాయణ రావు: అధ్యక్షా, "మొదలు బట్టలేదు, చివర బట్టలేదు, నడిమిబట్టకట్ట నగుబాటు కాదయా " అని ప్రజాకవి వేమనగారు అన్నారు. మనిషి పుట్టిన రోజు నుండి చచ్చేవరకు చుట్టుకునేది బట్ట. భారతదేశంలో వ్యవసాయం తరువాత అధికసంఖ్యలో చేనేత కార్మికులు కులవృత్తిగా స్వీకరించి 'కులవృత్తికి సాటిరాదు గువ్వలచెన్నా' అని జీవనోపాధి ప్రారంభించారు. ఈ టైంలో గాంధీగారు వచ్చి ఏమయ్యా, నాకు సమరం చేయడానికి అస్త్రం కావాలి, నీ దగ్గర చూస్తే రాట్నం కనిపిస్తుంది ఇచ్చేయమని అడిగారు. పాపం నేత కార్మికుడు అడిగారు కదా అని రాట్నం ఇచ్చాడు. స్వాతంత్ర్య సమరానికి ఆ విధంగా రాట్నం పట్టుకుని పోయారు. వాడికి ఎలాగూ లేకుండా పోయింది. తరువాత బ్రిటిష్‌వారు స్వాతంత్ర్యం ఇచ్చి వెళ్లిపోతూ, అగ్గిపెట్టెలో చీరను

పెట్టేవిధంగా నేసే మేధస్సుగల కార్మికులు ఇక్కడవున్నా రు, ఈ కోహినూరు వజ్రంతోపాటు పట్టుకునిపోతే బాగుంటుందని మగ్గాలు పట్టుకుని పోయారు . అక్కడ రాట్నం లేదు, ఇక్కడ మగ్గం లేదు . ఆ మధ్య మంత్రివర్యులు పర్యవేక్షణ చేయాలని ముఖ్యమంత్రిగారు పంపారు . మంత్రివర్యులు వెళ్లి అక్కడ రాట్నం లేదు, మగ్గం లేదు ఏమిచేద్దామని ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చి చచ్చిపోయిన వాళ్లంతా చేనేత కార్మికులే అనే తీర్మానం వచ్చి చేశారు . ముఖ్యమంత్రిగారు ఇది బాగాలేదు , పునశ్చరణ చేద్దామని రోశయ్యగారు బయలుదేరారు . ఇదేదో సమగ్రమైన ఆలోచన వచ్చింది మంచి చేస్తారని అనుకున్న చేనేత కార్మికుడు ఆయన రాగానే ఇంట్లోకి తీసుకుని వెళ్లి మంచంమీద కూర్చోబెట్టి టీ ఇచ్చారు . రోశయ్య గారు టీ తాగితే, నా పరిస్థితులు అవగాహన చేసుకున్నారు . నాకు 50 సంవత్సరాల అనుభవం ఉందని చెబుతూ, తప్పకుండా పరిష్కారం చేస్తానని చెప్పి టీ తాగి వెళ్లారు . ఆ విధంగా నేత కార్మికుడు తాగే టీ లాక్కున్నారు . కొణిజేటిలో టీ ఉంది కాబట్టి ఆయనతో టీ వెళ్లిపోయింది . తాగడానికి టీ లేకుండా పోతే, సాయంత్రం పడుకుందామని అనుకుంటే శయ్య లేదు . ఏది, నా (*) ఏమయింది అంటే (*) ఈనాడు చేనేత కార్మికుడు ప్రభుత్వం కాపాడవలసిన పరిస్థితిలో ఉన్నాడు . దయచేసి వారు బ్రతకడానికి దారి చూపించాలి . అతనిని బ్రతికించాలని డిమాండ్ చేస్తున్నాను .

( పాలకపక్షం నుండి అభ్యంతరం )

శ్రీ వై. శివరామి రెడ్డి : (*) తీసుకుని, కన్నీళ్లు పెట్టించే అలవాటు చంద్రబాబుకు ఉంది . రోశయ్యగారికి లేదు .

మ.1.30

( ట్రెజరీ బెంచెస్ నుంచి తీవ్ర అంతరాయం )

శ్రీ బి. మోహన్ రెడ్డి : రోశయ్య గారిని ఆ విధంగా ప్రధాన ప్రతిపక్ష సభ్యులు అలా అనడం మంచిది కాదు.

MR. CHAIRMAN: I will correct the records.

( తెలుగుదేశం సభ్యులచే అంతరాయం )

( శ్రీ వై.శివరామిరెడ్డిచే అంతరాయం )

అవసరం లేదు. ఆయన నోరు జారారు. I have removed that and I have corrected the records.

( తిరిగి అంతరాయం )

శ్రీ బి. మోహన్ రెడ్డి : సర్, ఇది పెద్దల సభ కాబట్టి అందరూ కూడా ముఖ్యమంత్రి గారిని గౌరవించాలి.

(*) Expunged as ordered by the Chair

శ్రీ బి. శ్రీనివాసరెడ్డి : నూలుపై 10 శాతం సబ్సిడీని ప్రభుత్వం 1-1-08 నుంచి ఇస్తోంది. నూలు ధరలను అదుపు చేయడానికి చర్యలు కూడా తీసుకోవడం జరిగింది. ఈ అంశం కేంద్ర ప్రభుత్వ పరిధిలో వుంటుంది. టెక్స్‌టైల్ కమిషన్ స్పిన్నింగు మిల్లుల యజమానులతో గత మాసంలో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి తగు చర్యలను తీసుకోవడం జరిగింది.

చేనేత ఉత్పత్తులపై ఆధారపడి వున్న వారు తీసుకున్న రుణాలను మాఫీ చేయడం జరుగుతుంది. ఆ రోజు చెప్పిన మాట ప్రకారం ఎవరైతే రుణాలు తీసుకున్నారో, అప్పటికి వున్న రుణాలను మాత్రమే మాఫీ చేయడం జరుగుతుంది. గ్రూపాఫ్ మినిస్టర్స్ కలిసి చర్చించుకుని, నలుగురు సభ్యుల కమిటీని వేసి పలు విధాలుగా చర్చించిన మీదట అఖిల పక్ష నాయకులందరితో చర్చించిన మీదట రుణ మాఫీ విషయంలో ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది.

ఆర్టిజాన్ క్రెడిట్ కార్డుల మీద, పిఎంఆర్‌పై క్రింద, రాజీవ్ యువశక్తి క్రింద, సొసైటీల నుంచి తీసుకున్న రుణాలను అన్నిటినీ మాఫీ చేయడం జరుగుతుంది. నిన్న సిపిఐ నారాయణ గారు బోగస్ సొసైటీలకు రుణాలు ఎందుకు ఇస్తున్నారని అడగడం జరిగింది. జిల్లాలలో వున్న కలెక్టర్లను చైర్మన్‌లుగా పెట్టి, ఆ జిల్లాలో వున్న సొసైటీలను పరిశీలింపజేసి, ఏ సొసైటీలు అయితే కరెక్టుగా ఆపరేట్ చేస్తున్నాయో, వారికి రుణాలను మాఫీ చేయడం జరుగుతుంది. సహకార రుణాలను టోటల్‌గా మాఫీ చేయడం జరుగుతుంది.

ఇందాక బొమ్మిడి నారాయణరావు గారు మాట్లాడుతూ, రోశయ్య గారు టీ త్రాగారని చెప్పారు. రోశయ్య గారు టీ త్రాగిన తరువాత రూ.312 కోట్ల రుణాలను మాఫీ చేస్తున్నారు. మరి గతంలో చంద్రబాబు నాయుడు గారు టీ త్రాగినా చేనేత కార్మికులకు కొంచం కూడా మేలు చేయలేదు. చేనేత కార్మికులు చనిపోతే ఎక్స్‌గ్రేషియా క్రింద ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. కాని ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత గతంలో చనిపోయిన వారికి కూడా ఎక్స్‌గ్రేషియా ఇవ్వడం జరిగింది.

శ్రీ చేరుపల్లి సీతారాములు : మీరు అనౌన్స్ చేస్తున్నారు కాని, డబ్బులు రిలీజ్ చేయడం లేదు.

శ్రీ బి. శ్రీనివాసరెడ్డి : ఇప్పటికి 312 మందికి డబ్బులు ఇవ్వడం జరిగింది. మొన్న చీరాలలో నలుగురు చనిపోతే రూ.1.5 లక్షలు ఇవ్వడం జరిగింది. లేటెస్ట్‌గా జరిగిన వాటికి కూడా డబ్బులు ఇవ్వడం జరిగింది. ప్రాబ్లమ్స్ ఎక్కడైనా స్పెసిఫిక్‌గా వుంటే, మా దృష్టికి తీసుకువస్తే, మేము తప్పకుండా చర్యలు తీసుకుంటాము. మీ దగ్గర ఆ లిస్టు వున్నట్లయితే నాకు పంపించండి, నేను తప్పకుండా చర్యలు తీసుకుంటాను.

అధ్యక్షా, సభ్యులు టెక్స్‌టైల్ పార్క్ గురించి అడిగారు. టెక్స్‌టైల్ పార్క్ నిర్మాణం విషయంలో ప్రభుత్వం ఒక నిర్ణయానికి రావలసి వుంది, ఆ విషయం ప్రభుత్వ పరిశీలనలో వుంది. అయితే రుణాల మాఫీ విషయానికి సంబంధించి, గతంలో దివంగత ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు చేనేతకారులకు ఇచ్చిన రుణాలను మాఫీ చేయాలని చెప్పిన మాటకు కట్టుబడి, వారి హామీని అమలు చేయాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రోశయ్య గారు, ఈ రోజు మన రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులలో వున్నప్పటికీ, చేనేతను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో, చేనేత మీద వారికి వున్న అభిమానంతో రుణాలను మాఫీ చేస్తున్నారు. ఈ నలుగురు

సభ్యుల కమిటీ ఇంకా కొన్ని రికమండేషన్లు చేయడం జరిగింది, ఆ ప్రకారంగా చేనేత కార్మికులను ఆదుకోవడం జరుగుతుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటూ నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు : సర్, మంత్రి గారి సమాధానం మాకు సంతృప్తికరంగా లేదు. మేము అడిగిన వాటికి దేనికీ సమాధానం రాలేదు. కాబట్టి మేము వాకౌట్ చేస్తున్నాము.

( సిపిఐ-ఎం పార్టీకి చెందిన సభ్యులు సభనుంచి వాకౌట్ చేసారు )

MR CHAIRMAN: Now reply by the Hon'ble Minister for Civil Supplies. Let's complete the agenda.

<u>లఘుచర్చ</u>

<u>ధరల పెరుగుదలపై లఘుచర్చకు మంత్రి ప్రత్యుత్తరం</u>

(మిస్టర్ డెప్యూటీ చైర్మన్ అధ్యక్ష స్థానంలో వున్నారు )

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, ధరల పెరుగుదలకు సంబంధించి, వెంకటేశ్వర్లు గారు, చంగల్‌రాయుడు గారు, మోహన్‌రెడ్డి గారు, భానుప్రసాద్ గారు, లక్ష్మణరావు గారు, సుబ్బారెడ్డిగారు, రాజు గారు, శర్మగారు ప్రస్తావించడం జరిగింది. ధరలు పెరిగాయి, పెరిగిన ధరలను తగ్గించాలి అనే మాటను అందరూ మాట్లాడుతున్నారు. ధరలు ఎందుకు పెరిగాయో తెలుసుకోకుండా ధరలు తగ్గించాలంటే, అది సాధ్యం కాదు.

ధరల పెరుగుదలకు సంబధించి రెండు విషయాలు వున్నాయి. ఒకటి, ధరల పెరుగుదల, రెండోది వస్తువులు అందుబాటులో వుండాలి. ఈ రెండూ ప్రధానమైనవి. మనం డబ్బు పెట్టినా, ఆ వస్తువు మార్కెట్‌లో అందుబాటులో వుండాలి. ఇది పెద్దల సభ, ఇక్కడ వున్న సభ్యులందరరూ అనుభవజ్ఞులు, నిష్ణాతులైన వారు కాబట్టి ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను.

మ. 1.40

ఇందాక సభ్యులు మాట్లాడుతూ, ప్రభుత్వం ఏమీ చేయడం లేదు. ధరలు పెరుగుతున్నాయని అన్నారు. గతంలో చూసినట్లయితే, స్వాతంత్ర్యం వచ్చిన రోజులలో దాదాపు 30 కోట్ల జనాభా ఉంటే, అప్పుడు అందరికి ఆహార సరఫరా సరిపడా లేదు. అమెరికా వంటి ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకొనేవారము. చివరకు ఉప్మా రవ్వ, పాల పొడితోసహా దిగుమతి చేసుకొనేవారము. 1968-69లో మేము కూడా పాఠశాల విద్యార్థులుగా ఉన్నప్పుడు తిన్నాము. ఇప్పుడు 115 కోట్ల జనాభా అయింది. భారతదేశంలో ప్రధానమైన ఆహారం గోధుమలు, బియ్యానికి సంబంధించి ఈనాడు గోడౌన్‌లలో లక్షలాది మెట్రిక్ టన్నులు పెద్ద ఎత్తున నిల్వలు ఉన్నాయి. ఇది ఎలా ఉందని చూసినట్లయితే, పెట్టుబడిదారుడైన వ్యవసాయ దారుడికి మనం వ్యవసాయం లాభసాటిగా ఉండే పరిస్థితిని కల్పించడమే. ఆనాడు శ్రీమతి ఇందిరాగాంధి హరిత విప్లవం ద్వారా పెద్ద ఎత్తున ఉత్పత్తికి ప్రాధాన్యత ఇచ్చిన కారణంగా ఈరోజు 115 కోట్ల జనాభా ఉన్నా ఆహార కొరత లేదు. అయినా ధరలు ఎందుకు పెరిగాయని అనవచ్చు. దీనికి ప్రధానంగా డిమాండ్ అండ్ సప్లై కారణం.

ఇప్పటి రాష్ట్ర జనాభా 8 కోట్లుకాగా, బియ్యానికి సంబంధించి 142 మెట్రిక్ టన్నులు ఉత్పత్తి అయితే 8 కోట్ల జనాభాకి జాతీయ స్థాయిలో స్టాటిస్టికల్ రిపోర్ట్ ప్రకారంగా మనిషికి 10 కేజీలు స్టాండర్డ్. మనకు కావలసినది 80 లక్షల మెట్రిక్ టన్నులు. ఈనాడు రేషన్ షాపుల ద్వారా సంవత్సరానికి 35 లక్షల మెట్రిక్

టన్నులు ఇస్తున్నాము. మొత్తం డిమాండ్‌కి అవసరమైన బియ్యానికి సంబంధించి దాదాపు 40 శాతం వరకూ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం ద్వారా రెండు రూపాయలకు కిలో బియ్యం ఇస్తున్నాము. దేశంలోనే కాదు, ప్రపంచంలో ఏ రాష్ట్రంలో కూడా ఈ ప్రభుత్వం ఇంత శాతం పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టం ద్వారా ఇచ్చినట్లుగా ఎక్కడా లేదు.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : అధ్యక్షా, వారు చెప్పింది కరెక్ట్ కాదు. 90 శాతం కేరళ, మిగతా రాష్ట్రాలలో పిడిఎస్., క్రింద కవర్ అవుతోంది. మంత్రిగారు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు.

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, నేను క్వాంటిటి చెబుతున్నాను. వారు చెప్పిన విషయం కూడా చెబుతాను. భారతదేశంలో ఏ రాష్ట్రంలో అయినా క్వాంటిటి వైజ్ చూసినట్లయితే, మూడు వేల కోట్ల రూపాయల సబ్సిడీ ఇచ్చిన రాష్ట్రం మరొకటి లేదు. కందిపప్పు విషయం పరిశీలిస్తే, మనకు కందిపప్పు 4,39,000 మెట్రిక్ టన్నులు అవసరం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారి ఆధ్వర్యంలో, మన రాష్ట్రానికి 4,39,000 మెట్రిక్ టన్నులు అవసరమయితే, అందులో సుమారు 2 లక్షల మెట్రిక్ టన్నులు ఇతర దేశాల నుండి టెండర్ ద్వారా ఇంపోర్ట్ చేసుకొని 2 లక్షల మెట్రిక్ టన్నులు సప్లై చేయడం జరిగింది. 25 శాతం కందిపప్పు పిడిఎస్., ద్వారా సరఫరా చేయడం జరిగింది. ధరలు ఎందుకు పెరిగాయని అంటే, ప్రధానంగా డిమాండ్, సప్లై చూసినట్లయితే, డిమాండ్ పెరుగుతోంది. దానికి కారణం, గౌరవసభ్యులు మాట్లాడినప్పుడు చెప్పాను. స్టాటిస్టికల్ రిపోర్ట్స్ చెప్పాను. గ్రామస్థాయిలో ఉన్న అధిక శాతం జనాభా ఒకప్పుడు పేదరికం వల్ల ఆదాయం లేని కారణంగా తినే పరిస్థితి లేదు. ఈనాడు ఈ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సాంఘిక కార్యక్రమాలు, దానితోబాటు ఎంప్లాయిమెంట్ గ్యారెంటి స్కీమ్ వల్ల, మినిమం వేజెస్ ఒకప్పుడు రూ.5లు, రూ.10 లు ఉంటే ఈ రోజు రూ.100కి రోజు కూలి రావడం ద్వారా గ్రామీణ స్థాయిలో వారికి ఆదాయం పెరిగింది. అందువల్ల వస్తువుల డిమాండ్ పెరిగింది. అందరు కూడా దీనిని అభినందించాలి. ఆదాయం పెరగాలి. మనం సపోర్ట్ చేయాలి ఈ పర్చేజింగ్ పవర్ పెరిగింది కాబట్టి ఆ విధంగా స్టాండర్డ్ ఆఫ్ లీవింగ్ పెరగాలని ప్రొగ్రెసివ్ థింకింగ్ ని ఆహ్వానించాలని కోరుతున్నాను. డిమాండ్ పెరిగింది. జనాభా, డిమాండ్, సప్లైకి సంబంధించి చూడాలి. సప్లై విషయంలో ఎంత ఉత్పత్తి చేసినా ఇంకా సరిపోవడం లేదు. పెంచడానికి ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేసినా, ఎప్పటికప్పుడు ప్రకృతి కూడా అడ్డు పడుతోంది.

గత సంవత్సరం కరవు వల్ల, ఎంతో పంట నష్టపోయాము. దిగుబడి తగ్గిపోయింది. కందిపప్పుకి సంబంధించి చూస్తే, ఈ ధరల పెరుగుదల మన రాష్ట్రానికి సంబంధించిన అంశం కాదు. భారతదేశానికి కాదు. గ్లోబల్ ఫినామినా. అంతర్జాతీయ స్థాయిలో కందిపప్పును ఆఫ్రికన్ దేశాల నుండి ఇంపోర్ట్ చేసుకుంటున్నాము. పంచదారను ఇతర దేశాల నుండి ఇంపోర్ట్ చేసుకుంటున్నాము. ఇది రాష్ట్రానికి సంబంధించిన సమస్య కాదు. నేషనల్ ఫినామినా. పెద్ద ఎత్తున దీనిని చూడవలసిన అవసరం ఉంది. ఒక వైపు కరవు వచ్చి పంటలు దెబ్బతింటే, మరొక వైపు వరదలు వచ్చి పంట నష్టపోయాము. ఆశించిన మేరకు ఉత్పత్తి రాని కారణంగా డిమాండ్ పెరిగింది. ఉత్పత్తి తగ్గింది. డిమాండ్, మరియు సప్లైలో వ్యత్యాసం వస్తోంది. కాబట్టి సాధారణంగా ధరలు పెరుగుతాయి. ఇది ఈ నాటి సమస్య కాదు. పురాణాల నాటి చరిత్ర మనకు ఉంది. ఆనాటి శాస్త్రవేత్తలు చెప్పింది ఏమిటంటె, ఒకవైపు తినడానికి అవసరమైన ప్రధానమైన బియ్యం, పప్పులు, మొదలగు వాటికి సంబంధించి ఉత్పత్తిదారులైన రైతాంగంపై మనం ప్రాధాన్యత కొంతవరకూ ఇవ్వడం లేదు.

కమర్షియల్ క్రాప్స్ విషయానికి వస్తే, పత్తి, పొగాకు, ఏది పంట వేస్తే లాభదాయకమో ఆ కోణంలో వ్యవసాయదారులు వెళతారు. పత్తి, పొగాకు ప్రపంచ స్థాయిలో పెరిగినప్పుడు వ్యవసాయదారులు దానినే ఉత్పత్తి చేస్తారు. ఉత్పత్తి తగ్గుతూ ఉంటే, మనకు ఆ వస్తువు అవసరం ఉంటే సదరు వస్తువు ధర పెంచాలి. మినిమం సపోర్ట్ ప్రైస్ పెంచాలి. అందువల్ల రైతుకు ఆదాయం ఉంటుంది. రైతుకు లాభసాటి ఉన్నప్పుడే ఉత్పత్తి పెరుగుతుంది కాబట్టి ఈ సపోర్ట్ ప్రైస్ పెంచుతున్నాము. అందరూ కోరుతున్నది కూడా అదే. అవసరమైన వస్తువులు లభించడం ముఖ్యమైనది. మినిమం సపోర్ట్ ప్రైస్ లేకుంటే ఇబ్బంది. నాకన్నా పెద్దవారు ఇక్కడ చాలా మంది ఉన్నారు. వారందరికి తెలుసు. ఒకప్పుడు జొన్నలు, రాగులు మొదలైనవి పండించేవారు. వాటిని ఈనాడు ఎక్కడయినా పండిస్తున్నామా? దానికి కారణం డిమాండ్ తగ్గడం, రేటు తగ్గడం, ఉత్పత్తి పడి పోవడం, వీటివల్ల అవి అసలు కనబడకుండా పోయే పరిస్థితి ఉంది.

మ.1.50

ప్రధానంగా ప్రజలకు అవసరమైన వాటికి సంబంధించి కనీస మద్దతు ధర పెంచిన కారణంగా కూడా రేట్లు పెరుగుతున్నాయి. గత సంవత్సరం 4.4 లక్షల టన్నుల కందులు అవసరముంటే మనకు 1.50 లక్షల టన్నులు మాత్రమే దిగుబడి వచ్చింది. ఇంత పెద్ద ఎత్తున డిమాండ్‌కు, సప్లయ్‌కు తేడా ఉన్నందున కందిపప్పు ధర విపరీతంగా పెరిగింది. కిలో రూ.80లు, రూ.90లు దాకా అమ్మింది. దీని ధర తగ్గించాలంటే డిమాండ్‌కు తగ్గ సప్లయ్‌ను పెంచాలి కాబట్టి కనీస మద్దతు ధరను పెంచాలని భావించి గతంలో క్వింటాలు రూ.1300లుగా ఉన్న కందుల కనీస మద్దతు ధరను రూ.3500లకు పెంచడం జరిగింది. రూ.3500లకు మద్దతు ధరను పెంచడం కారణంగా కూడా మనకు కొంత ఉత్పత్తి పెరిగింది. అలాగే, జాతీయ స్థాయిలో ఇతర రాష్ట్రాలలో కూడా కందుల దిగుబడి పెరిగిన కారణంగా రూ.80లు, రూ.90లు ఉన్న కందిపప్పు ఈనాడు రూ.55లకు దిగి వచ్చింది. దీనిని గమనించాలని కోరుతున్నాను.

ఒక వైపున వ్యవసాయం లాభసాటిగా ఉండేటట్లు చూడాలంటే, రైతాంగం పండించిన పంటకు మద్దతు ధరను పెంచాలి. గత ఐదారు సంవత్సరాల క్రిందట అంటే 2002-03 సంవత్సరాల కాలంలో వరికి రూ.540లు మద్దతు ధర ఉన్నప్పుడు ఆనాడు మార్కెట్‌లో మామూలు బియ్యం ధర కిలో రూ.15లు, రూ.16లు ఉంది. రూ.540లు మద్దతు ధర ఉన్నప్పుడు మార్కెట్‌లో బియ్యం ధర రూ.15,16లు ఉంటే ఈనాడు వరికి ఉన్న కనీస మద్దతు ధర రూ.1030ల ఉంటే, దామాషా ప్రకారం బియ్యం ఏ రేటులో ఉండాలి?

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : (మైక్ లేకుండా) అధ్యక్షా, బిపిటీ బియ్యం రూ.21లు ఉండాలి కాని రూ.40లు కాదు. మంత్రి గారు వాస్తవాలు చెప్పడం లేదు. బియ్యం ఎక్కువ తింటున్నారని అంటున్నారు. గతంలో ఒక మనిషి సంవత్సరానికి 197 కిలోలు బియ్యం తింటే ఇప్పుడు 175 కిలోలకు తగ్గిపోయింది. మనిషి తినే బియ్యం క్వాంటిటీ తగ్గి పోయింది.

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, సభ్యులు దయచేసి 10 నిమిషాలు ఓపికతో నేను చెప్పేది వింటే.. with statistics, if you have patience to hear, I will tell. అన్ని ఫిగర్స్ చెప్పగలను. సభ్యులు వినడానికి ఓపిక ఉంటే సభ్యులు అడిగిన ప్రతి అక్షరానికి అంకెలతో సహా సభ్యులు తృప్తి చెందేవరకు సమాధానం చెప్పగలను. I can, I will prove it and explain it.

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

సభ్యులు ముందు నేను చెప్పేది వినాలి.

(సభ్యులు శ్రీ బి. నారాయణరావు గారి నుండి అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : (నారాయణరావు గారిని ఉద్దేశించి) మాట్లాడడం మీ ఇష్టమే అయితే మేము వెళ్లి పోతాం. మీరే మాట్లాడండి. నారాయణరావు గారూ దయచేసి కూర్చొండి.

శ్రీ బొమ్మిడి నారాయణ రావు : అధ్యక్షా, మా విన్నపాన్ని తెలియచేస్తున్నాం. అధికార పక్ష సభ్యులు ఎంతమంది ఉన్నారో చూడండి.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, మంత్రి గారు చాలా శ్రమ తీసుకొంటున్నారు. ధరలు ఎందుకు పెరిగాయో సమర్థిస్తూ కారణాలన్నీ చెప్పుకుంటూ వస్తున్నారు. మనకు ఇక్కడ కావలసింది పెరిగిన ధరలను అరికట్టడానికి ప్రభుత్వం ఏ ప్రయత్నాలు చేయాలి? ధరలు పెరిగాయని మీరు, మేము, అందరం అంగీకరిస్తున్నదే. ధరలు పెరగడానికి కారణాలుగా మంత్రి గారు ఇప్పటివరకు చాలా చెప్పారు. ఇంకా చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. సమయం చాలా తక్కువగా ఉంది కాబట్టి ధరల పెరుగుదలను అరికట్టడానికి ప్రభుత్వం ఏమేమి చర్యలు తీసుకున్నారో, ఇంకా ఏమేమి చర్యలు తీసుకోబోతున్నారో తెలియచేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు ధరలు ఎందుకు పెరిగాయో అందరికీ తెలుసు అంటున్నారు కాబట్టి ప్రభుత్వం దగ్గర ఉన్న స్టాటిస్టిక్స్ ప్రకారం ఫాక్ట్స్ చెబుతున్నాను. గత ఐదు సంవత్సరాల క్రితం వరికి కనీస మద్దతు ధర రూ.540లు ఉన్నప్పుడు బియ్యానికి మార్కెట్‌లో ఏ రేటు ఉంది. ఈనాడు మద్దతు ధర రూ.1030లు ఉన్నప్పుడు మార్కెట్‌లో బియ్యానికి ఏ రేటు ఉంది? దీనిని పోల్చుకోవాలని కోరుతున్నాను. ముందు నిన్న సభ్యులు మాట్లాడినప్పుడు అడిగిన వాటికి సమాధానం చెబుతూ తరువాత వ్యక్తి గతంగా ఎవ్వరెవ్వరు ఏమి మాట్లాడారో వాటికి కూడా సమాధానం చెబుతాను. దయచేసి సభ్యులు ఓపికతో వినాలి.

అసలు ధరలు ఎందుకు పెరిగాయో అనేది తెలుసుకోకుండా, కారణాలు తెలుసుకోకుండా ధరలను తగ్గించడమనేది సాధ్యం కాదు. సభ్యులు ఒప్పుకుంటే ధరలు తగ్గించడానికి మార్గాలున్నాయి. వాటి గురించి చివరిలో చెబుతాను. ఒకనాడు రైతు ఎకరానికి మూడు, నాలుగు వేలు పెట్టుబడి పెడితే ఈనాడు ఎకరానికి పది, పదిహేను వేలు దాకా పెట్టుబడి పెడుతున్నాడు. ఎకరానికి పదిహేను వేలు పెట్టుబడి పెట్టి పండించినప్పుడు ఆ పంటకు గిట్టుబాటు రేటు ఇవ్వాలా? వద్దా? ఈనాడు ప్రిఫర్డ్ వెరైటీస్ గురించి రూ.35లు, రూ.40లు ఉందని మాట్లాడుతున్నారు.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, మంత్రి గారు ఇంకా ప్రొలాంగ్ చేసుకుంటు పోతున్నారు. ధరల పెరుగుదలను అరికట్టుటలో తీసుకుంటున్న చర్యలను గురించి సరైన కారణాలు చెప్పలేని స్థితిలో మంత్రి గారు ఉన్నారు. ధరలు తగ్గించడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల గురించి మంత్రి గారు ఏమి మాట్లాడడం లేదు.

చివరికి ఎప్పుడో సాయంత్రం ఐదారు గంటలకు చెబుతామంటున్నారు. అప్పటి వరకు మేము సిద్ధంగా లేము. మంత్రి గారి దగ్గర సమాధానం లేనట్లు తెలుస్తోంది. ఈ ప్రభుత్వం ధరలను అరికట్టడంలో పూర్తిగా విఫలమయ్యింది. ధరలను అరికట్టడంలో ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదు. దీనిలో అంకితమైన జ్ఞానం ఏ మాత్రం లేదు. ఎంతసేపటికి ధరల పెరుగుదలకు కారణాలు అవి, ఇవి అని చెబుతున్నారు తప్ప దీనిని అరికట్టేందుకు చర్యలు ఏమి తీసుకుంటారనే దాని మీద రెండు సార్లు అడిగినా చెప్పడం లేదు. మంత్రి గారు ఇంకా ఆ పాయింట్‌లోకి రావడం లేదు. మంత్రి గారి దగ్గర సమాధానం లేదు. ఎట్టి పరిస్థితులలోను ధరలను తగ్గించడానికి ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. వారి దగ్గర సమాధానం కూడ లేదు కాబట్టి ప్రభుత్వ వైఖరికి నిరసనగా తెలుగుదేశం తరపున వాకౌట్ చేస్తున్నాం.

(ఈ సందర్భంలో తెలుగుదేశం సభ్యులతోపాటు, సీపీఐ(ఎం) సభ్యులు శ్రీ చేరుపల్లి సీతారాములు కూడా ప్రభుత్వ వైఖరికి నిరసనగా వాకౌట్ చేస్తున్నామంటూ బయటకు వెళ్లారు.)

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, ఇది చాలా అన్యాయం. దీనిని పారిపోవడం అంటారు. వాకౌట్ అనరు.

మిస్టర్ డెప్యూటి ఛైర్మన్ : వాళ్ల ఉద్దేశ్యం అది.

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, వాస్తవాలు వినే ఓపిక లేక..

(ఈ దశలో సభ్యులు శ్రీ ఎం.వి.ఎస్. శర్మ గారి నుండి వాస్తవాలు చెప్పడం లేదంటూ అంతరాయం)

మిస్టర్ డెప్యూటి ఛైర్మన్ : శర్మ గారూ దయచేసి కూర్చొండి.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, ధరలను అదుపు చేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు బాగానే ఉన్నాయి కాని దొంగ నిల్వలను అరికట్టడానికి ఏ చర్యలు తీసుకున్నారో సూటిగా సమాధానం చెప్పాలని కోరుతున్నాను. దొంగ నిల్వలను రైతుల ఇళ్లలో కూడా పెట్టి అమ్ముతున్నారు. ఇది కీలకమైన అంశం. రెండవది, కూరగాయలు ధరలు పెరిగినప్పుడు కూరగాయల ఉత్పత్తి పెరగడానికి ప్రత్యేకంగా ఏమి చేశారు? మూడవది, చౌక ధరల దుఖాణాల ద్వారా అన్ని వస్తువులను సరఫరా చేస్తే సమస్య పరిష్కారమవుతుంది కాబట్టి ఆలోచించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా,సభ్యులు అడిగిన దాని ప్రకారం ప్రతి దానికి సమాధానాలు చెప్పేటప్పుడు వాస్తవాలు వినే ఓపిక కూడా ఉండాలి. మద్దతు ధర గురించి నిన్న సభ్యులు మాట్లాడినప్పుడు, కనీస మద్దతు ధరగా నిర్ణయించిన రూ.1030లకు భారత ఆహార సంస్థ ధాన్యాన్ని కొని బియ్యంగా మార్చిన తరువాత మనం వాటిని భారత ఆహార సంస్థ నుండి కొంటే ప్రభుత్వానికి కిలోకు రూ.21.40 పైసలు పడుతోంది. వరదలు వచ్చినప్పుడు పది వేల మెట్రిక్ టన్నులను భారత ఆహార సంస్థ ద్వారా కొంటే రూ.21.40 కోట్లను పౌరసరఫరాల సంస్థ భారత ఆహార సంస్థకు చెల్లించడం జరిగింది. అంటే ఇది ప్రభుత్వ సంస్థ. ఎఫ్.సీ.ఐ రాష్ట్ర ప్రభుత్వం పెట్టింది కాదు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో కొన్ని దశాబ్దాల నుండి నడుస్తున్నటువంటి సంస్థ. భారత ఆహార సంస్థ నుండి బియ్యాన్ని కొంటే రూ.21.40 పైసలు పడితే, అదే ఈనాడు ప్రిఫర్డ్ వెరైటీ బీపీటీలు

కాని, సోనా మసూరిని కాని రైతాంగం మార్కెట్‌లో రూ.1300, రూ.1400, రూ.1500లకు అమ్ముకున్నారు. దానికి సంబంధించి లెక్కలున్నాయి. ఏ మార్కెట్‌లో ఎంత క్వాంటిటీ ఏ రేటుకు కొన్నారో చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. దీనిని కాలిక్యులేట్ చేసుకొంటే వారికే తెలుస్తుంది. రూ.1300లకు, రూ.1400లకు ధాన్యాన్ని కొన్నప్పుడు ఏ రేటుకు బియ్యం వర్కవుట్ అవుతుందనేది సభ్యులే ఆలోచించాలి.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : అధ్యక్షా, కిలో బియ్యం రూ.24లకు వర్కవుట్ అవుతుంది. మా దగ్గర లెక్కలున్నాయి కాబట్టి చెబుతున్నాను. మీ ప్రభుత్వం ఆ రకంగా ఎందుకు అమ్మించడం లేదని అడుగుతున్నాం.

మ. 2.00

శ్రీ జూపల్లి కృష్ణారావు : శర్మగారూ! ఒక్క నిముషం నేను చెప్పేది వినండి. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారు కొని సప్లై చేసినటువంటి రేటు రూ.1030లు. మార్కెట్ ఫీజు, మండీ లేబర్, మిల్లింగ్ ఛార్జెస్, వ్యాట్ మున్నగునవన్నీ కలుపుకొని రూ. 1030లకు రూ.25.40పై. అయినప్పుడు మరి 1300, 1400 ఉన్నప్పుడు ఆ ప్రపోర్షన్ రేటు పెరుగుతుందా, పెరగదా? ఇకపోతే రెండవ విషయం ఏమంటే ...

శ్రీ పాలడుగు వెంకట్రావు (అసెంబ్లీ) : మీరు చెప్పినవాటికి మేము సమ్మతిస్తాము, కానీ మంత్రిగారు ఒక్క విషయం మీరు రియలైజ్ కావాలి. ఇంతకుముందు మీరు చెప్పిన వెయ్యి రూపాయలకు, రెండువేల రూపాయలకు ఎఫ్‌సిఐ వారి అడ్మినిస్ట్రేటివ్ ఛార్జెస్‌కి తేడా పది రూపాయలు ఉన్నది. అంటే పది రూపాయలకు కొంటే ఇరవై రూపాయలకు అమ్ముతున్నారు. అక్కడ అడ్మినిస్ట్రేషన్ కాపబిలిటీని, ఎఫ్‌సిఐ వారి కాపబిలిటీని వాళ్లని మనం గట్టిగా ధరలు తగ్గేటట్లు అడగాలా? వద్దా? వాళ్లు చెప్పిన నూరు శాతం మనం ఎలా అంగీకరిస్తాము? ఇంతకు ముందు శర్మగారు అడిగినది అదే. మొత్తం ఇన్ని బస్తాలు తీసుకొని బజారులోకి వస్తే ఇంత అవుతుందని నాగేశ్వరరావుగారు చెప్పారు. ఇది అందరికీ అర్థమయ్యే విషయమే. ఇలాగే ఇంకో రెండు మూడు రూపాయలు ఎఫ్‌సిఐకి ఎక్సెస్ అంటే ఒప్పుకుంటాము గానీ, నూరు శాతం అంటే ఒప్పుకోలేము. మమ్మల్ని శాటిస్‌ఫై చెయ్యడం కోసం మంత్రిగారు డాటా తయారు చేస్తున్నారు గానీ, నేను చెప్పేదేమంటే మొత్తం అగ్రికల్చర్ పాలసీలో ప్రొడక్షన్ విషయంలో ఇబ్బందులు వస్తున్నాయి. దాని విషయంలో కూడా మాట్లాడడానికి మంత్రిగారు సిద్ధ పడాలి. గ్రేవ్ ఛేంజెస్ తీసుకురాకపోతే చాలా కష్టమవుతుంది.

శ్రీ జూపల్లి కృష్ణారావు : కొన్ని అంశాలకు సంబంధించి భారత ప్రభుత్వం పార్లమెంట్‌లో డిస్‌కషన్ చేయడం జరిగింది. ప్రధానమంత్రిగారు, సంబంధిత మంత్రులు కూడా చెప్పడం జరిగింది. తరువాత మన రాష్ట్ర ప్రభుత్వం తరఫున కూడా రెప్రెజెంట్ చేయడం జరిగింది. మన రాష్ట్రంలో పండుతున్న పంటల గురించి, ధరల గురించి వాస్తవాలకు సంబంధించి ఓవర్ హెడ్ ఛార్జెస్ గానీ, టాక్సులు గానీ కొత్తగా తెచ్చినటువంటివి, పెంచినటువంటివిగానీ కాదు. ప్యాడీ ప్రొడక్షన్ పెంచడానికి మద్దతు ధర పెంచడం జరిగింది. అలాగే కందిపప్పుకు సంబంధించి లాంగ్‌టర్మ్ ప్లాన్ చేపట్టడం వల్లనే ఈనాడు కందుల ప్రొడక్షన్ పెరిగి, కందిపప్పు ధర తగ్గడం జరిగింది. ప్రభుత్వం ఉచిత విద్యుత్తును ఇవ్వడం, వ్యవసాయానికి సంబంధించి విత్తనాలు మున్నగు వాటిని సబ్సిడీకి ఇవ్వడం, డ్రిప్ ఇరిగేషన్ కొరకు స్ప్రింక్లర్లను ఇవ్వడం జరుగుతోంది. షార్ట్‌టర్మ్ మరియు లాంగ్ టర్మ్ కూడా భారత ప్రభుత్వం మరియు, రాష్ట్ర ప్రభుత్వం కూడా అనేకమైన కార్యక్రమాలను చేయడం జరుగుతున్నది. ఆయిల్ సీడ్స్‌కు సంబంధించి మనకు ఇతర దేశాలనుండి నెలకు ఇరవైవేల మెట్రిక్ టన్నులు తీసుకువచ్చి కిలో రూ. 35లకే పంపిణీ చేయడం జరుగుతున్నది. అదే విధంగా లైసెన్సింగ్ సిస్టిమ్ గురించి మాట్లాడాలంటే – అసలు ధరలు పెరగడానికి డిమాండ్, సప్లై ప్రధాన కారణాలు.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : దీనిని స్టాటిస్టికల్‌గా ప్రూవ్ చెయ్యడానికి మేము సిద్ధంగా ఉన్నాము, మంత్రిగారు చర్చకు సిద్ధమేనా? డిమాండ్ తగ్గింది అని మేము చెబుతుంటే – పెరిగింది అని మంత్రిగారు చెబుతున్నారు. ఒకే మాటను పదే పదే చెబుతుంటే ఎలా సార్ ? The House has got a right to know the right things only but not the wrong things.

శ్రీ జూపల్లి కృష్ణారావు : మేము సిద్ధమే. గౌరవ సభ్యులకు ఈ విషయమ్మై నేను ఒక పాయింట్ చెప్పదల్చుకున్నాను. డిమాండ్ తగ్గింది , పెరగలేదంటున్నారు వారు. ఇందులో రెండు పాయింట్లు ఉన్నాయి. రైస్‌కు సంబంధించి నార్మల్ వెరైటీ ధర పెరగలేదు. మన రాష్ట్రానికి సరిపడేంత నిల్వలు ఉన్నాయి. ఈ రోజుకీ రూ. 16, 17 లకు బియ్యం అందుబాటులో ఉన్నాయి. సూపర్ ఫైన్ క్వాలిటీ (ప్రిఫర్డ్ రైస్‌కి) బియ్యానికి సంబంధించి కన్వర్షన్ కారణంగా డిమాండ్ పెరిగింది. ఈ తేడాను గమనించవలసిందిగా కోరుతున్నాను. డిమాండ్ పెరిగిందంటే టోటల్ రైస్‌కు సంబంధించి పెరిగింది అని చెప్పలేదు. నార్మల్ వెరైటీకి సంబంధించి డిమాండ్ పెరగలేదు. లక్షల టన్నులు ఇప్పటికీ గోదాములలో మూలుగుతున్నాయి. కొనలేని పరిస్థితులు ఉన్నాయి. మిల్లర్లు అమ్ముకోలేని పరిస్థితులలో ఉన్నారు. అవి కూడా రోడ్డు ట్రాన్స్‌పోర్టు ఇస్తే ఈ వెరైటీ బయటకు వెళ్లడానికి వీలవుతుంది. సంవత్సరం నుండి మేము పర్మిట్ ఇవ్వలేదు. కానీ, ప్రిఫర్డ్ వెరైటీకి సంబంధించి, కన్వర్షన్ కారణంగా, దానికి డిమాండ్ పెరిగిన కారణంగా దాని యొక్క ధర పెరిగింది. ఈనాడు మార్కెట్‌లో మన రాష్ట్రంలో గానీ గత సంవత్సరం ఉన్నటువంటి రేటు కారణంగా రైతాంగం బిపిటి, సోనా మసూరి ఎక్కువ కల్టివేట్ చేసిన కారణంగా దాని రేటు మళ్లీ రూ. 23 లకు వచ్చింది. దీనిని గమనించమంటున్నాను. I request the Hon'ble Members kindly don't misunderstand me. ఉత్పత్తి పెంచే కార్యక్రమం చేస్తూ, రైతాంగానికి సబ్సిడీలను ఇవ్వడం కారణంగా రేటు డిఫరెన్స్‌లో పెద్ద పాత్ర ఉన్నది. అంతేకాకుండా due to hoardings and black marketeering, there is a certain percentage of growth. అందుకనే ఈ హోర్డింగ్‌ను తగ్గించుట కొరకు లైసెన్సింగ్ విధానమును ప్రవేశపెట్టడం జరిగింది. అదే విధంగాస్టాక్ లిమిట్స్‌ను కూడా ప్రవేశపెట్టడం జరిగింది. వీటిని గతంలో ఉన్న పది శాతాన్ని అయిదు శాతానికి తగ్గించడం జరిగింది. భారత ప్రభుత్వ విధివిధానాల ప్రకారం భారతదేశంలో పండినటువంటి ఆహార ధాన్యాలను ఎవరైనా ఎక్కడికైనా ట్రాన్స్‌పోర్టు చేసుకోవచ్చుననే కండిషన్స్ ఉన్నాయి. అయినా కూడా, మన రాష్ట్రం నుండి బయటకు పోకుండా కంట్రోలింగ్ విధానాన్ని అమలు చేస్తున్నాము. రోడ్డు ద్వారా బియ్యాన్ని తీసుకువెడతామంటే మేము అనుమతి ఇవ్వలేదు. ఆపడానికి మనకు హక్కు లేదు. కానీ, still we are trying to control them. వీటన్నింటినీ గౌరవ సభ్యులు గమనించవలసిందిగా కోరుతున్నాము.

మ. 2.10

రాష్ట్రంలో రెండవసారి ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత, కేవలం ఈ 8, 9 మాసాలలోనే హోర్డర్స్ పైన 4,303 కేసులు రిజిస్టర్ చేశాము. రూ.274 కోట్లు విలువ గల సరుకులను సీజ్ చేయడం జరిగింది. ఇందులో 47మందిని అరెస్ట్ చేయడం జరిగింది. అలాగే ఇటువంటి సమాచారం అందించే వాళ్ళకి టోల్ ఫ్రీ నెంబర్స్ విధానాన్ని పెట్టడం ద్వారా సమాచారాన్ని తెప్పించుకుని, రెగ్యులర్‌గా డే టు డే ప్రాసెస్‌లో మానిటర్ చేస్తున్నాము. సమాచారం ఇచ్చిన వాళ్ళకు 2 శాతం ఇన్‌సెన్‌టివ్స్ కూడా ప్రకటించడం జరిగింది. ఈనాడు ఒక వైపున రైతు బాగుండాలి, వ్యవసాయం లాభసాటిగా ఉండాలి, ఉత్పత్తి, తదనుగుణంగా డిమాండ్ పెరగాలని, మద్దతు ధర పెంచుతూ, వాళ్ళకి ఇన్‌సెన్‌టివ్స్ కూడా ఇస్తున్నాము. మరొక ప్రక్క ధరల పెరుగుదల మొదలైన వాటి వల్ల సామాన్య ప్రజల పైన బరువు పడకూడదనే ఉద్దేశ్యంతో, సుమారు రెండు కోట్ల మూడు లక్షల రేషన్ కార్డుల ద్వారా సంవత్సరానికి 36 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని, కిలో రెండు రూపాయలకే సామాన్య ప్రజానీకానికి

ఇచ్చే ప్రయత్నాలు చేస్తున్నాము. అలాగే కందిపప్పుకి సంబంధించి కేంద్రము, రాష్ట్రము కలిపి 2008వ సంవత్సరం వరకు కందిపప్పును ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఇచ్చే పద్ధతి లేదు. ప్రస్తుతం పిడిఎస్ ద్వారా కందిపప్పును విక్రయించి రూ.317 కోట్లు సబ్సిడీ ఇవ్వడం జరిగింది. అలాగే పామాయిల్‌కి సంబంధించి 2 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ఇంపోర్ట్ చేసుకుని సుమారు రూ.273 కోట్లు, సబ్సిడీ ఇవ్వడం జరిగింది. ప్రతిపక్ష నాయకులు చంద్రబాబు నాయుడు గారు, కొంతమంది సభ్యులు మాట్లాడుతూ మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ఫండ్ రూ.100కోట్లు అన్నా పెట్టలేదు అన్నారు. గౌరవ సభ్యులు శ్రీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ఫండ్ వెయ్యి కోట్లు అన్నా పెట్టాలి అన్నారు. నాకు తెలిసినంతవరకూ ప్రభుత్వ బాధ్యత ఏమిటంటే, రైతు నష్టపోకుండా, రైతుని కాపాడడం కొరకు ప్రభుత్వం ఇంటర్‌వీన్ అయ్యి, ఆ రైతు బ్రతికేటట్లుగా మద్దతు ధరను ఇచ్చి, ఇన్సెంటివ్స్ ఇవ్వడం జరుగుతోంది. అదే సమయంలో వినియోగదారుడికి కూడా ఆ భారం పడకూడదనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం మార్కెట్ ఇంటర్‌వెన్షన్ తీసుకుని ఈనాడు ఇన్ని వందల వేల కోట్ల రూపాయలు సబ్సిడీ ఇవ్వడం జరుగుతోంది. మార్కెట్ ఇంటర్‌వెన్షన్ విధానమే ఇది. ఇది కాదు అనడానికి లేదు, it is a part of market intervention. ఇది ఒక వేళ మార్కెట్ ఇంటర్ వెన్షన్ కాదు అనుకుంటే, మనము వీటిని రద్దు చేసి, మీరు చెప్పిన పద్ధతిలో రూ.100 కోట్లో, వెయ్యి కోట్ల రూపాయలో ఇక్కడ కేటాయిస్తే సరిపోతుంది. ఈ సమస్య తీరిపోతుంది అనుకుంటే the Government has no objection. మార్కెట్ ఇంటర్‌వెన్షన్ అయ్యి, ఇన్ని వందల కోట్ల రూపాయలు చేస్తుంటే భరిస్తుంది. ఇవన్నీ సభ్యులు కోరిన విధంగా బడ్జెట్‌లో కేటాయిస్తే, రైతు అమ్మినప్పుడు మనము 100 కోట్ల రూపాయలతో కొని దాచుకుంటే, అది సంవత్సరం వరకూ సరిపోతుంది అనుకుంటే, అది సాధ్యం కాదు కదా. సభ్యులను కోరేదేమిటంటే, మార్కెట్ ఇంటర్ వెన్షన్‌ని ఇంకా అదనంగా చేయవలసి ఉన్నది. ఈ విషయాన్ని గమనించవలసిందిగా కోరుతున్నాను. ఇందుకు సంబంధించిన కంపారిజన్ చెయ్యాలన్నా చేస్తాము what was in the year 1995 and what is the latest position today. అప్పుడు ఎన్ని కార్డులు, ఇప్పుడు ఎన్ని కార్డులు, అప్పుడు ఎంత సబ్సిడీ, ఇప్పుడు ఎంత సబ్సిడీ, అప్పుడు ఎన్ని మెట్రిక్ టన్నులు ఇచ్చాము, ఇప్పుడు ఎన్ని ఇస్తున్నామనే వివరాలను ఇవ్వడం జరుగుతుంది. కొంతమంది గౌరవ సభ్యులు ఎన్నికల ముందు రేషన్ కార్డులు ఇచ్చారు, ఎన్నికల తరువాత తీసేశారని అన్నారు. కానీ, ఎలెక్షన్ల ముందు రేషన్ కార్డులు ఇవ్వలేదు. ఎలెక్షన్ల ముందే కాదు ఎలెక్షన్లు 2009లో వస్తే, 2006లోనే సుమారు 40 లక్షల రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగింది. 2009వ సంవత్సరంలో ఎలక్షన్ల ముందు ఇచ్చినది కేవలం 12 లక్షల రేషన్ కార్డులు మాత్రమే. అందులో కేవలం 8 లక్షల రేషన్ కార్డులు మాత్రమే పంపిణీ జరిగాయి, మిగతా కార్డులు పంపిణీ జరగలేదు. ఇవన్నీ ఎందుకు చెబుతున్నానంటే, ఈ ప్రభుత్వం ఎన్నికల గురించో, ఓట్ల గురించో చేయలేదు. పేదవాళ్ళను, రైతాంగాన్ని ఆదుకోవడానికి ఇవన్నీ చేస్తున్నామని గౌరవ సభ్యులు గమనించవలసిందిగా కోరుతున్నాను. అదేవిధంగా ఈనాడు ధరలు తగ్గించాలంటే ప్రభుత్వం చేసే పనులే కాకుండా, ప్రజాప్రతినిధులందరూ సహకరించవలసిన బాధ్యత ఉంది. ఏదో "ఛూ మంత్ర కాళి" అంటే, కందిపప్పు ఆకాశం నుంచి రాదు, కాబట్టి ఉత్పత్తి పెరగాలి. మనకు 25 వేల గ్రామాలుంటే, ఒక్కొక్క గ్రామంలో సుమారు 1,000 ఎకరాల నుంచి 5,000 ఎకరాల దాకా పొలాలు ఉన్నాయి. ఒక్కొక్క గ్రామానికి కనీసం 10 ఎకరాలలోనన్నా మనము మన పరపతిని ఉపయోగించి అక్కడి ప్రజలకు చెప్పి, లేక ఇక్కడ చాలా మంది సభ్యులకు పొలాలు ఉంటే, అందులోనైనా కందులు పండించే ప్రయత్నం చేస్తే, ఈ ధరలు తగ్గడానికి అవకాశం ఉన్నది. ఎక్కడెక్కడ ఎంతమంది శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులకు ఎంతమందికి ఎక్కడెక్కడ ఎన్ని ఎకరాలు ఉన్నదీ, ఒక్క ఎకరమైనా కంది పంట వేసిన వాళ్లు ఎంతమంది ఉన్నారు? ఇవన్నీ గమనించవలసిన అవసరం ఉన్నది.

శ్రీ దాచూరి రామి రెడ్డి : (మైకు లేదు) మాగాణిలో కందులు పండవు.

శ్రీ జూపల్లి కృష్ణారావు : మాగాణి ఒక్కటే కాదు, మిగతా చోట్ల పండించవచ్చు. అధ్యక్షా, 2000-01వ సంవత్సరంలో మనకు ధాన్యానికి ఎం.ఎస్.పి. అనేది రూ.540 ఉంటే, ఈనాడు రూ.1,030లకు ఇచ్చాము. సభ్యులుగతంలో అడిగినట్లుగా ఎం.ఎస్.పి. 540 రూపాయలున్నప్పుడు 15 రూపాయల ధర ఉన్నది. ఈ నాడు 1,030 రూపాయలున్నప్పుడు రూ.22, 23 ల దాకా ఉన్నది. ఇది పెరిగినట్లు ఎలా అవుతుంది?

శ్రీ దాచూరి రామిరెడ్డి : (మైకు లేదు) అధ్యక్షా, మళ్ళీ సమయం అయిపోతోంది, మంత్రిగారిని ఒక చిన్న ప్రశ్నకు సమాధానం చెప్పమనండి. ధరలు పెరుగుతున్నాయి, కంట్రోలు చేస్తున్నారు. సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్‌లో కిలో నాలుగు రూపాయల చొప్పున బియ్యాన్ని బయట నుంచి కొంటున్నారు. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి ఆ హాస్టల్స్‌కి రెండు రూపాయలకే కిలో బియ్యాన్ని కనుక ప్రభుత్వం సప్లై చేసినట్లయితే బాగుంటుంది. ఈ హాస్టళ్ళలో బియ్యం దొరకక చాలామంది ఇబ్బంది పడుతున్నారు. కనుక మంత్రిగారు దీనిపై దృష్టి పెట్టవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు సూచించిన అంశాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్ళి ఏ మాత్రం అవకాశం ఉన్నా, పరిశీలిస్తాము. ఈ ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు, ఫీజు రీఎంబర్స్‌మెంట్లు, హాస్టళ్ళలో అందరికీ వసతి, భోజన సౌకర్యాలు కల్పించే ఏర్పాట్లు చేస్తున్నాము. గౌరవ సభ్యులు చెప్పిన సూచనలను కూడా తప్పకుండా పరిశీలిస్తాము. అన్నింటికీ సంబంధించి ధరలు పెరిగాయని అంటున్నారు. గత సంవత్సరమునకు, ఈ సంవత్సరమునకు కనుక పోల్చి చూసినట్లయితే, ఈనాడు బియ్యం, కందిపప్పు, చింతపండు, మిరపకాయల ధరలు తగ్గాయి. అదేవిధంగా ఉల్లిపాయలు రూ.19 నుంచి రూ.10 కి తగ్గింది. గ్రౌండ్ నట్ ఆయిల్ రూ.71లు ఉన్నటువంటిది ప్రస్తుతం రూ.69 కి వచ్చింది. సన్‌ఫ్లవర్ ఆయిల్, పామాయిల్ ధరలు కూడా తగ్గాయి. పంచదార ధర ఒక్కటే సమస్యగా ఉంది. ఇది పెరిగింది వాస్తవం. పెరిగిందని ఒప్పుకోవడానికి మాకు ఎటువంటి భేషజాలు లేవు. ఈ మధ్య కాలంలో చక్కెర ధరలు మళ్లీ సుమారుగా రూ.10 ల వరకు తగ్గింది. ఇది నేషనల్ ఫినామినా, ఇంటర్నేషనల్ ఫినామినా.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : మంత్రిగారూ, సాధారణంగా ధరలు పెరిగాయి. ధరలను తగ్గించడానికి ప్రభుత్వం ఏమేమి చర్యలు తీసుకుంటోందో చెపితే సరిపోతుంది.

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, ధరలు తగ్గించడం కొరకు, ఉత్పత్తి పెంచడం కొరకే, purchasing power...

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ : (మైకు లేదు) అధ్యక్షా, షుగర్ ధరను తగ్గించడం సంగతి ఎలా ఉన్నా, ప్రస్తుతం సభలో అందరికీ షుగర్ పెరిగేలా ఉంది.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : (మైకు లేదు) షుగర్ ఉన్న వాళ్లు అందరూ వెళ్ళిపోయారు.

(సభలో సభ్యుల నవ్వులు)

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, ధరలను తగ్గించడానికి లైసెన్సింగ్ సిస్టమ్‌ను ఇన్‌క్లూడ్ చేయడం జరిగింది. దానిని ఇంప్లిమెంట్ చేస్తున్నాము. స్టాక్‌ను కూడా ఇంపోర్ట్ చేయడం జరిగింది. స్టాక్ లిమిట్స్‌ను కూడా ప్రవేశపెట్టడం జరిగింది. అదేవిధంగా సూపర్ ఫైన్ రైస్‌కి సంబంధించి కూడా బై రోడ్డు మూమెంట్ కాకుండా చూస్తున్నాము.

మ.2.20

సూపర్‌ఫైన్ రైస్‌కి సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంటు చేస్తున్నాము. అట్లాగే గ్రూప్ ఆఫ్ మినిస్టర్లతో కమిటీ ఏర్పాటు చేసి ప్రతి 15 రోజులకి ఏదైతే ప్రైస్ తగ్గించాలో ఆ తగ్గించే కార్యక్రమం కూడా చేస్తున్నాము.

శ్రీ జల్లి విల్సన్ : అధ్యక్షా, దొంగ నిల్వలు బయటకు లాగడానికి నాలుగు వేల కేసులు పెట్టారని మంత్రి గారు చెబుతున్నారు. అసలు అందులో ఎన్ని రుజువైనాయి? ఏమి చేశారు? అందులో పట్టుబడ్డ దొంగ నిలువల సరుకంతా మళ్లీ ఆ వ్యాపారస్థులకే అప్పజెప్పారా? లేకపోతే ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ప్రజలకు పంచిందా? ఈ విధంగా పట్టుకున్నటువంటి ఒక స్పెసిఫిక్ కేసు గురించి మంత్రి గారికి తెలుసు. తిరుపతి పట్టణంలో సివిల్ సప్లైస్‌కు సంబంధించిన బ్యాగులు ఒకచోట పక్కనే గోడౌన్‌లో ఉన్నాయి. అక్కడే రైసుని ప్రాసెస్ చేసే మిల్లు కూడా ఉంది. కర్నూలు మసూరి అనే రకరకాల కంపెనీలతో బ్యాగులు కూడా అక్కడే ఉన్నాయి. అంటే మన బియ్యాన్ని వేరే బ్యానర్‌తో ప్రాసెస్ చేసి వాళ్లు లేబుల్స్ మార్చి అమ్ముకుంటున్నారు. ఆ పట్టుకున్న కేసు రుజువైందని తెలిసినా కూడా అక్కడున్న జాయింట్ కలెక్టర్ ఇందులో ఏమీ లేదని రిపోర్టు ఇచ్చారు. కాబట్టి సివిల్ సప్లైస్‌లోని జిల్లా జాయింట్ కలెక్టర్లకు విశిష్టమైన అధికారాలుండటం వలన ఇటువంటి వ్యాపారస్తులందరూ తప్పించుకుంటున్నారు. ఇలాంటి కేసుల మీద జడ్జి గారు ఒకసారి తీర్పు ఇస్తే మంత్రి గారికి కూడా దాంట్లో జోక్యం చేసుకునే అధికారం లేదు. కమీషనర్‌కు కూడా లేదు. చివరకు అతను తిరిగి కోర్టుకు వెళ్లి మరలా అతను తన నిజాయితీ నిరూపించుకునే పరిస్థితి ఇవాళ సివిల్ సప్లైస్ డిపార్టుమెంటు విధానంలో ఉంది. అసలు దాన్ని సరిచేసే మార్గం చూడకుండా, దొంగ నిల్వలు బయటకి తీసే మార్గాలు చూడకుండా, దొంగ నిల్వలు ఎక్కడైతే ఉన్నాయో వాటిని బయటకు లాగి ప్రజలకు అందించలేని పరిస్థితిలో ప్రభుత్వం ఉంది.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : అధ్యక్షా, మార్కెట్ ఇంటర్‌వెన్షన్ అంటే టార్గెటెడ్ పిడిఎస్ కాకుండా above the poverty line కి సంబంధించిన జనరల్ మార్కెట్‌లో ప్రభుత్వం ఇంటర్‌వీన్ కావాలనేది డిమాండ్ సారాంశం. చౌకబియ్యం ఇచ్చినా ఆ మేరకు మిగతా ధరలు తగ్గుతాయంటే తగ్గడం లేదు. అట్లా తగ్గవు. అలా కాకుండా జనరల్ మార్కెట్‌లో ప్రభుత్వం రైతుల దగ్గర కొని దాన్ని నేరుగా గులాబి రంగు కార్డులకు పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ ద్వారా అమ్మగలిగితే ధరలు తగ్గుతాయి. దానికి ఎంత ఫండు కేటాయించారని అడిగాము. మేము చాలా చేశాం కాబట్టి అది మానేసి ఇది చేస్తాం అంటున్నారు. దానికీ, దీనికీ లింకు పెడుతున్నారు అది కరెక్ట్ కాదు.ఎంఎస్ స్వామినాధన్ కూడా ధరలు తగ్గించాలంటే ఓపెన్ మార్కెట్‌లో గవర్నమెంటు ఇంటర్వీన్ కావాలని చాలా స్పష్టంగా చెప్పియున్నారు. అట్లా చేసిన రాష్ట్రాలు బెంగాల్, కేరళ, తమిళనాడు లను ఉదాహరణగా తీసుకొంటే డెఫినెట్‌గా మనం ఇంకా ఎఫెక్టివ్‌గా ఇంటర్వీన్ అవగలం. ధరలు అదుపు చేయగలం అని నా అభిప్రాయం.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ : అధ్యక్షా, నేను సివిల్ సప్లైస్ కమిటీలో ఉండగా బెంగాల్ వెళ్లాను. బెంగాల్‌లో కేంద్ర ప్రభుత్వం ఏదైతే పిడిఎస్ సిస్టమ్ క్రింద ఇచ్చినటువంటిది ఉందో ఒక్క కేజీ కూడా అదనంగా కలిపి అక్కడి రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం లేదు. క్వాంటిటీ గానీ రేటు గానీ ఒక్క పైసా కూడా ప్రభుత్వం భరించడం లేదు. నేను

అక్కడకు వెళ్లినప్పుడు కేజీకి రూ.6.15 పైసలు రేటు ఆరోజున ఉంది. ఖచ్చితంగా అదే రూ.6.15 పైసలు ప్రజలకు ఇస్తున్నారు. అదనంగా ఇంకొక్క కేజీ ఇచ్చిన సందర్భం గానీ, కార్డు హోల్డర్లు ఎవరైనా సరే అర్హత కలిగిన వాళ్లుంటే వాళ్లకు కూడా అదనంగా ఇచ్చిన సందర్భం లేదు. మేము బెంగాల్లో అనేక ప్రాంతాలు తిరిగాము. ఫెయిర్ ప్రైస్ షాపులకు వెళ్లాము. అది బెంగాల్ కథ. మీరు ఇందాక బెంగాల్ రిఫర్ చేశారు. ఇప్పుడు కూడా రిఫర్ చేశారు. బెంగాల్లో నేను చాలా ఇంటీరియర్‌గా తిరిగాను. అందుకని మీరు బెంగాల్ గురించి చెప్పకండి. బెంగాల్ కన్నా కూడా వెయ్యి రెట్లు ఎక్కువగా మనం ఇస్తున్నాం. ఎందుకంటే కేజీ రూ.20/- ఉంటే మనం రూ.2/- లకే ఇస్తున్నాం. బెంగాల్లో కూడా కేంద్ర ప్రభుత్వం ఎంతైతో ఇస్తున్నదో రూ.6.15 పైసలకు అంతే ఇస్తున్నారు తప్ప ఒక్క పైసా కూడా ప్రభుత్వం మీట్ అవడం లేదు.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ (మైకు లేకుండా) : మీరు ఔట్ డేటెడ్ సమాచారం చెబుతున్నారు. బెంగాల్లో కేజీ రూ.2/- ల బియ్యం పథకం ఉన్నది. మీరు పాత సమాచారం చెబితే ఎలాగ ?

డా.కె. నాగేశ్వర్ : అధ్యక్షా, మంత్రి గారి మొత్తం సమాధానంలో ఎక్కడా మధ్య దళారి అన్న పదం వాడలేదు. అంటే అసలు ధరల పెరుగుదలకు మొదటి కారణం మధ్య దళారులు. కానీ మంత్రి గారు అసలు ఆ పదమే ఉచ్చరించలేదు. అంటే మీరు ధరలు ఎలా తగ్గిస్తారు? నేను స్వయంగా ఇందిరా పార్కు వద్ద సగం ధరకు కూరగాయలు అమ్మి చూపెట్టాను. ఆరోజు రూ.200/- లు సంపాదించాను. నాకు గుర్తుంది. చెంగల్రాయుడు గారు కూడా ఆ విషయాన్ని ప్రస్తావించారు. నేను ఇప్పటికీ చెబుతున్నాను. కేజీ రూ.35/- లకి మేము కందులు కొంటున్నాం అన్నారు. రూ.35/-లకి కందులు కొంటే ఎనభై కిలోల కందిపప్పు అవుతుంది. అంటే కేజీ కందిపప్పు రూ.44/- లేదా రూ.45/- అవుతుంది. ట్రాన్స్‌పోర్టేషన్ ఛార్జీలు అన్నీ కలుపుకున్నా ఏ సమయంలో కూడా రూ.50/- కి మించదు. ఇవాళ ఈ రేటు ఉండవచ్చు. ఇంకో మూడు నెలలో మరలా రూ.90/- అవుతుంది.

ఇవాళ టమోటాలు కేజీకి 25 పైసల నుంచి 50 పైసలు, 75 పైసలకు మదనపల్లి నుంచి కర్నూలు దాకా రైతులు అమ్ముకొంటున్నారు. ఇప్పుడు హైదరాబాదులో నాలుగు రూపాయలకు స్పెన్సర్ సూపర్ బజార్‌లో కూడా దొరుకుతాయి. ఇంకొక్క మూడు నెలలు ఆగితే టమోటాల ధర కేజీ రూ.40/- లు అవుతుంది. మరి దీన్ని ఆపలేమా? నలభై రూపాయలు పెట్టే కొనాలా? వడ్లు వంద కేజీలు రూ.1300/-, రూ.1400/- ఉన్నాయనుకుందాం. వంద కిలోల వడ్లు కొంటే 66 కేజీల బియ్యం వస్తుంది. మిల్లింగులో నూక మొదలైనవన్నీ కలుపుకుంటే ఎట్టి పరిస్థితుల్లో కేజీకి రూ.22/-, రూ.23/-లకి మించి పోకూడదు. మరి సూపర్ ఫైన్ క్వాలిటీ బియ్యం కేజీ రూ.40/- ఎందుకుంది ? అంటే ఇక్కడ క్లియర్‌గా మధ్య దళారుల పాత్ర ఉంది. 2008 లో షుగర్‌ను ఇన్సెంటివ్స్ కిచ్చి కేజీ రూ.12.50 లకి ట్రేడింగ్ కంపెనీల ద్వారా అమ్మించారు. అదే 2009 లో కేవలం 9 నెలల్లో రూ.36/- లకి మరలా ఇన్సెంటివ్‌లకిచ్చి ట్రేడింగ్ కంపెనీల ద్వారా దిగుమతి చేసుకున్నారు. ఈ ట్రేడింగ్ కంపెనీల యొక్క లాభాలు 150 నుంచి 200 శాతానికి పెరిగింది. అంటే ట్రేడింగ్ కంపెనీల లాభాలు పెరిగాయా? లేదా? అని అడుగుతున్నాను. చెరకు మద్దతు ధర పెరుగకున్నా షుగర్ ధర రూ.12/-లకి ఎందుకు ఎగుమతి అయింది? రూ.36/- లకి ఎందుకు దిగుమతి అయింది? దీనికి కారణాలు చెప్పండి. మధ్య దళారులు ఎవ్వరూ లేకపోతే ఎగుమతుల రేట్లు ఎట్లా తగ్గిస్తారు? ప్రభుత్వం నుంచి ఆశించేది పరిశోధకుల ఉపన్యాసం కాదు. ఒక యాక్షన్ ఆశిస్తాము. మేము తీసుకోదలచిన చర్యలన్నీ తీసుకొన్నాము, ధరలు తగ్గాయని ప్రభుత్వం చెప్పదలచుకున్నదా అని అడుగుతున్నాను.

శ్రీ జూపల్లి కృష్ణారావు : గౌరవ సభ్యులు విల్సన్ గారు మాట్లాడుతూ తిరుపతిలో కామ్రేడ్స్ కేసు పట్టు కొన్నారని, అది కేసు రిజిస్టర్ చేసి ప్రూవ్ అయిన తరువాత కూడా చర్య తీసుకోలేదని మాట్లాడారు. అది వాస్తవం కాదు. ఒక వ్యాపారి బజారులో పిడిఎస్ రైస్ కొని దాన్నే తక్కువ ధరకు కొని రూ.16/-లకి అమ్ముతున్నారని ఆరో పణ చేసి.... ఆనాడు వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు చనిపోయిన రోజునే ఈ సంఘటన కూడా జరిగింది. దానికి సంబంధించి జిల్లా అధికార యంత్రాంగం, జాయింట్ కలెక్టర్‌ని అక్కడకు పంపించి అక్కడ వెంటనే దాన్ని సీజ్ చేసి, ఆ శాంపుల్స్‌ని ఎఫ్‌సిఐకి పంపించి, ఎఫ్‌సిఐ నుంచి రిపోర్టు తెప్పించి, ఆ రిపోర్టు ప్రకారం అది పిడిఎస్ రైస్ కాదని తేలిన తరువాత సెప్టెంబరు, 11 వ తేదీనే జాయింట్ కలెక్టర్ గారు ఒక ఆర్డర్ ఇచ్చి దాన్ని క్లోజ్ చేయడం జరిగింది. ఆ తరువాత 15 రోజులకు నాకు కంప్లైంటు చేయడం జరిగింది. నేను కంప్లైంటు తెప్పించిన తరువాత తెలిసింది, 20 రోజుల క్రితమే అది రిజిస్టర్ అయ్యి దానికి ఎంక్వైరీ కండక్ట్ చేసి కేసు క్లోజ్ చేసి జాయింట్ కలెక్టర్ గారు ప్రొసీడింగ్స్ ఇవ్వడం జరిగింది. Quasi -Judicial Powers ఉపయోగించి.....

శ్రీ జల్లి విల్సన్ (మైకు లేకుండా) : మీరు సీడీలు చూశారా ?

శ్రీ జూపల్లి కృష్ణారావు : అవునండీ, మీరు ఇచ్చిన సీడీలు, కేసు రిజిస్టర్ చేసి సరుకు సీజ్ అయ్యి కేసు క్లోజ్ అయిన తరువాత 20 రోజుల తరువాత మాకు కంప్లైంటు ఇచ్చారు. మీరు ఆ సీడీలు ఇచ్చిన తరువాతనే నేను రిపోర్టు కాల్ ఫర్ చేసి స్టేటస్ రిపోర్టు అడిగితేనే అంతకు 20 రోజుల క్రితమే అది పీడిఎస్ రైస్ కాదని ఎఫ్‌సిఐ రిపోర్టు ఇచ్చిన కారణంగానే కేసు క్లోజ్ అయింది. దానిపైన మమ్మల్ని చర్య తీసుకోమంటే.... జాయింట్ కలెక్టర్ గారు Quasi-Judicial Powers ఉపయోగించి ఇచ్చిన ఆర్డర్ పైన I don't have any powers to act on it. Even the Hon'ble Chief Minister also not having powers to act on it. దానిపైన హైకోర్టుకి మాత్రమే సంబంధం ఉంటుంది. బాధితుడు హైకోర్టుకి పోవలసిందే తప్ప....

శ్రీ జల్లి విల్సన్ (మైకు లేకుండా) : జాయింట్ కలెక్టర్ల అధికారాలు తగ్గించండి ? వాళ్లిష్టమొచ్చినట్లు నిర్ణయాలు తీసుకొంటే ఎట్లా?

శ్రీ జూపల్లి కృష్ణారావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది ఒక కేసుకు సంబంధించి. ఆనాడు వాళ్లకు సంబంధించిన కార్యకర్త పట్టుకున్న దాన్ని గురించి చర్య తీసుకోమని చెప్పారు. అదే చిత్తూరు జిల్లాలో ఏ పార్టీ కార్యకర్త కంప్లైంటు లేకుండానే 80 కేసుల దాకా రిజిస్టర్ చేసి వాళ్ల పైన చర్యలు తీసుకోవడం జరిగింది. మీరు ప్రస్తావించింది ఒక్క కేసు గురించే. కానీ 80 కేసుల దాకా రిజిస్టర్ అయ్యాయి. అదే జాయింట్ కలెక్టర్ 80 కేసు లకి సంబంధించి ఆర్డర్ ఇచ్చారు గానీ ఒక్క దాన్ని వదిలేశారని చెప్పడం కరెక్ట్ కాదు.

అధ్యక్షా, గౌరవ సభ్యులు శర్మ గారు మాట్లాడుతూ మీరు పిడిఎస్ ద్వారా below the poverty line ఉన్న వాళ్లకు కొద్ది మందికి ఇచ్చేసి మిగతా మధ్య తరగతి వాళ్ల విషయంలో ప్రభుత్వం ఇంటర్వీన్ కావలసిన బాధ్యత లేదా అని అడిగారు. దానికి ప్రభుత్వం గతంలో ఉన్నటువంటి below the poverty line కి సంబంధించి ఏదైతే ఇన్‌కమ్ లెవల్ ఉందో ఆనాడు పన్నెండు వేల రూపాయలో, పదిహేను వేల రూపాయలో ఇన్‌కమ్ లెవల్ ఉండేది.

మ.2.30

శ్రీ జూపల్లి కృష్ణారావు : దాన్ని రు. 60 వేలకు, 70 వేలకు పెంచి almost 80 to 90% of the population... సుమారుగా 8 కోట్ల జనాభాను పి.డి.ఎస్. క్రిందకు తీసుకొచ్చాము. ఏ రాష్ట్రంలో కూడా 8 కోట్ల జనాభా అంటే almost 90 % of the population అంటే, more or less middle income వున్నటువంటి వాళ్లను కూడా ఈ below poverty line కు తీసుకువచ్చి, ఇన్‌కం లెవల్‌ను పెంచి వాళ్లకు కూడా పి.డి.ఎస్. ద్వారా ఇచ్చే ఏర్పాటు చేస్తున్నాం. ఎనిమిది కోట్ల మందికి అధ్యక్షా. అంటే we are covering almost all 80 to 90 % of the population. మిగతా 10 పర్సంట్ వాళ్లను గురించి పట్టించుకోరా అనంటే, పట్టించుకోము అని మేము అనడం లేదు. మిగతావాళ్లకు సంబంధించి కూడా గౌరవ ముఖ్యమంత్రి గారి సమక్షంలో గానివ్వండి, సబ్‌కమిటీలో గాని నంబరాఫ్ టైమ్స్ చర్చించడం జరిగింది. గవర్నమెంట్ కూడా బ్యాంకు లోన్ తీసుకుని గాని, గవర్నమెంట్ ద్వారా గాని అవసరమైన మేరకు ఇంపోర్ట్ చేసుకుని, గోడౌన్స్ కన్‌స్ట్రక్ట్ చేయించి, స్టాక్స్ పెట్టించి తద్వారా even pink cards వాళ్లకు కూడా ఈ ఓపెన్ మార్కెట్‌లో బ్లాక్ మార్కెటీర్స్, హోర్డర్స్ చేసే ఎక్స్‌ప్లాయిటేషన్‌కు వాళ్లు బలికాకుండా, వాళ్లకు కూడా సరఫరా చేయాలనే ఆలోచనతో సమీక్షలు జరుగుతున్నాయి. హై లెవల్‌లో ముఖ్యమంత్రి గారితో సమీక్షలు చేసి ఆ ప్రయత్నాలు చేస్తున్నాం. Even Mandal level లో కూడా గోడౌన్స్ కన్‌స్ట్రక్ట్ చేయాలనే ఒక ఆలోచన చేస్తున్నాం. స్ట్రీంలైన్ చేసే కార్యక్రమం చేస్తున్నాం. సభ్యులు మాట్లాడుతూ మధ్యదళారుల గురించి ఒక్కమాట కూడా ప్రస్తావించలేదన్నారు. అధ్యక్షా, హోర్డర్స్ అంటే ఏమిటి? నేను స్పెసిఫిక్‌గా చెప్పినాను. హోర్డర్స్, బ్లాక్ మార్కెటింగ్ అనేది మధ్య దళారులు కాదా అధ్యక్షా! ........

(ఈ సందర్భంలో సభ్యులు డా. కె. నాగేశ్వర్ గారు తమ స్థానం వద్ద నిలబడి " హోర్డర్స్ అంటే మధ్య దళారులే కావాల్సిన అవసరం లేదు" అంటూ అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

మధ్య దళారులు అంటే నేను స్పష్టంగా చెప్పాను.

(డా. కె. నాగేశ్వర్ గారిచే అంతరాయం)

అంటే అందరూ...... at every level, హోర్డింగ్ నుంచి.. హోర్డర్ అయినా, మిడిల్ మెన్ అయినా, డిస్ట్రిబ్యూటర్ అయినా, ట్రాన్స్‌పోర్టర్ అయినా వీళ్లందరూ కూడా మధ్య దళారులే. అధ్యక్షా, దానికి సంబంధించి ప్రస్తావించలేదన్నారు, ఇది వాస్తవం కాదు. నేను స్పష్టంగా నంబరాఫ్ కేసెస్... ఇన్ని కేసులు చేసినాము. ఈ దళారులపైన గానివ్వండి, ఈ హోర్డర్స్‌పైన కానివ్వండి ఇన్ని కేసులు చేసినాము, ఇంత స్టాక్‌ని సీజ్ చేసినాము, ఇంతమందిని అరెస్ట్ చేసినాము అని స్పష్టంగా చెప్పడం జరిగింది. ఎక్కడా కూడా ఏ ఒక్క ప్రశ్నను కూడా వదిలిపెట్టలేదు. అయితే ఒక్కటి.. చివరిగా ఈనాడు మనము ఏదైతే మాట్లాడుతున్నామో.. ధరలు పెరగడానికి ప్రధాన కారణం డిమాండ్ అండ్ సప్లై కాబట్టి ఆ సప్లై పెంచడం కొరకు, ప్రొడక్షన్ పెంచడం కొరకు ప్రభుత్వం వ్యవసాయదారులకిచ్చే అన్ని రకాల సబ్సిడీలిస్తూ, ఇన్సెంటివ్‌లిస్తూ ఇవన్నీ చేస్తున్నాం. సిమిలర్‌గా కన్స్యూమర్ వైపు నుంచి కూడా రు. 3 వేల కోట్ల రూపాయలు సబ్సిడీ ఇచ్చి, 8 కోట్ల మంది ప్రజలకు, 2 కోట్ల రేషన్ కార్డుల ద్వారా ఇవన్నీ సరఫరా చేసే కార్యక్రమం చేస్తున్నాం. ఇంకా మిగిలిపోయిన కార్యక్రమాలేవైనా వుంటే, వాటిని కూడా ఈ కార్యక్రమంలో తప్పకుండా చేస్తాము. ఈ ప్రభుత్వం చేసినన్ని కార్యక్రమాలు గతంలో ఏ ప్రభుత్వం గాని, ఎన్నడు కూడా ఏ నాయకుడు గాని చేయలేదు దీన్ని గుర్తించాలని కోరుకుంటున్నాను.

MR. DEPUTY CHAIRMAN: The House is adjourned to meet again at 10.00 a.m. on Monday, the 22nd March, 2010.

(Then the House adjourned at 2.34 p.m. to meet again at 10.00 a.m. on Monday, the 22nd March, 2010)